ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 74, పేజీలు : 12 వెల : 6.50

వచ్చే పదేళ్లలో మరో కోవిడ్ తరహా మహమ్మారి
పత్తి ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం


హైదరాబాద్‌లో శుక్రవారం ఆవిష్కరించిన 125 అడుగుల అంబేద్కర్ మహావిగ్రహం

## అంబేద్కర్ ఆశయాలు పాటించడమే
# మనం ఇచ్చే ఘన నివాళి

**ప్రకాశ్ అంబేద్కర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్14:** దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్‌లోనే ఉండాలనే బిఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరలేదని ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ తెలిపారు. హుస్సేన్‌సాగర్ వద్ద నెలకొల్పిన 125 అడుగుల బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన రాజ్యాంగ నిర్మాత ఆశయాలు, కీర్తిని గురించి ప్రసంగించారు. ≫2

# అడుగుజాడ అంబేద్కర్‌ది


శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిఎం జగన్, తదితరులు

## దేశాన్ని శక్తిమంతం చేసిన రాజ్యాంగం ఆయనిచ్చినదే
## అంబేద్కర్ స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టాం
## 132వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబాసాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందే దిశలో ఈ ఏడాది జూలై నాటికి విజయవాడలో బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రత్యేకంగా ≫2



## ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్
### సామాన్లు సోనియా నివాసానికి తరలింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన ఎంపి పదవిపై అనర్హత వేటుపడటంతో ఢిల్లీలోని ప్రభుత్వ బంగ్లాను శుక్రవారం ఖాళీ చేశారు. ఏప్రిల్ 22లోగా ఆయన తన బంగ్లాను ఖాళీ చేయాలని లోక్‌సభ హౌజింగ్ కమిటీ ఇప్పటికే నోటీస్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాహుల్ తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేశారు. ఢిల్లీలోని 12తుగ్లక్ లేన్‌లోని ప్రభుత్వబంగ్లాలో ఉన్న సామానును శుక్రవారం ట్రక్కుల ద్వారా తరలించారు. ఢిల్లీలోని 10 జనపథ్‌లోని సోనియాగాంధీ నివాసానికి సామాన్లనుతరలించారు. రాహుల్‌గాంధీ 2004 నుంచి వరుసగా నాలుగుసార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు. తొలిసారి ఎన్నికైననాటి నుంచి ఆయన ఢిల్లీలోని తుగ్లక్ లేన్‌లోని భవనంలోనే ఉంటున్నారు. ≫2

## ఒక్కరోజులోనే 11,109 కేసులు
### విజృంభిస్తున్న కరోనా
### కరోనాతో 29 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌లోకరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 11,109 కేసులు నమోదయితే 29 మంది మృతిచెందారు. దీనితో క్రియాశీలకేసులు 50వేలకు చేరువగా ఉన్నాయి. మొత్తం 49,622కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. చనిపోయిన వారిలో ముగ్గురు చొప్పున ఢిల్లీ, రాజస్థాన్‌లోను ఛత్తీస్‌ఘర్, పంజాబ్‌లలో ఇద్దరు చొప్పున, హిమాచల్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్; మహారాష్ట్ర, ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కరుచొప్పున మరణించారు. వీరితోపాటు మరో తొమ్మిది మంది ఉన్నట్లు కేరళ వెల్లడించింది. గత 24గంటల్లో 6456 మందిరోగులు కోలుకున్నారు. మొత్తం రికవరీలు 4,42,16,583కి పెరిగింది. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.71శాతంగా ఉంది. మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 5.01శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 4.29శాతంగా ఉంది. గత 24 గంటల్లో కేవలం 467డోసులు మాత్రమే టీకాలు వేసామని ఆరోగ్యశాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 220.66కోట్ల టీకాలు వేసారు. 95.21కోట్లు రెండో డోసు, ≫2

# ఉక్కు ప్రై'వేటు' ఆగదు..
## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతుందన్న కేంద్రం

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్)లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను నిలుపదల చేయలేదని తెలిపింది. ఈ ప్రక్రియను నిలుపుదల చేసినట్లు వస్తున్న వార్తలను కేంద్ర ఉక్కుమంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. స్టీల్‌ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేసింది. స్టీల్‌ప్లాంట్ పనితీరు మెరుగుకు ప్రభుత్వం, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ తన వంతు కృషి చేస్తున్నాయంటూ ఈ మేరకు ఉక్కుమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. ఇప్పటికిప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేయాలని కేంద్రం అనుకోవడం లేదని, ప్లాంటును బలోపేతం చేసే ప్రయత్నాలు చేస్తున్నామంటూ కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ నిన్న ప్రకటించారు.

ఈ విషయంలో ఉక్కు యాజమాన్యం, కార్మిక సంఘాలతో ప్రత్యేకంగా చర్చిస్తామని తెలిపారు. మంత్రి కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ ప్రకటన గమనించినప్పుడు ఆయన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తాత్కాలిక ఆగుతుందనే విషయం స్పష్టమవుతుంది. ఈ రోజు ఉక్కు మంత్రిత్వ శాఖ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రైవేటీకరణ ప్రకటన కొనసాగుతుంది. ఇందుకు సంబంధించిన సాంకేతికంశాలను వివరించింది.

## విద్యుదాఘాతానికి నలుగురు మృతి 2లో



## జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొణిదెల నాగబాబును నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేసారు. నాగబాబు ప్రస్తుతం జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ఆయన సేవలు పార్టీకి మరింత ఉపయోగపడే విధంగా కీలక బాధ్యతలను అప్పగించారు. పార్టీపరంగా కొన్ని కీలకనిర్ణయాలను తీసుకునే అవకాశం ప్రధాన కార్యదర్శికి ఉంటుంది. నాగబాబు ఇకపై పార్టీకార్యకలపాలను పూర్తి స్థాయిలో చూస్తారు. ఆయన వివిధ ప్రాంతాల్లో పార్టీ క్యాడర్‌ను పటిష్టం చేసేందుకు ఎక్కువగా దృష్టి పెడతారు. విదేశాల్లో ఉన్న జనసేన పార్టీ ప్రతినిధులు, అభిమానాల్ని సమన్వయ పరిచే బాధ్యతల్ని కూడా నాగబాబు నిర్వర్తిస్తారు. ఎన్ఆర్ఐల సేవలను పార్టీ కోసం ఉపయోగించుకోనున్నారు. నెల్లూరుకు చెందిన వేములపాటి అజయ్‌కుమార్‌ను ≫2

## వివేకా హత్యకేసు
# ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు
### గతంలో అవినాష్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ఉదయ్
### మరో 15మందికి త్వరలో నోటీసులు!


**పులివెందుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు వేముల మండలం గొల్లలగూడూరు గ్రామానికి చెందిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి మరోసారి దూకుడు పెంచారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి తండ్రి ప్రకాష్‌రెడ్డి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మామకు చెందిన దినేష్‌నర్సింగ్ హోంనందు చాలా ఏళ్లుగా పనిచేస్తూ వారి కుటుంబానికి నమ్మకస్తుడిగా ఉన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంపీ అయిన తరువాత ప్రకాష్‌రెడ్డి కొడుకు అయిన ఉదయ్‌కుమార్‌రెడ్డి కొంతకాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్నారు. వివేకా హత్య జరిగిన రోజు ఉదయ్‌కుమార్‌రెడ్డికి కూడా ఎక్కువ ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు, హత్య సంఘటనలో ఆధారాలను తుడిచిన విషయంలో పాత్ర ఉందని సీబీఐ అధికారులు గుర్తించారు. ఈ కేసులో పలుమార్లు ఇప్పటికే విచారించారు. ఈ మధ్యకాలంలోనే సీబీఐ


ఉదయ్‌కుమార్ రెడ్డి

విచారణను ఏప్రిల్ చివరికల్లా పూర్తి చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సూచించడంతో సీబీఐ అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. దీంతో పులివెందుల నియోజకవర్గంతో పాటు కడపజిల్లా వ్యాప్తంగా ఉదయ్‌కుమార్ ≫2

## హిందూరాజ్యం కోసం
# ప్రధాని మోడీ కుట్రలు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో హిందూరాజ్యంను అమలులోకి తీసుకుని వచ్చేందుకు ప్రధాని నరేంద్రమోడీ కుట్రలు పన్నుతున్నారని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ అన్నారు. ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద భారతీయ జనతా పార్టీని, ప్రధాని నరేంద్ర మోడీని సాగనంపుదామం, దేశాన్ని కాపాడుదమంటూ విజయవాడలో సీపీఎం, సీపీఐ సంయుక్తంగా "ప్రచారభేరీ"ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రకాశ్‌కారత్ మాట్లాడుతూ ఇప్పుడు మన దేశాన్ని పాలిస్తున్న వారు స్వతంత్ర సంగ్రామంలో ఎన్నడు పాల్గొనలేదన్నారు. ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని పాశ్చాత్య వైఖరిలో కాకుండా మనుస్మృతి అనుసరించాలని చెప్పుకొచ్చిందన్నారు. ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ వాళ్ళకు వ్యతిరేకంగా పోరాడలేదన్నారు. వాళ్ళు ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. మోడీ రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్ని వమ్ముచేసి హిందురాజ్యం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నోరు ఎత్తడానికి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను భయపెడుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం హిందుత్వ సిద్ధాంతం తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ముస్లింలు, మైనార్టీల లవ్‌జిహద్, గోహత్య అంటూ కొత్త చట్టాలు తెస్తూ కేసు పెడుతున్నారన్నారు.



**సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాష్ కరత్**

2014లో అదాని ఆస్తి రూ.50వేల కోట్లు నుంచి 2022 నాటికి రూ.10,50లక్షల కోట్లుకు చేరిందని తెలిపారు. మోడీ ప్రభుత్వంలలో అసమానతలు పెరిగిపోయాయన్నారు. సాధారణ ప్రజలు ఈ సమయంలో ధరలు పెరుగుదల వల్ల ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపదపన్ను, క్యాపిటల్‌గేన్స్ టాక్స్, ఇతర టాక్స్‌లు వేయడం లేదన్నారు. దీనితో సాధారణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపద పన్ను, క్యాపిటల్‌గేన్స్ టాక్స్, ఇతర ట్యాక్స్‌లు వేయడం లేదన్నారు. దీనితో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమలు ఉద్యోగాల కల్పన ≫2



## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు
# సిబిఐ నోటీసులు
### లిక్కర్ స్కాంలో రేపు విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ అధికారులు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేశారు. ఇప్పటివరకు ఆప్ పార్టీకి చెందిన ముఖ్యనేత ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా పలువురిని విచారించడంతో అరెస్టు చేసిన సిబిఐ తాజాగా ఇదేకేసులో సిఎం కేజ్రీవాల్‌కు శుక్రవారం నాడు నోటీసులు జారీచేసింది. ఈ నెల 16వ తేదీన విచారణకు రావాలని ఆ నోటీసులో ఆదేశించారు. ఢిల్లీలోని సిబిఐ ప్రధానకార్యాలయంలో ఈ విచారణ జరిగే వీలుంది. కాగా ఈ నోటీసులపై కేజ్రీవాల్ ≫2



శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

## జగన్ హయాంలో
# దళితులపై దమనకాండ
### అంబేద్కర్ దేవుడితో సమానం: చంద్రబాబు

**గుడివాడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** వైస్. జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. కృష్ణాజిల్లా, గుడివాడ వికెఆర్ అండ్ విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులపై 6వేలకు పైగా దారుణాలు జరిగాయన్నారు. జగన్ లాంటి పాలకులు దళితుల్ని, ప్రజల్ని వేధిస్తారన్న విషయం మహానుభావుడు అంబేద్కర్‌కు తెలిసుంటే రాజ్యాంగం ద్వారానే ఇటువంటివారు అధికారంలోకి రాకుండా చేసేవారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ ఆస్తి అని, ఆయన పూర్తిగా ప్రజల మనిషి, ఆయన ఏ వర్గానికో ప్రాంతానికో పరిమితం కాదని, ఆయన రాసిన రాజ్యాంగాన్ని నిజంగా అమలు చేయడమంటే సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా చేయడమేనన్నారు. ఎన్డీఏ కన్వీనర్‌గా నాడు కెఆర్.నారాయణన్‌ను రాష్ట్రపతిగా ప్రతిపాదించానన్నారు. ప్రతిభాభారతి, జిఎంసి బాలయోగిలను శాసనసభ, లోక్‌సభ స్పీకర్లను చేసింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి అది ఇచ్చిన 42ప్రతిపాదనలను ఆమోదించి అంటరానితనం నిర్మూలనకు టిడిపి ఎనలేని కృషి చేసిందన్నారు.

డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ గురించి నేటి యువత తెలుసుకోవాలన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ శక్తిగా ఎదిగిన మహానుభావుడు అంబేద్కరన్నారు. ఆయన చరిత్రతోపాటు ప్రజాహితం కోసం పనిచేసిన గొప్పవాళ్ళ గురించి యువత ఖచ్చితంగా తెలుసుకోవాలని సూచించారు. బడుగు బలహీనవర్గాలు, దళితుల్ని ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతుల్ని చేయడానికి, వారిలో ధైర్యం నూరుపోయడానికి తాను అంబేద్కర్ మార్గాన్నే ఎంచుకొని, ఆయన చూపిన బాటలోనే నడిచానని స్వర్గీయ ఎన్టీఆర్ ఒక సందర్భంలో చెప్పారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి సమాజంలో చిన్నచూపుకు గురవుతున్న వర్గాలనుఆదుకోవడానికి వారికి అంబేద్కర్ ≫2



అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, సోనియాగాంధీ తదితరులు

# జగన్ హయాంలో దళితులపై దమనకాండ

>> రిజర్వేషన్లు కల్పించారన్నారు. అంబేద్కర్ మహాశయుడు కేవలం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వాడనే దురాభిప్రాయాన్ని వీడాలన్నారు. రాజ్యాంగం రాసిన తరువాత అంబేద్కర్ నెహ్రూ కేబినెట్లో మంత్రిగా చేరారన్నారు. ఆ సమయంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇవ్వాలని ప్రతిపాదించారని, కానీ ఆనాడు ఆ బిల్లు చట్టసభల్లో పాస్ కాలేదన్నారు. ఆనాటి అంబేద్కర్ కలను ఎన్టీఆర్ నిజం చేశారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, అంబేద్కర్‌కు నిజమైన వారసుడిగా పేరుపొందారన్నారు. వారసులు అంటే మహానుభావుల ఆశయాల్ని నిజంచేసి వారి సిద్ధాంతాల్ని ఆచరణలో అమలు చేసేవారన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ అయ్యాక అంబేద్కర్‌కి భారతరత్న వచ్చే విధంగా కృషి చేశారన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ప్రతిష్టించేందుకు తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. ఇళ్ళ నిర్మాణంలో నూటికి 50శాతం రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీలకు అమలుచేసిన ఘనత, ఎస్సీ ఎస్టీలకు నాణ్యమైన ఉచితవిద్య అందించేందుకు రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలతో సరికొత్త విద్యా వ్యవస్థకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరేనన్నారు. 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి, అమరావతిలోని స్మృతివనం నిర్మాణానికి అంకుర్పారణ చేశామన్నారు. టిడిపి ప్రభుత్వం అమరావతిలో ప్రారంభించిన స్మృతివనం ప్రాజెక్టును వైసిపి ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిందన్నారు. రివర్స్ పాలనవల్ల 15ఎకరాల్లో రూ.100కోట్లతో నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్ట్‌కు జగన్ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. సబ్‌ప్లాన్ ప్రకారం ఎస్సీలకు నిధులు కేటాయించి, ఆ సొమ్ముని వారి సంక్షేమానికి వినియోగించాలి. చట్టపరంగా ఎస్సీలకు దక్కాల్సిన హక్కులు, న్యాయాన్ని కూడా లేకుండా చేశారని విమర్శించారు. ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ఎస్సీలకు తీరని ద్రోహం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడన్నారు. ఎస్సీ కుటు౦బాల్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందర్నీ ఉన్నత విద్యావంతుల్ని చేసింది టిడిపి అన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలుంటే జగన్ అమ్మఒడి ఒక్కరికే ఇస్తూ, మరొకరి చదువుకు అడ్డు పడుతున్నారన్నారు. టిడిపి హయాంలో ఎస్సీల కోసం 27 ప్రత్యేక పథకాలు అమలు చేశామన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే వాటన్నింటిని రద్దు చేశారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని కులాలకు అతీతంగా ఆదుకుంటేనే ఆర్థిక అమానతలు తగ్గుతాయన్నారు. రూ.33వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, కులాంతర వివాహం చేసుకునే వారికి ఇచ్చే ఆర్థిక ప్రోత్సాహం వంటివాటిని రద్దుచేశారన్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీలకు 150యూనిట్ల ఉచిత విద్యుత్ అందించానన్నారు. దాన్ని కూడా జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 4ఏళ్ళలో విద్యుత్ ఛార్జీలు దారుణంగా పెంచారన్నారు. విద్యుత్ ఎక్కువ వాడుతున్నారని పింఛన్లు, రేషన్‌కార్డులు తీసేస్తున్నారన్నారు. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా జగన్ ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. తెలుగుదేశంపార్టీ తెలుగుదేశంకోసం, తెలుగుభాష కోసం, పేదలకోసమే పనిచేసు ఠదని, పేదరికమే లేని సమాజమే తెలుగుదేశం లక్ష్యమన్నారు. అంబేద్కర్ మహాశయుడి స్ఫూర్తితో, ఎన్టీఆర్ బాటలో తెలుగుదేశం పార్టీ పేదల సేవలోనే తరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు నల్లగట్ల స్వామిదాసు, బూరగడ్డ వేదవ్యాస్, బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవిబి.రాజేంద్రప్రసాద్, నాయకులు పట్టాభి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అడుగుజాడ అంబేద్కర్‌ది

>> సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వంఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులపై అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేసారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికీ ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు. ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమ వారైనా సరే. సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాలు పోలీసుల దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీఎస్టీ అత్యాచారం, హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. గడిచిన ఆరేళ్లతో పోలిస్తే రాష్ట్రంలో 2020లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో భారీగా కేసులు తగ్గాయన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా. నిర్లక్ష్యం వ్యవహారించిన ఎస్సై,సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుపై క్రమం తప్పకుండా సమీక్ష జరుగాల్సివుండగా 2013 తరువాత ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల అభ్యున్నత,వారి హక్కులకు సంబంధించి ఎస్సీ.ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రా ష్ట్ర స్థాయి హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగలేదన్నారు. చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేపోగా, అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు. అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ కోవలోని పరిస్థితులుండవన్నారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. వారానికి ఒకసారి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్సీ,ఎస్టీ కాలనీల్లోకి వెళ్ళాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్టపరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్. మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశ: కావాల న్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు. తదుపరి దీనిపై కార్యాచరణకు దిగాలన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై, వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా, ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా, బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు. ఆ ఉద్దేశంతో హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి పదవులను ఎస్సీలకు. డీజీపీ ఎస్సీ వర్గానికి చెందిన వారన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే, వారికి కంవర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతి వనాన్ని, అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్టు వివరించారు. కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, పినిపే విశ్వరూప్, బాపట్లఎంపి నందిగం సురేష్, పామర్రు ఎమ్మెల్యే కైలె అనిల్‌కుమార్, సామాజిక న్యాయంశాలకు సంబంధించి ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు సిబిఐ నోటీసులు

>> ఇంతవరకు స్పందించలేదు. ఆయన సిబిఐ విచారణకు వెళతారా...? ఏదైనా కారణాలు చూపి గైర్హాజర్ అవుతారా...? అనేది ఇంకా తెలియరాలేదు. ఇదే విషయమై ఆప్ నేతలు కూడా ఇంకా స్పందించలేదు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ ముఖ్య నేతల్లో ఒకరిగా వున్న మనీష్ సిసోడియాను సిబిఐ, ఈడీ వర్గాలు పలుమార్లు విచారించిన మీదట చివరగా ఫిబ్రవరి 28వ తేదీన ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. అ ంతకు ముందు ఆప్ నేతలతో సంబంధాలు కలిగివున్న సత్యేంద్ర జైన్, విజయ్ నాయర్ సహా పలువురిని సిబిఐ అరెస్టు చేయడం విదితమే. సిసోడియా సహా వీరంతా ఇంకా తీహార్ జైల్లోనే వుండడం గమనార్హం. కాగా ఇదే కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవితను ఈడీ అధికారులు మూడుసార్లు విచారిం చడం తెలిసిందే. ఒక దశలో కవితను అరెస్టు చేస్తారని వార్తలు వచ్చినా విచారణకే ఈడీ అధికారులు పరిమితం చేశారు. ఇదే కేసులో మిస్టర్ 420గా వున్న బడా మోస గాడు సుఖేష్ చంద్రశేఖర్ తాను ఆప్ నేతలతో పాటు బిఆర్ఎస్ నేతలకు కూడా కోట్లాది రూపాయలు నిధులు ఇచ్చినట్లు ఆరోపించడం రాజకీయంగా సంచలనం రేపింది. దీంతో పాటు తాను కవిత సహా పలువురితో చాటింగ్ చేసినట్లు అతను తీహార్ జైలు నుంచి లేఖలు విడుదల చేయడం మరింత దుమారం రేపింది. సుఖేష్ ఆరోప ణలను కవిత సహా ఆప్ నేతలు ఖండించారు.

**పోస్టర్ల వ్యవహారంపై కేజ్రీవాల్‌కు గోవా పోలీసుల తాఖీదులు:** ఇదిలావుండగా మద్యం కుంభకోణం కేసులో సిబిఐ నుంచి తాఖీదులు అందుకున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు గోవా పోలీసులు పోస్టర్ల వ్యవహారంలో నోటీసు లు జారీ చేయడం కలకలం రేపింది. గత ఏడాది జరిగిన గోవాలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో పబ్లిక్ ప్రాపర్టీస్‌పై అక్రమంగా ఆప్ పార్టీకి చెందిన పోస్టర్లను అంటించారని, ఇది గోవా చట్టాల ప్రకారం నేరమని, ఈ కేసు లో ఏప్రిల్ 27వ తేదీలోగా విచారణకు రావాలని గోవా పోలీసులు కేజ్రీవాల్‌ను ఆదేశించారు. దీనిపై స్పంది ంచిన కేజ్రీవాల్ తాను గోవాకు తప్పకుండా వెళతానని, అక్కడి పోలీసుల విచారణ కు హాజరవుతానని, ఆప్ పార్టీపై మోపిన అభియోగాలకు సమాధానం ఇస్తానని తెలిపారు.

# ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు

>> రెడ్డి అరెస్టు వ్యవహారం కలవరం రేపుతోంది. వివేకా హత్యకేసులో నిజానిజాలు ఒక కొలిక్కి వచ్చినట్లు, త్వరలో విచారణను బయటపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచార ణాధికారులను మార్చిన తరువాత మొట్టమొద టిసారిగా సీబీఐ పులివెందులకు వచ్చి ఉదయ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేయడం చూస్తూ ఉంటే సుప్రీం కోర్టు ఇచ్చిన గడువులోపు ఈ కేసును పూర్తి చేస్తా రని తెలుస్తోంది. అలాగే త్వరలో 15మందికి పైగా సీబీఐ నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

>> జాతీయ మీడియాకు పార్టీ తరపున అధికార ప్రతినిధిగా నియమించారు. రాజకీయ శిక్షణా తరగతులు, బూత్‌స్థాయి పర్యవేక్షణ, పార్టీ అంతర్గత క్రమశిక్షణ బాధ్యతలన్ని కుడా అప్పగించారు. వీరిద్దరూ పార్టీకి మేలైన సేవలు అందిస్తారని పవన్ కల్యాణ్ విశ్వాసం వ్యక్తం చేసారు. నాగబాబు, అజయ్‌కు ఆయన అభినందనలు తెలిపారు.



# గుంటూరురేంజ్ డిఐజి గా పాల్‌రాజు బాధ్యతల స్వీకారం

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** గుంటూరు రేంజ్ డిఐజీగా పాల్‌రాజు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఉదయం స్థానిక డిఐజీ కార్యాలయంలో డిఐజిగా పాల్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డిఐజిని పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# హిందూరాజ్యం కోసం ప్రధాని మోడీ కుట్రలు

>> ఎక్కువగా చేస్తాయన్నారు. వాటిని మోదీ ప్రభుత్వం వాటిని ప్రోత్స హించడం లేదని విమర్శించారు. వ్యవసాయ సంక్షోభానికి మోడీ ప్రభుత్వమే కారణమన్నారు. మూడు నల్లచట్టాలు చేసారన్నారు. రైతులు ఏడాది పోరాటం చేసి తిప్పికొట్టారన్నారు. ఏపీలో బీజేపీభాగస్వామ్యం లేని ప్రభుత్వం ఉందన్నారు, తెలంగాణ, కేరళ, తమిళనాడు కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయన్నారు, అక్కడ బిజెపి యేతర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు, ఏపీలో ఉన్న జగన్ ప్రభుత్వం బిజెపికి అనుకూలరీతిలో వ్యవ హరిస్తోందన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నిరం కుశ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ, సీపీఎం లు కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పూర్తిగా కేంద్రం మార్గదర్శనంలో జరుగుతున్నాయన్నారు.

# ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్

>> రాహుల్‌పై దాఖలైన ఒ పరువు నష్టం కేసులో ఇటీవల సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఆయన ఎంపి పదవిని కోల్పోయారు. ఆ కేసులో ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు రావడంతో లోక్‌సభ సెక్రటేరియట్ ఆయన ఎంపి పదవిని రద్దు చేసిన విషయం తెలిసిందే. తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షను నిలిపివేయాలంటూ సూరత్ సెషన్స్ కోర్టులో రాహుల్ వేసిన పిటిషన్ ఈ నెల 20న విచారణకు రానున్నది. ఒవేళ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వస్తే రాహుల్ ఎంపిపదవిని పునరుద్ధరించే వీలుంటుంది.

# ఒక్కరోజులోనే 11,109 కేసులు

>> 22.87 కోట్ల ప్రికాషన్‌డోసులు వేసామని వివరించింది. దేశంలో ఇప్పటివరకూ 92.32 కోట్ల మందికిపరీక్షలునిర్వహించామని, గత 24 గంటల్లో 2,21,725 మందికి పరీక్షలునిర్వహిస్తే 11,109 కేసులకు పాజిటివ్ వచ్చిందని కేంద్రం తన బులిటెన్‌లోప్రకటించింది.

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 329756
2nd Prize Rs.7000/- 91871
3rd Prize Rs.3500/-
00897 12814 17249 26907 35097
41252 68016 71548 87670 91064
4th Prize Rs.200/-
1398 2390 3507 6097 6979 7507 7705
8462 8707 9988
5th Prize Rs.100/-
0236 1282 2267 2646 2725 7885 8357
8386 8495 8876
6th Prize Rs.50/-
0218 1448 2627 4644 6078 7504 8570
0420 1492 2804 5014 6112 7558 8612
0527 1599 3014 5050 6242 7566 8845
0616 1651 3235 5060 6444 7666 9116
0782 1654 3434 5205 6531 7669 9313
0822 1680 3658 5397 6561 7721 9409
0892 1873 3808 5467 6857 7859 9413
1024 2000 3910 5510 6940 7879 9455
1075 2163 3981 5544 7005 7900 9680
1076 2170 4158 5564 7093 7930 9782
1084 2210 4278 5595 7141 7948
1221 2249 4444 5668 7162 7978
1268 2302 4459 5796 7203 8003
1326 2358 4540 5919 7417 8352
1333 2425 4623 6051 7435 8397

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 619824
2nd Prize Rs.7000/- 41850
3rd Prize Rs.3500/-
01419 11657 34496 42830 46270
49835 51793 54286 76883 83227
4th Prize Rs.200/-
0085 0696 1391 3960 5522 5990 6438
6688 6784 7207
5th Prize Rs.100/-
1123 1749 1974 2181 5092 5891 6055
7308 9762 9860
6th Prize Rs.50/-
0157 2026 3592 5182 6860 7793 9089
0362 2046 3622 5197 6973 7959 9401
0471 2056 3723 5208 7108 8132 9419
0807 2203 3758 5320 7167 8208 9490
0998 2253 3844 5421 7170 8221 9557
1010 2690 3891 5587 7241 8338 9629
1042 2719 4000 5679 7290 8364 9689
1413 2766 4118 5827 7310 8381 9755
1479 2883 4229 5874 7373 8498 9756
1541 3045 4454 6081 7459 8694 9871
1786 3340 4648 6579 7512 8724
1820 3391 4686 6607 7637 8735
1873 3420 4908 6744 7701 8859
1929 3496 4933 6817 7708 8876
1934 3530 4957 6855 7782 9019

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 945183
2nd Prize Rs.7000/- 76745
3rd Prize Rs.3500/-
06654 13824 20314 27726 28599
32354 58868 62583 70034 70303
4th Prize Rs.200/-
0361 0443 0581 1221 2536 5807 6727
7319 7608 8228
5th Prize Rs.100/-
0731 0818 1058 3299 4053 5868 7144
7396 8912 9069
6th Prize Rs.50/-
0044 1496 2932 5044 6672 8162 9456
0252 1734 2991 5278 6747 8214 9571
0367 1842 3069 5317 6811 8297 9656
0400 1903 3224 5434 6848 8313 9702
0497 1905 3259 5623 6900 8392 9758
0536 2089 3606 5660 7254 8405 9784
0597 2141 3684 5791 7390 8517 9797
0845 2283 3886 5848 7641 8707 9819
0883 2299 3952 6141 7701 8732 9980
0980 2475 4029 6271 7824 8794 9993
1178 2488 4261 6348 7851 8843
1301 2593 4377 6482 7938 8856
1347 2658 4444 6508 7943 9221
1348 2802 4463 6583 7950 9307
1407 2898 4738 6624 8076 9432

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 752965
2nd Prize Rs.7000/- 55397
3rd Prize Rs.3500/-
08196 11183 29543 30436 37228
49594 59569 65054 73367 93213
4th Prize Rs.200/-
0970 1593 2734 3580 3982 4482 5270
6229 6355 9218
5th Prize Rs.100/-
0094 0676 1896 4247 4593 4693 5775
6797 6933 8526
6th Prize Rs.50/-
0041 1422 3194 4470 5769 7431 9541
0099 1618 3373 4601 5908 7784 9544
0122 1790 3454 4704 6007 8005 9597
0349 1918 3590 4705 6011 8061 9627
0379 1945 3610 4913 6493 8274 9638
0384 2040 3854 5011 6527 8306 9666
0722 2048 3867 5032 6568 8503 9750
0757 2259 3902 5041 6684 8689 9786
0865 2281 3906 5076 6825 8711 9846
1054 2493 3938 5214 6877 8988 9954
1078 2532 4000 5440 6920 9037
1111 2654 4051 5510 6931 9106
1134 2678 4244 5518 6997 9236
1311 2752 4416 5599 7208 9264
1330 2960 4417 5756 7326 9421

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 327749
2nd Prize Rs.7000/- 37688
3rd Prize Rs.3500/-
03339 17262 19981 23549 28917
48905 49643 51267 51587 76736
4th Prize Rs.200/-
0848 1698 3442 3735 4058 6099 6292
7218 7443 8324
5th Prize Rs.100/-
2231 3453 3595 3940 5175 5880 6608
7032 7071 7710
6th Prize Rs.50/-
0016 0867 2942 4593 5533 7280 9054
0026 0901 2993 4599 5774 7417 9058
0078 1359 3169 4601 5803 7459 9081
0103 1559 3247 4701 5923 7634 9159
0224 1773 3430 4742 6314 7689 9440
0343 1794 3650 4753 6385 7719 9577
0483 2002 3753 4801 6473 7736 9595
0526 2119 3969 4815 6511 7876 9748
0591 2281 4070 4820 6519 7939 9807
0607 2517 4150 5005 6601 7943 9980
0625 2559 4314 5013 6654 7980
0681 2679 4322 5073 6763 8307
0733 2695 4441 5356 7026 8395
0750 2758 4543 5461 7131 8587
0832 2830 4584 5511 7134 8656

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 158967
2nd Prize Rs.7000/- 68125
3rd Prize Rs.3500/-
03819 15781 22847 35160 36319
54954 60303 63031 68211 96236
4th Prize Rs.200/-
1540 1694 1965 2695 5420 5975 6095
8457 9204 9285
5th Prize Rs.100/-
0405 1025 1316 1833 1902 5754 6466
6974 7426 9373
6th Prize Rs.50/-
0055 0887 2668 4106 5897 7582 8596
0078 1034 2767 4146 5931 7604 8724
0204 1151 3065 4254 6066 7701 8726
0208 1175 3089 4262 6136 7923 8858
0227 1410 3198 4349 6158 7962 9107
0235 1425 3228 4741 6349 8012 9126
0354 1482 3236 4828 6385 8080 9304
0425 1524 3273 4862 6585 8157 9414
0458 1602 3289 4931 6691 8260 9916
0514 1670 3359 5329 6781 8265 9972
0521 1847 3392 5375 6834 8292
0651 2043 3732 5538 7052 8338
0721 2275 3886 5695 7204 8374
0736 2349 3950 5802 7249 8437
0833 2665 4058 5828 7543 8533

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 742930
2nd Prize Rs.7000/- 27589
3rd Prize Rs.3500/-
29666 30265 46213 54398 60798
61604 71139 81212 86651 91284
4th Prize Rs.200/-
1853 1923 2103 2388 3149 3956 5326
5586 7443 8501
5th Prize Rs.100/-
1140 1997 3017 3148 4304 4370 4985
7168 8318 8605
6th Prize Rs.50/-
0104 1421 2764 3932 5577 7356 8985
0314 1422 2765 4070 5590 7379 9249
0365 1497 2843 4122 5776 7432 9265
0428 1889 2931 4212 5815 7513 9531
0512 2175 2980 4449 6136 7689 9546
0711 2178 3063 4483 6222 7767 9556
0722 2235 3152 4606 6500 7830 9765
0744 2249 3220 4634 6581 7945 9860
0754 2256 3342 4647 6600 7984 9907
0845 2366 3371 5106 6709 8042 9933
0857 2530 3411 5244 6744 8085
1039 2599 3441 5276 6789 8225
1124 2601 3610 5308 6931 8310
1339 2639 3747 5331 7269 8628
1350 2756 3793 5442 7322 8869

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 583312
2nd Prize Rs.7000/- 00603
3rd Prize Rs.3500/-
11516 21513 23919 36098 47452
49679 62123 86702 89334 91639
4th Prize Rs.200/-
2012 2691 3768 4827 5848 7581 7763
7947 8620 9307
5th Prize Rs.100/-
0662 2710 4011 4563 4985 5081 6114
6474 7022 7288
6th Prize Rs.50/-
0080 1321 3077 4728 6265 7875 9252
0091 1332 3097 4865 6359 7938 9261
0106 1349 3265 4901 6525 7941 9464
0323 1356 3428 4934 6661 7962 9553
0507 1541 3511 5120 6744 8076 9659
0674 1593 3667 5138 6813 8077 9764
0724 1607 3726 5197 6947 8181 9837
0748 1678 3999 5228 6980 8224 9870
0798 1890 4150 5267 7060 8349 9969
0900 1900 4214 5316 7351 8491 9975
0997 1912 4316 5347 7509 8537
1025 2103 4344 5473 7553 8574
1117 2234 4555 5881 7592 8768
1127 2609 4686 6107 7687 8783
1186 2997 4696 6253 7696 8784

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 959813
2nd Prize Rs.7000/- 57276
3rd Prize Rs.3500/-
00559 05548 09370 15585 42763
43124 55276 56409 66948 79124
4th Prize Rs.200/-
0816 1658 1739 3232 4152 4698 4753
7277 9681 9893
5th Prize Rs.100/-
0716 3683 4077 4798 5377 6606 7445
7626 8997 9903
6th Prize Rs.50/-
0237 1787 3108 4662 6368 7591 9224
0282 1975 3202 4703 6523 7660 9231
0336 2009 3233 4724 6529 7760 9251
0343 2125 3236 4772 6615 7818 9400
0369 2163 3476 5071 6654 7859 9560
0445 2172 3967 5116 6716 7880 9617
0782 2317 3975 5255 6839 7932 9806
0866 2408 3983 5286 6878 7999 9855
0867 2582 4376 5539 6897 8066 9963
1062 2603 4400 5596 7059 8489 9996
1297 2637 4405 5889 7117 8642
1346 2664 4546 5898 7139 8648
1525 2754 4553 5922 7384 8927
1724 2759 4592 6005 7406 8971
1735 2810 4594 6142 7578 9061

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 736694
2nd Prize Rs.7000/- 48400
3rd Prize Rs.3500/-
10416 24556 37980 38676 42803
50237 57140 59011 80143 92975
4th Prize Rs.200/-
1054 1635 1785 4872 6388 6455 6840
8173 8489 9076
5th Prize Rs.100/-
0485 0648 1300 2548 2820 3775 4668
5109 5364 7382
6th Prize Rs.50/-
0042 1238 2109 3678 4996 7204 8827
0108 1240 2222 3688 5210 7316 8901
0231 1314 2437 3699 5214 7409 8953
0339 1315 2509 3720 5653 7619 9342
0418 1418 2544 3812 5852 8041 9689
0419 1458 2565 3863 5930 8068 9719
0430 1484 2569 4266 5979 8071 9858
0583 1524 2594 4352 6026 8320 9926
0625 1696 2617 4447 6178 8408 9976
0724 1752 2826 4452 6198 8461 9998
0938 1866 3058 4501 6216 8520
0989 2050 3071 4662 6270 8625
1103 2058 3355 4748 6333 8732
1105 2081 3422 4793 6846 8771
1152 2106 3524 4910 7162 8789

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 532341
2nd Prize Rs.7000/- 98907
3rd Prize Rs.3500/-
17371 21651 32844 43234 54718
65313 65902 76433 87509 98104
4th Prize Rs.200/-
1333 1398 1496 2299 3377 3551 4059
4135 4698 5287
5th Prize Rs.100/-
0440 2082 2318 3403 4372 5795 7163
7416 7712 8926
6th Prize Rs.50/-
0013 1786 3503 4604 5836 6972 8784
0023 1976 3504 4714 5879 7015 8785
0037 2168 3516 4894 5981 7067 8807
0049 2230 3536 4940 6073 7106 8870
0050 2287 3645 5063 6144 7492 8960
0490 2582 3665 5142 6274 7558 9294
0500 2605 3737 5265 6326 7647 9527
0783 2996 3803 5273 6386 7757 9563
0793 3082 3864 5423 6452 7809 9575
0981 3199 3908 5455 6466 7865 9581
1238 3208 4091 5563 6516 8066
1264 3259 4149 5602 6546 8218
1559 3282 4255 5635 6719 8248
1750 3301 4264 5778 6746 8385
1759 3406 4601 5787 6861 8447

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 742825
2nd Prize Rs.7000/- 75944
3rd Prize Rs.3500/-
18758 29166 29984 31634 42433
53370 64390 64882 86633 97779
4th Prize Rs.200/-
1573 1913 2807 3013 3984 4769 6294
6691 6734 9127
5th Prize Rs.100/-
0325 2323 2501 3653 3675 3676 5721
9410 9836 9852
6th Prize Rs.50/-
0008 1618 2790 4183 5134 7049 8320
0038 1657 2817 4344 5388 7089 8361
0299 1685 2859 4360 5416 7191 8673
0582 1705 2989 4418 5537 7253 8926
0971 1853 3135 4522 5632 7354 9198
1003 1867 3181 4638 5726 7394 9214
1096 1897 3222 4685 5819 7591 9372
1177 1959 3254 4702 5892 7665 9620
1181 2052 3524 4790 5963 7679 9785
1321 2096 3583 4872 6102 7821 9833
1365 2244 3709 4934 6181 7870
1418 2367 3931 4983 6182 7946
1441 2677 4078 5039 6210 8121
1469 2762 4113 5071 6331 8246
1547 2765 4157 5124 6402 8275

శుక్రవారం హైదరాబాద్‌లో అంబేద్కర్ మహావిగ్రహావిష్కరణ దృశ్యం



# మనం ఇచ్చే ఘన నివాళి

>> ఈ వేడుకల్లో తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బిఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేసినందుకు సిఎం కెసిఆర్ ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని ప్రకాశ్ అంబేద్కర్ పేర్కొన్నారు. సమాజంలో మార్పు కోసం ఆయన భావజాలం ఎంతో అవసరమని తన ఆదర్శాలను పాటించడమే మనం అందరం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. స్వాతంత్ర్యం రాక ముందు ఆంగ్లేయులు భారతావనిని ఏ విధంగా దోచుకున్నారో గ్రహించి... 1923లోనే రూపాయి సమస్యపై ఒక పరిశోధన పత్రాన్ని రాశారని కొనియాడారు. అంటరాని తనాన్ని పారద్రోలడానికి బిఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని అంబేద్కర్ వివరించారు. నవ భారతంలో కొన్ని అతిచిన్న కులాలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. ఆర్థిక దుర్భలత్వంపై పోరాడేందుకు ఇక్కడి సిఎం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కూడా కెసిఆర్ ముందుకు తీసుకెళుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్ గురించి ఆనాడే చెప్పిన రాజ్యాంగ రూపశిల్పి:** చిన్న రాష్ట్రాల ప్రతిపాదనకు ముందుగా అంబేద్కర్ మద్దతి ఇచ్చారని ఆయన మనువడు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని, ఆయన ప్రాణ త్యాగం చేసేవరకు సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కూడా ఎంతో పోరాటం జరిగిందని పేర్కొన్నారు. రూపాయి బలోపేతం... దాని ఆవశ్యకతను ఆనాడే అంబేద్కర్ నొక్కి చెప్పారని తెలియజేశారు. దేశానికి రక్షణ సమస్య వస్తే మరో రాజధాని అవసరమని అందుకు హైదరాబాద్‌నే సరైందని చెప్పారని పేర్కొన్నారు. ఎందుకటే పాక్, చైనా నుంచి భాగ్యనగరం ఎంతో దూరంలో ఉందని భావించి... ఆనాడే ఎంతో దూరదృష్టితో ఆలోచించారని తెలిపారు.

**తెలంగాణ దేశానికి కొత్త దారి చూపింది:** ప్రస్తుతం దేశంలో జాతీయ నాయకులు కరువయ్యారని, వాజ్‌పేయి వంటి జాతీయ నాయకులు కనిపించట్లేదని ఆవేదన చెందారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికి కొత్తదారి చూపించిందన్నారు. జాతి, ధర్మాలకు అతీతంగా రాజకీయాలు ఉండాలని బిఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ కోరారు. దళితబంధును ప్రారంభించినందుకు సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు, ఆర్థిక దుర్భలత్వంపై ఎలా పోరాడాలో దేశానికి ఒక మార్గం చూపారని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం ఉద్దేశించిన ఈ కార్యక్రమం కొత్త దిశ చూపిందన్నారు. అంబేద్కర్ జయంతి రోజు ఆయన ఆర్థిక అశయాలను ముందుకు తీసుకెళ్తున్నందుకు కెసిఆర్‌కు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# విద్యుదాఘాతానికి నలుగురు మృతి
## పలువురికి తీవ్రగాయాలు

**పెద్దతిప్ప సముద్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** బంధుమిత్రుతో సుఖ సంతోషాలతో ఓ శుభకార్యం జరుగుతున్న తరుణంలో శుభకార్యానికి వచ్చిన వారు ఒక్కసారిగా దు:ఖసాగరంలో మునిగిపోయారు. విద్యుత్ ఘాతకానికి నలుగురు చనిపోగా పలువురు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రులలకు తరలించారు. ఈ విషాద సంఘటన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలంలోని సంపతి కోట గ్రామ పంచాయతీకి చెందిన కానుకమాకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం పీటియం మండలంలోని కానుక మాకులపల్లె గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన బంధువులు కార్యక్రమం అనంతరం అక్కడికి చేరిన బంధువులంతా సంతోషంతో కలసి భోజనం తినడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా గాలి జోరుగా విచడంతో ఇంటి ముందు ఏర్పాటు చేసిన షేమియా షెడ్ పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడడంతో ఆ ప్రాంతమంతా విద్యుత్ ప్రవహించడంతో ప్రమాదం ప్రవహించి పలువురు మృతి చెందగా మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి.

మృతి చెందిన వారిలలో బి. కొత్తకోట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెం దిన లక్ష్మమ్మ (70), విజయ ప్రశాంత్ (25) ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. వడిగల వారి పల్లెకు చెందిన లక్ష్మణ (53), బి. కొత్తకోటలో ప్రియా మ్యూజికల్స్ షాప్ యజమానిని బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యలో మృతి చెందాడు, శాంతి కుమారి (38) పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నాటక బట్లపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటనా స్థలానికి డిఎస్పీ కేశప్ప చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. మధు రామ చంద్రుడు తెలిపారు.

## వారం - వర్జ్యం

15-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కారి అశ్వని
దశమి రా.07-24; శ్రవణం ఉ.06-26
తదుపరి ధనిష్ఠ తె.04-47
వర్జ్యం ఉ.10-09 ల 1-38
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** సామాన్య ధన లాభం. అకారణ మంగా మానసికంగా ఆందోళన చెందుతారు.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. ఉత్సా హంగా గడుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో స్వల్ప మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అంబేద్కర్ అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపశిల్పి

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



శుక్రవారం అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగరచనను చేయడంతో పాటుగా, అత్యుమ ప్రజాస్వామ్యవ్యవస్థకు రూపశిల్పిగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆధునీక ప్రపంచ చరిత్ర లో చిరస్థాయిగా నిలిచివుంటారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శ్లాఘించారు. అంబేద్కర్ దళిత, బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడేమే కాకుండా, వారిని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడటానికి చక్కటి ప్రణాళికతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. విజయవాడలో శుక్రవారం రాజభవన్‌లోని దర్బార్ హాలులో అంబేద్కర్ 132వజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి సమీరా నజీర్‌లు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ సామాజిక వ్యవస్థలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా తన వాణిని విన్పించడమే కాకుండా, బలమైన ఉద్యమ నిర్మాణాన్ని అంబేద్కర్ చేసారన్నారు. ఆయన మంచి విద్యావేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా ఆయన అనితర సాధ్యమైన ప్రతిభను కన్పరిచారన్నారు.

భావ ప్రకటనా స్వేచ్ఛను ఆయన రాజ్యాంగపరంగాఅన్నిసామాజికవర్గాలకు కల్పించారన్నారు. పౌరులందరికి సమాన చట్ట రక్షణను కల్పిం చారన్నారు. అణగారిన సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్నఅన్యాయం. వివక్ష, అసమానతలలకు వ్యతిరేకంగా అంబేద్కర్ తన గళం విన్పించారన్నారు. ఆయన రాజ్యాంగపరంగా ప్రజలందరికి వ్యవస్థలో సమానహక్కులు కల్పించారన్నారు. ప్రశ్నించే అవకాశాన్ని కల్పించారన్నారు. అంబేద్కర్ స్పూర్తితో అసమానతలకు తావులేని మంచి వ్యవస్థను నిర్మించే దిశలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని గౌరవిం చాలన్నారు.

# కులరహిత సమాజమే అంబేద్కర్ ఆశయం

## మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు నాగార్జున,సురేష్ తదితరులు

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:** కుల రహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఏపీ సీఎం సాంఘిక సంక్షేమశాఖమంత్రి మెరుగ నాగార్జున, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకు న్నారన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. అందరికి సమాన అవకాశాలు, హక్కులు కల్పించేందుకు బాబా సాహేబ్‌ను స్పూర్తి దాయకంగా సంక్షేమాన్ని సీఎం జగన్ అమలు చేస్తున్నారు.. ఆయన ఆశించిన పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా సీఎం జగన్ నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశంలోని ఎక్కడాలేని రీతిలో సంక్షేమ పథకాలు ఏపీ సీఎం జగన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం సమీపంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు నాగార్జున, ఆదిమూలపు సురేష్, వైకాం గ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లది విష్ణువర్ధన్, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారులు జుపూడి ప్రభాకరరావు, మాదిగ సంక్షేమ సంస్థ అధ్యక్షుడు కొమ్మూరి కనకారావు, కవి రచయిత కత్తి పద్మారావు, విజయవాడ నగర మేయర్ తది తరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాక్షేత్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి సభలో మంత్రులు నాగార్జున, సురేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నిలిచిందన్నారు. ఆ రాజ్యాంగం ఇచ్చిన శక్తితో సీఎం జగన్ ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. విద్యా, వైద్యం, ఆర్ధిక చేయూతను అందిస్తోందన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి పద్మారావు రచనలకు ప్రోత్సహంగా రూ. లక్షను మంత్రులు నాగార్జున, ఆదిమూలపు సురేష్ అందించారు. పలు కార్పొరేషన్ల చైర్మన్లు వద్దాది మధుసూధనరావు, పి. గౌతమ్‌రెడ్డి, తోలేటి శ్రీకాంత్, కూరపాటి గీతాంజలిదేవి, బండి శివశక్తి పుణ్యశీల, అడపా శేషగిరి, టి. జమల పూర్ణమ్మ, సంపత్ విజాత, విజయవాడ నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శైలజారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర జిల్లా కలెక్టరు ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

## సంస్థకు మంచిపేరు తెచ్చేలా అంబేద్కర్ బాటలో పయనిద్దాం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాలకు వెళ్ళి సంపాదించిన జ్ఞానంతో దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చెప్పారు. అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయనాయకుడు, పోరాట యోధుడని కొనియాడారు. టిటిడి ఉద్యోగులు అంబేద్కర్ చూపిన మార్గంలో మరింత కష్టపడి పనిచేసి సంస్థకు మంచిపేరు తేవాలని ఇఒ పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతిని మహతి కళాక్షేత్రంలో టిటిడి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతికూలపరిస్థితులకు భయపడి వెనుకడుగు వేయకుండా వాటిని తనకు అనుకూలంగా మార్చుకుని అనుకున్నది సాధించిన డాక్టర్ అంబేద్కర్ పట్టుదల అందరికీ ఆచరణనీయమని ఆయన కొనియాడారు. ఆర్థిక సమస్యలు, అడుగడుగునా అంటరానితనం, కుల వివక్ష ఎదుర్కొన్న అంబేద్కర్ వీటికి భయపడి లక్ష్యసాధన నుండి పారిపోలేదని చెప్పారు. అంబేద్కర్ పట్టుదల ప్రతి ఒక్కరూ ఆచరణీయమన్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం మాట్లాడుతూ దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమపద్దతిలో నడుసున్నాయంటే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. గత నాలుగేళ్ళుగా టిటిడిలో గతంలో ఎన్నడూలేని విధంగా చైర్మన్, ఇఒ ఉద్యోగుల సమస్యలను మానవతాహృదయంతో పరిష్కరిస్తున్నారని అన్నారు. భారత్ ఆధార్ ప్రాజెక్టు మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ పిఎస్‌ఎన్ మూర్తి మాట్లాడుతూ భారత ప్రజలను ఛాందసవాదులుగా, మూర్ఖులుగా, బానిసలుగా బతకవద్దని అంబేద్కర్ సూచించారని తెలిపారు. చదువు ద్వారానే జ్ఞానం లభిస్తుందని, తద్వారా హక్కులు సాధించుకోవచ్చని ఆయన బలంగా నమ్మారన్నారు. ఈ కారణంగానే పలు అంశాల్లో ఆయన పిహెచ్‌డిలు చేశారని చెప్పారు. వీరు మూడేళ్ళ వ్యవధిలో అర్థశాస్త్రం, న్యాయశాస్త్రంలో పిహెచ్‌డిలు పొందడం గొప్ప విషయమాన్నారు. కొలంబియా వర్సిటీలో ఉన్న సమయంలో ప్రాచీన భారత వాణిజ్యం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఉన్న సమయంలో ద ప్రాబ్లం ఆఫ్ రూపీ ఇట్ ఆరిజన్ సొల్యూషన్ అనే గ్రంధాలు రచించారని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఎస్వీయూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, యోగి వేమన యూనివర్సిటీ అధ్యాపకురాలు ఆచార్య వినోదిని, విజయవాడకుచెందిన సుప్రసిద్ద విమర్శకులు జి. లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ సాంఘిక ప్రజాస్వామ్యంతోనే రాజకీయ ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా గుంటూరుకు చెందిన ప్రజాకవి డాక్టర్ జైబీమ్ బాలకృష్, ఉదయ్ బృందం అంబేద్కర్ పై ఆలపించిన గీతం సభను ఉర్రూతలూగించింది. టిటిడిలో విధులు నిర్వహిస్తున్న 45మంది ఉద్యో గులకు కమ్యూనల్ అవార్డులు అందజేశారు. వీరికి ఐదుగ్రాముల వెండి డాలర్, అంబేద్కర్ చిత్రపటం అందజేశారు. డిప్యూటీ ఇఒలు వెంకటయ్య, దేవేంద్రబాబు, సుబ్రమణ్యం, ఎఇఒలు ఎస్. మణి, నిర్మల, సత్రేనాయక్, ముని రత్నం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు గోవిందరాజన్, ఆనం దరాజు, స్నేహలత, నాగరత్న, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్

### ఆర్టీసీ హౌస్‌లో ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి

### ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆర్టీసీ హౌస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు మరియు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి తిరుమలరావు మాట్లాడుతూ భావి తరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికి ఓటు అనే గొప్ప ఆయుధాన్ని అందించారని, స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించిన మహోన్నతుడు అంబేద్కర్ అని కీర్తించారు. ప్రపంచ దేశాల్లో మన రాజ్యాంగానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన ఘనత అంబేద్కర్‌దే అన్నారు. విద్య యొక్క గొప్పతనం తెలుసుకుని అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని, రెండు సంవత్సరాల పాటు ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రచించడం, అది ప్రపంచ దేశాలకు సైతం స్ఫూర్తిగా నిలవడం, అటువంటి మహానుభావుడైన అంబేద్కర్ మన దేశంలో జన్మించడం నిజంగా మనందరికీ గర్వకారణమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సామాజి కంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతమవ్వాలని, అందరికీ ప్రాథమిక హక్కులు కల్పించాలని, వివక్ష లేకుండా సమన్యాయం జరగాలనే ముఖ్య ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. భవిష్యత్ తరాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ గొప్పతనానికి నిదర్శనంగా రాష్ట్ర ప్రభుత్వం కోనసీమ జిల్లాకు ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళడం, ఆ విధంగా నడుచుకోవడమే మహనీయులకు మనం ఇచ్చే నిజమైన నివాళని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఏ) ఏ.కోటేశ్వరరావు, హెడ్డాఫీస్. పి.ఓ (హెచ్.ఆర్.డి) శ్రీమతి మాణిక్యం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ) పి.కృష్ణమోహన్, ఎ.డి.(విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ) శ్రీమతి శోభామంజరి, సిటిఎం నాగేం ద్రప్రసాదు, సి.ఇ.ఐటి వి.సుధాకర్, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మార్కెటింగ్ కొనుగోళ్లకు ప్రాధాన్యత!

### అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు

### నేడు టిటిడి బోర్డు సమావేశం

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం శనివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యభవనంలో జరగనుంది. ఈ సమావేశంలో కీలకంగా పలు అంశాలతో బాటు మార్కెటింగ్ కొనుగోళ్ళు, అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు, ఉద్యోగుల నగదు రహిత వైద్యసాయం పెంపు, ఉద్యోగుల ఇళ్ళస్థలాలు సమస్యపై చర్చించి నిర్ణయాలు తీసుకునే దిశగా చూడనున్నారు. పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పనులు, మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు, అలాగే నవీముంబైలోని ఉల్వేలో వెంకన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ, వకుళమాత ఆలయం వరకు రోడ్డునిర్మాణం తదితర అంశాలు చర్చకు రానున్నాయి.

# తెలుగురాష్ట్రాల్లోని 59 ఆలయాల్లో

## ప్రతి పౌర్ణమికి సత్యనారాయణస్వామి వ్రతం

### ఆదర్శగురుకుల విద్యపునఃప్రారంభం

### ఉత్తరభారతదేశంలోనూ వేదవిశ్వవిద్యాలయం సేవలు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నేటి యువతకు, ప్రజలకు భగవంతుని ఖ్యాతి మరింత ఇనుమడింపజేసేలా, తెలుగురాష్ట్రాల్లోని 59 ముఖ్యమైన ఆలయాల్లో ప్రతినెలా



పౌర్ణమిరోజు సత్యనారాయణస్వామివ్రతం చేయాలని నిర్ణయించారు. వేదవిశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, హిందూ ధర్మప్రచారపరిషత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యుజిసి గుర్తింపు ఉన్న ఏకైక వేదవిశ్వవిద్యాలయం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయమన్నారు. ఈ వేద విశ్వవిద్యాలయం సేవలు ఉత్తరభారత దేశంలోనూ విస్తరించాలని నిర్ణయించినట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 28న వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. రుషికేశ్‌లో వేదవిద్యాలయం సేవలుప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే ఉన్న వేదపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. వేదవర్సిటీలో పురాణప్రవచనం, యోగ, ధ్యానం అంశాల్లో ప్రత్యేకంగా సర్టిఫికెట్ కోర్సులుప్రారంభించాలని నిర్ణయించామని సుబ్బారెడ్డి వివరించారు. కరోనా కారణంగా వర్సిటీలో నిలచిపోయిన ఆదర్శ గురుకుల విద్యను పున:ప్రారంభించనున్నామన్నారు. టిటిడి ఉద్యోగులలాగా వేదిక్‌వర్సిటీ శాశ్వత ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ అమలుచేయనున్నట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో 40మంది విద్యార్థులకు పిహెచ్‌డి ప్రవేశాలు కల్పించడానికి అనుమతించామన్నారు. ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, టిటిడి బోర్డు సభ్యులు రాములు, మల్లేశ్వరి, వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామింగ్ అధికారి రాజగోపాల్, డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జగన్‌పై దాడి నా సొంత ఆలోచనే: నిందితుడు శ్రీనివాసరావు

## కోడికత్తి కేసులో సంచలన విషయాలు వెల్లడించిన ఎన్ఐఏ, జరిగిన దానికి సిఎం జగన్, నా తల్లిదండ్రులకు క్షమాపణ చెబుతున్నా



సీఎం జగన్‌పై విశాఖలో దాడిచేసిన నిందితుడు శ్రీను, పక్కన దాడి ఘటనలో గాయపడిన సీఎం జగన్(ఫైల్)

**విజయవాడ,ఏప్రిల్14, ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయ నపై కోడికత్తితో హత్యాయత్నం కేసులో సంచలన విషయాలు ఎన్ఐఏ వెల్లడించింది. ఈ కేసులో తప్పుగా ఆలోచించి, జగన్‌పై కోడికత్తితో దాడి చేసానని, ఇందుకు ఆయనకు, తన తల్లి దండ్రులకు క్షమాపణ చేబుతున్నానని నిందితుడు జనిపల్లి శ్రీనివాసరావు ఇచ్చిన వాంగ్మూలాన్ని ఎన్ఐఏ కోర్టుకు దాఖలు చేసిన కౌంటర్ ఫైల్‌కు జతపర్చింది. జగన్‌పై కోడికత్తితో హత్యాయత్నం కేసులో కుట్ర కోణం లేదని నిన్నవిచారణ సంస్థ ఎన్ఐఏ స్పష్టం చేసింది. ఈ కేసులో కుట్రను వెలికి తీసేలా దర్యాప్తు చేయాలంటూ ముఖ్య మంత్రి జగన్ విజయవాడ ఎన్ఐఏ కోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు. వీటిపై ఎన్ఐఏ కౌంటర్ వేస్తూ సీఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోర్టును కోరింది. విచారణ సమయంలో నిందితుడు శ్రీని వాసరావు చెప్పిన వివరాలను కూడా కోర్టుకు అందజేసింది. విచారణలో శ్రీనివాసరావు జగన్ అంటే తనకు చాలా ఇష్టమని స్పష్టం చేసాడు. జగన్ అధికారంలోకి రావాలని కోరుకున్నానన్నాడు. మీడియా ద్వారా జగన్‌కు సానుభూతి వచ్చేందుకే కోడికత్తితో దాడి చేసానని పేర్కొన్నాడు. జగన్‌ను పొడిచిన కోడికత్తిని రెండు సార్లు స్టెరిలైజ్ చేసానని తెలిపాడు. ఎయిర్‌పోర్టులో జగన్‌కు టీ ఇచ్చేం దుకు వెళ్ళానన్నాడు. మీరు 160 సీట్లుతో గెలుస్తారని ఆయనకు చెప్పానన్నాడు. దానికి ఆయన చిరునవ్వు నవ్వారన్నారు. జగన్‌ను పొడిచిన వెంటనే వైకాంగ్రెస్‌పార్టీ వాళ్ళు నన్ను బాగా కొట్టారన్నారు. పోలీసులు వారి బారి నుంచి నన్నుకాపాడి ఒక గదిలో బంధించారన్నాడు. ఆ తరువాత నన్ను పోలీసులు స్టేషన్‌కు తీసుకుని వెళ్ళారన్నాడు. విచారణ సందర్భంలో ఏపీ పోలీసులు నన్ను బాగా కొట్టారన్నాడు. నా సొంత ఆలోచన మేరకే జగన్‌పై దాడి చేసానని తాను తెలిపినట్లు నిందితుడు శ్రీనివాసరావు తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు, ఒక పార్టీకి అనుకూలరీతిలోను, వ్యతిరేక రీతిలో చెప్పాలని పోలీసులు నాపై ఒత్తిడి తీసుకురాలేదన్నాడు. అందు వలనే జడ్జి వద్ద పోలీసులపై తాను ఒక్క ఆరోపణ కుడా చేయలేదని స్పష్టం చేసాడు, జగన్ అధికారంలోకి వస్తే ప్రజలు సమస్యలు తీరుతాయని భావించినట్లు తెలిపాడు, జగన్‌కు, నా తల్లిదండ్రులకు క్షమాణలు చెపుతున్నాడన్నాడు. ఇదే అంశంపై జైలులో ఉండగా 24 పుస్తకం రాసానన్నారు. అయితే పోలీసులు పుస్తకాన్ని జైలుల్లోనే లాగేసుకున్నారన్నాడు. శ్రీనివాసరావు వాంగ్మూలాన్ని రాత పూర్వకంగాను, రికార్డు చేసిన ఆధారాన్ని ఎన్ఐఏ కోర్టుకు అప్పగించింది.

# అంతరిక్ష కేంద్రంలో అంబేద్కర్‌కి నివాళి

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన కార్యక్రమంలో పలువురు షార్ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. అధికారికంగా శ్రీహరికోటలో జరిగిన కార్య



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గోపీకృష్ణ

క్రమంలో ఎస్ఎంసి మెంబర్లు, అసోసియేట్ డైరెక్టర్ ఆర్. వెంకట్రామన్, కంట్రోలర్ ఎం. శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు ఆర్. సెంథిల్ కుమార్, జి. రమేష్‌బాబు, సయ్యద్ హమీద్, ఎస్. ముత్తుచెలియన్, ఎస్. సునీల్, సిజిఎం ఎస్. శంకరన్, హెడ్ పిజిఏ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. షార్‌లోనిపలుచోట్ల అంబేద్కర్‌జయంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు ఉద్యోగసంఘాల నాయకులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ఊరి బాగుకోసమే సచివాలయ వ్యవస్థ

### సంక్షేమంలో తండ్రిని మించిన తనయుడు జగన్

### రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ

### పల్లెగండ్రేడు సచివాలయ భవనం ప్రారంభం

**విజయనగరం (గుర్ల), ఏప్రిల్14 ప్రభాతవార్త :** ఊరి బాగు కోసం, ప్రజలందరికీ మేలు చేయడం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సంక్షేమంలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తండ్రిని మించిన తనయుడని కొనియాడారు. గుర్ల మండలం పల్లె గండ్రేడు గ్రామం వద్ద సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించేందుకు ఒకరో ఇద్దరో ప్రభుత్వ సిబ్బంది ఉండేవారని, కాని ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యున్నత విద్యార్హతలతో కూడిన పదిమంది సచివాలయ కార్యదర్శులు అందుబాటులోకి వచ్చారన్నారు. అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమాన్ని ప్రజలకు అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలముంగిటకే చేర్చడం వీరి విధులని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేయడం, సంక్షేమ కార్యక్రమాల ద్వారా, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కొత్త చరిత్ర సృష్టించారని, ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మించిన తనయుడని అనిపించుకున్నారని పేర్కొన్నారు. తండ్రి కంటే కొడుకు పాలన ప్రజలకు రెట్టింపు ధైర్యాన్ని ఇచ్చిందని కొనియాడారు. అవినీతి, లంచగొండితనం లేని ఆదర్శ పాలనను అందిస్తూ, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తున్నారన్నారు. పేదల ఆకలితో రాజకీయాలు చేయబోమని, అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నామన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని, రాజులపేట వరకు రోడ్డు, ఎస్‌సి కాలనీలో సిసి రోడ్లను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఒక్క పల్లె గండ్రేడు గ్రామంలోనే గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ.8.5 కోట్లను అందజేశామని చెప్పారు. గ్రామానికి సాగునీరు అందించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. గతానికీ, ఇప్పటి ప్రభుత్వానికి తేడా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహనరెడ్డి రాష్ట్రానికి ఆశాదీపమని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు.



శుక్రవారం గండ్రేడు గ్రామం వద్ద సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులు

అర్హులందరికీ పథకాలు అందిస్తున్నా మని చెప్పారు. చేయూత, ఆశరా, అమ్మఒడి, విద్యాకా నుక, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను వివరించారు. విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మిస్తున్నారని, దీనివల్ల ఆధునిక వైద్య సేవలు జిల్లాలోనే అందుబాటులోకి వస్తాయని చెప్పారు. త్వరలో భోగాపురం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. ఒకవైపు సంక్షేమంతోపాటు, మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామంలో నాలుగు విద్యుత్ స్థంభాలు, త్రాగు నీటి బోరు నిర్మాణానికి ఎంపీ నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్‌పి సిఇఒ ఎం. అశోక్‌కుమార్, డిఎల్‌డిఒ లక్ష్మణరావు, ఆర్‌డిఒ ఎం.వి. సూర్యకళ, కె.వి. సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదు

### మాజీ మంత్రి డి.ఎల్. రవీంద్రారెడ్డి



**ఖాజీపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బల హీన వర్గా ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అం బేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఖా జీపేట మండల కేంద్రమైన స్థానిక అంబేద్కర సర్కిల్ నందుగల అంబేద్కర్ విగ్రహా నికి డి.ఎల్. రవీంద్రారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత రాజ్యాంగం నడవలే దని భారతి రాజ్యాంగం నడుస్తున్నదని గతంలో ప్రశాంత్ కిషోర్ సలహాతో కోడి కత్తి కేసు, వివేకానందరెడ్డి మర్డర్ కేసులతో ప్రజల్లో సానుభూమి సంపాదించుకొని జగన్ ముఖ్యమంత్రి పదవి పొందారని ఇప్పుడు మరలా ప్రశాంత్ కిషోర్ సలహా మేరకు వై.ఎస్. కుటుంబంలోని తన తల్లిని చెల్లిలని కూడా అధికారం కోసం చంపడానికి వెనుకాడడని డి.ఎల్ అన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమా ధానంగా మైదుకూరులో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదన్నారు. తెలుగుదేశం కాని ఇటు జనసేనగాని గెలిచే వారికే టికెట్లు ఇవ్వాలని డి.ఎల్. అన్నారు. కార్యక్రమంలో డిటి మురళీ మోహన్ రెడ్డి, న్యాయవాది పి.వి.నారా యణ రెడ్డి, డి.ఎల్.అనుచరులు పాల్గొన్నారు.

వార్త


ప్రతీకార చర్యతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మండుతూనే ఉంటాయి.

-ఫ్రాన్సిస్ బేకన్

# విద్యార్థుల జీవితాలతో వ్యాపారాలొద్దు!

గంటె బరువైతే వంట బాగావస్తుందా? మోత బరువుతప్ప. అందరికి నాణ్యమైన విద్యాబోధన సౌకర్యం కల్పించేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. వివిధ పథకాల పేరుతో దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లు గుమ్మరించారు. కానీ ప్రకటనలు ఇచ్చే విషయంలో పథకాలు ప్రవేశపెట్టే దాంట్లో ఉన్న ఉత్సాహం ఆచరణలో కన్పించడంలేదు. ప్రధానంగా మితిమీరిన నిర్లక్ష్యం, అంతకుమించిన అవినీతి వల్లనే ఆశించిన ఫలితాలు రావడం లేదు. అసలు విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. దీనికితోడు ఇతర రంగాల్లాగానే కొందరు రాజకీయ నాయకులు ఈ విద్యావ్యాపారంలో ప్రవేశించడంతో పరిస్థితి అదుపుతప్పింది. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇలాగానే ఉంది. ఎంతో మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతటి మానసిక ఒత్తిడికి గురవుతున్నారో వర్ణించలేం. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ కోర్సు ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలక దశ అదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువు చెప్పించేందుకు తలతాకట్టు పెట్టి లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లుఒళ్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడి చదువుతున్నారు. శక్తికి మించిన శ్రమ చేస్తున్నారు. ఈచదువుల కోసమే ఆరోగ్యాన్ని కూడా పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఈ పోటీలో కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా, ఇంటర్ విద్య బోధనను పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారుల నిర్వాకంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకురెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు రకరకాల విన్యాసాలతో నమ్మించి, కోట్లాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరికొన్ని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమో మరే కారణమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తున్నారనే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. పాలకుల చేతకానితనాన్ని చాటుతూ ఇంటర్మీడియేట్ స్థాయిలోనే విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిలుతున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా దాదాపు ఇరవైవేల కోట్లకుపైగా చేరుకున్నట్లు అంచనా. ఈనాడు అన్ని వ్యాపారాల్లో కల్లా విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్ని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ప్రభుత్వ ఆదేశాలు తమని ఏమీచేయలేవనే ధీమా కొందరు ప్రైవేట్ యాజమాన్యాలకు పెరిగిపోయింది. నిర్దిష్టమైన ఫీజులు వసూలు చేయాలనే ప్రభుత్వ ఉత్తర్వులను అధికశాతం యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు, సైన్సు ల్యాబ్‌లు, లైబ్రరీలు మరుగుదొడ్లు, సరిపడ వెలుతురు, గాలివుండేలా నిబంధనలను రూపొందించి, వీటిని పాటించేవారికే అనుతులు ఇవ్వాలని చట్టం స్పష్టంగా చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఆటస్థలాలు సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం కూడా లేని కళాశాలలు ఎన్నోఉన్నాయి. అసలు అనుమతిలేకుండా నడుస్తున్న కాలేజీలు కూడా ఉన్నాయంటే అధికారయంత్రాంగం ఏమేరకు సమర్థవంతంగా పర్యవేక్షణ చేస్తున్నదో అర్థమవుతున్నది. చివరి నిమిషంలో ఆ విద్యార్థులను మరో గుర్తింపు కలిగిన కాలేజీ పేరుపై పరీక్షలు రాసేందుకు అనుమతిస్తున్నారు. వీటిని నిరోధించడానికి నెలనెలా వేలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతభత్యాల రూపేణ తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఎందుకు చేతులుకట్టుకొని కూర్చుంటున్నారో అర్థం కాకపోవడానికి అదేమి బ్రహ్మరహస్యంకాదు. ఇక పరీక్షల నిర్వహణలో లోపాల గూర్చి ఎంత తక్కువగా చర్చించితే అంత మంచిదేమో. ఎంసెట్ పరీక్షాపత్రాలు ఇన్నేళ్లుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అర్థం చేసుకోవచ్చు. చాలావిషయాలు బయటకు పొక్కనివ్వడం లేదు. ఒకవేళ తెలుసుకున్నా ఆధారాలు దొరకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా పక్కమనిషికి కూడా అనుమానం రాకుండా రహస్యంగా పనిచేసి పెట్టడంలో కొందరు అధికారులు ఆరితేరిపోయారు. కాలేజీలను విద్యార్థులతోసహా అమ్మకాలకు పెడుతున్నారంటే పరిస్థితి ఏస్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. అందరూ ఇలా చేస్తున్నారని చెప్పడం లేదు. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు ఉన్నారు. ఇలాంటి వారు తగ్గిపోతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చే వారిని విమర్శించేకంటే నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్మును జీతాల రూపేణ తీసుకుంటున్న అధికార గణాన్ని తప్పుపట్టాలి.

ఒర నుంచి తీసిన కత్తివంటి శత్రువు కంటే, మంచిగా ఉంటూ హానిచేసే బంధువు ప్రమాదకారి.



తిరుక్కురళ్

ప్రార్థన ఏమాత్రం వ్యర్థం కాదు. కాని అది ఎప్పుడెలాంటి ఫలితాన్నిస్తుందో మనకు అర్థంకాదు.



గాంధీజీ

## ప్రజావాక్కు

### చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి

తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు వరకు వేడి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, హైదరాబాద్ మహానగరంలో చాలా చోట్ల బస్టాండ్‌ల వద్ద నిలువ నీడలేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చంటిపిల్లల తల్లులు, వృద్ధులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే సమయాల్లో ఇదికన్పిస్తుంది. జిహెచ్‌ఎంసిలో గతంలో ఉన్న బస్షెల్టర్లను తొలగించారు. వాటి స్థానంలో కొత్తవి నిర్మించలేదు. వేసవి తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనంకలిగేలా చలువపందిర్లు ఏర్పాటుచేయాలి. అదేవిధంగా చలివేంద్రాలుఅందుబాటులో ఉండేలా ఆర్టీసీచర్యలు చేపట్టాలి. తద్వారా జనం, ప్రయాణికులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించవచ్చు. చలివేంద్రాలతో దాహార్తి తీర్చవచ్చు. ప్రయాణికుల సంక్షేమానికి ఆర్టీసీ ఇలా చేస్తే బాగుంటుంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### అసత్య ప్రచారం అనర్థదాయకం!

ముఖ్యమంత్రి ఇటీవల కాలంలో తనకు ఇల్లు, వాకిలి లేదని, ఆస్తిపాస్తులు లేవని, మీడియా సంస్థలు కూడా లేవని అధికార వేదికలపై నుంచి ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ రోజు దినపత్రికల్లో ఆయన దేశంలోనే అత్యంత ధనిక సిఎం అని ఎన్నికలసంఘంవారి వద్దనుంచి సేకరించిన వివరాలు ప్రచురించాయి. ముఖ్యమంత్రిస్థాయిలోఉన్నవారు ఇలా నిస్సిగ్గుగా ప్రజలకు అబద్దాలుచెప్పడం ప్రజలను నమ్మించవచ్చునన్న ధీమాగా భావించాలి. ఇప్పుడు వాస్తవాలు తెలిసాయి. కనుక ప్రజలు నిజాయితీ లేని వారికి తగు సమయంలో గుణపాఠం చెప్పాలి.

-జి.భారతీదేవి, ఏలూరు జిల్లా

### ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ప్రతిపక్ష పార్టీఎన్నికల్లో గెలుపొందితే ఓర్వలేరు. మంచి పేరుతెచ్చుకుంటూ రాజకీయంగా ఎదుగుతున్నవారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతారు. వారిని నానా రకాలుగా వేధించి అరెస్టు చేయిస్తారు. తమ నేతను చిన్నమాట అన్నాఇలానే చేస్తారు. ఆయనపై వ్యతిరేక వార్తలను ప్రసారం చేసే ఛానల్స్‌ని వార్తా సంస్థలని మూయించేస్తారు. ఇలాచేయడం సమంజసమేనా? ప్రజాస్వామ్యవాదులు ఇలా చేస్తారా? రాజకీయాలలో విమర్శలు, ప్రతివిమర్శలు, గెలుపోటములు, సహజమని బిజెపి పాలకులకు తెలియదా? ఎమర్జెన్సీ అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసారని విరుచుకుపడే నేటి నాయకులు ఇప్పుడు చేస్తున్నదేమిటి?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### డిప్యూటీ ముఖ్యమంత్రా లేక డిప్యూటీ మంత్రా?

కళత్తూరు నారాయణస్వామి మన రాష్ట్రానికి ఒకడిప్యూటీ (ఉప) ముఖ్యమంత్రి. సామాజిక న్యాయంలో భాగంగాదళిత సామాజిక వర్గానికి చెందిన వారికి ఆ పదవి దక్కింది. అయితే గత ఎన్నికల సందర్భంలో ఓట్ల కోసం ఒక గ్రామానికి రోడ్డు వేయిస్తానని వాగ్దానం చేశారు. నాలుగు సంవత్సరాలు గడిచినారోడ్డు వేయించలేకపోయారు. మరల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ గ్రామానికి వెళ్లగా, గ్రామస్తులు రోడ్డు గురించి మొరపెట్టుకుంటే ముఖ్యమంత్రి, అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా రోడ్డు వేయించలేకపోయానని నీళ్లు నమిలారు! ఈ పరిణామాలను విశ్లేషిస్తే పెత్తందార్లు ఎవరు? సామాజిక న్యాయం అర్థం ఏమిటి? వాగ్దానం అమలు కాకపోయినా ఆ గ్రామంలో ఇళ్లకు స్టిక్కర్లు వేస్తారా? ఇది ప్రజారంజక పాలనా లేక పెత్తందార్ల రాజ్యమా?

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

ప్రజాస్వామ్యంలో నూటికి నూరు ఎవరికీ రావు అని ప్రభుత్వ సలహాదారు సజ్జలగారు సెలవిచ్చారు. ముఖ్యమంత్రి గారు మాత్రం 175కు175 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం అని ప్రభుత్వ వేదికలమీదనుంచే సవాల్ విసురుతున్నారు. ముఖ్యమంత్రిగారి మాటలు విశ్వాసంలోకి తీసుకున్నా, వాస్తవ పరిస్థితులను పరిశీలించినామనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అన్న సందేహం కలుగుతుంది. సలహాదారులు పాలకులకు సమస్యలు సృష్టించకూడదు. సజ్జలగారు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే ముఖ్యమంత్రి గారు మరింత ధైర్యంగా ముందుకు పోగలరు.

-జి.రామకృష్ణా, ఏలూరు, ఏలూరు జిల్లా

### ప్రపంచ శాంతి కావాలి

ఇటీవల కాలంలో ప్రపంచంలో అగ్రరాజ్యాలు కాకుండా చిన్నదేశాలుకూడా అణ్వాయుధాలు తయారు చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరకొరియా, పాకిస్థాన్ లాంటి దేశాల దగ్గర అణ్వాయుధాలు ఉన్నాయి. ఇందువలన ప్రపంచానికి పెను ప్రమాదం ఏర్పడుతుంది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ మంచివ్యక్తికాదు. ఎప్పుడుఅమెరికాతో కయ్యానికిసై అంటాడు. పాకిస్థాన్ తీవ్రవాదదేశం. అణ్వాయుధాలు తీవ్రవాదుల చేతులో పడితే పెనుప్రమాదం. ముఖ్యంగా భారత్‌కు పెను ముప్పు. రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం ఇంకా కొనసాగిస్తుంది. ఈ విషయాలు గమనిస్తే ప్రపంచ శాంతికి విఘాతం కలిగే అవకాశంఉంది. కావున అగ్రరాజ్యాలు సహనం పాటించాలి. ప్రపంచశాంతి విషయంలో భారత్ చొరవ చూపాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపం!

*దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనేభావంతో పక్కపార్టీలవైపు చూస్తున్నారు. ఇతరపార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలకబాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలాసున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరంకాదు.*

**దామెర్ల సాయిబాబ**

కష్టకాలంలో కలిసి ఉండడం, కలిసి ఉంచడం అందరివల్ల అయ్యేపనికాదు. చెరువులోకి నీరు చేరినప్పుడు కప్పలు చేరుకుంటున్నట్లే అధికారం కలిగిన నాడు వందిమాగధులు చకచక చేరు కుంటారు. నీరుపోగానే కప్పలు ఎలా వెళ్లిపోతాయో వీరు కూడా అలానే అదృశ్యం కావడం సహజం. అలాగే అధికారం పరిస్థితి అందుకు భిన్నంగా ఉండదు. ఒకసారి అధికారహోదాను అనుభవించి ఆ తర్వాత పదవి లేకుండా సాధారణ వ్యక్తులుగా జీవనం సాగించడం అందరు అంత సులభంగా జీర్ణించుకోలేరు. అందుకే 'అధికారమంతమందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్...' అన్నారు పెద్దలు. రాజకీయాల్లో పదవులు లేనివారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో, వారు అంతకుముందు పదవుల్లో ఉన్నప్పుడు ఎలా ఒకవెలుగు వెలిగారో బేరీజు వేసుకుంటే ఆశ్చర్యం కలగకతప్పదు. అధికారం లేనప్పుడు అందరిని ఐక్యంగా గీటుదాటకుండా ఉంచడమనేది ఎంతో కష్టతరమైన పని. అందులోనూ పార్టీ రాజకీయ పరిస్థితి ఆశాజనకంగా లేనప్పుడు కనుచూపు మేరలో మెరుగుపడే అవకాశాలు కన్పించనప్పుడు కప్పదాట్లు ఆపడం సామాన్య విషయం కాదు. సిద్ధాంతాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, జవాబుదారీతనం మృగ్యమైపోతున్న ఈ దుర దృష్టకర రోజుల్లో పార్టీలోని సభ్యులను, శ్రేణులను కట్టడి చేయ డం సాధ్యమయ్యే పనికాదని చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నదేమో ననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో అవమానకర ఘోరపరాజయం తర్వాత కూడా ఇప్పటికీ ఆ పార్టీ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడలేదని చెప్పొచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులమని చెప్పుకునే పెద్దలను ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మూలన కూర్చోబెట్టారు. ఈ పార్టీలో ఉంటే భవిష్యత్ లేదని అధికశాతం నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు. అయితే తెలంగాణలో పరిస్థితి వేరు. గత ఎన్నికల్లో వ్యూహాత్మకమైన పొరపాట్లు, తప్పులతో పరా జయంపాలైన తర్వాత కూడా పార్టీ నేతల్లో కనువిప్పుకలగక పోవడం దురదృష్టకరం. వాస్తవంగా ఓటమి అనేది భవిష్యత్‌లో సాధించే విజయానికి నిచ్చెనలాగా ఉపయోగపడాలి. చేసిన పొరపాట్లను, తప్పు ఒప్పులను సమీక్షించుకొని, ఆత్మపరిశీలన చేసుకొని సరిదిద్దుకొని ముందుకు అడుగువేస్తే ఆ ఓటమి మళ్లీ ఎదిగేందుకు మెట్టులాగా ఉపయోగ పడుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి కన్పించడం లేదు. అయితే ఒకమాట నిజం కావొచ్చు. కాలం ఎవరికీ ఒకేవిధంగా ఉండదు. కాలం కలిసివచ్చినప్పుడు పరిస్థితులు వాటంతట అవే ఎంత అనుకూలంగా తోసుకు వస్తాయో కలిసిరానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్ప అన్నట్లుగా ఆనందోత్సవాలతో విర్రవీగడం, కలిసిరాన ప్పుడు పరనిందలతో నిర్వేదంతో మునిగితేలడం మానవ నైజం. ఈ జయాపజయాలకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది కాదనలేని వాస్తవం. కాలం కలిసిరానప్పుడు అన్ని తప్పటడుగులే పడతాయని వేదాం తుల వాదన. ఏదిఏమైనా కలిసివచ్చినకాలంలో అవకాశాలు ఉపయోగించుకొని గర్వంతో విర్రవీగకుండా మంచి కార్యక్రమాలతో ప్రజలకు, పార్టీకి సేవలు అందించిన నేతలకు చిరకాలం ప్రజల హృదయాల్లో చోటు దక్కుతుంది. అదే అధికార గర్వంతో కన్నుమిన్ను కానక ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా భోంచేసి లక్ష్మీపుత్రులైతే అప్పటికప్పుడు తాత్కాలికంగా సంతృప్తి చెందినా ఆతర్వాత వాటి పరిణామాలు, ప్రభావాలు ఆ నేతలు, పార్టీలపైన, పడకతప్పదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. పరాజయా లకు గల కారణాలు, కారకులను లోతుగా అధ్యయనం చేసి ఆత్మ పరిశీలన చేసుకొని ఓటమికి జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని భవిష్యత్‌లో విజయానికి ఒక మెట్టుగా ఉపయోగించుకోవాల్సిన పెద్దలు ఆ వైపు అడుగులు వేయడం లేదు. సమీక్షలు, సమావేశాలకు కొరత లేదు. అయితే క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను తెలుసుకోవడంలో హస్తినపెద్దలు విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ముఠాలు, గ్రూపులు, అంతర్గత విభేదాలు, ఒకటేమిటి ఎన్ని అవలక్షణాలు ఉండాలో అన్నీ పార్టీని కోలుకోలేకుండా చేస్తు

**ఒక్క మాట**

న్నాయి. క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపంగా పరిణమిస్తున్నది. గత ఎన్నికల్లో కూడా ఈ అంతర్గత కుమ్ములాటల ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్నో స్థానాల్లో ఓటమి పాలైంది. ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. ఇలాంటి ఎన్నో వ్యూహాత్మకమైన పొరపాట్లు జరిగాయి. ప్రతిచిన్న విషయానికి ఢిల్లీ ప్రదక్షిణలు తప్పలేదు. ఎంతటి తీవ్ర విషయాన్ని అయినా ఎన్ని రోజులైనా నాంచ్చి నాంచ్చి ఎదురుచూసి, ఎదురుచూసి కళ్లుకాయలు కాచేలా చేయడంలో కాంగ్రెస్ అధిష్టానవర్గం పెద్దలకు మించినవారు లేరని చెప్పొచ్చు. కాలమే కొన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందన్న మాట వాస్తవమే కావొచ్చు. తొందరపాటు పనికిరాదనేది నిజమే కావొచ్చు. కానీ ఆలస్యంతో అమృతంకూడా విషమవుతుందనే సూక్తిని కాంగ్రెస్ పెద్దలు విస్మరిస్తున్నారేమో. గతంలో ఎన్నో అనుభవాలు చవిచూసిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఈ జాడ్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. హైకమాండ్ నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించే సాహస చేయలేకపోయినా పక్కచూపులు చూడడమేకాదు ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారీగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నవారు కూడా లేకపోలేరు. ఇక తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంచివక్త. వ్యూహాత్మకంగా వ్యవహరించగలుగుతున్నారు. తన ఉపన్యాసాలతో ముఖ్యంగా యువతను ఆకర్షించగలుగుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే టక్కుటమార గజకర్ణ, గోకర్ణ విద్యల్లో ఆరితేరినవారు. అయితే పార్టీలోని అన్నివర్గాలను, ముఠాలను సమైక్యంగా ముందుకు నడిపించలేకపోతున్నారు. తాను నడవడం కాదు పార్టీని ముందుకు నడపాలనే విషయాన్ని అంతగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. దీనికితోడు రాష్ట్ర పరిస్థితి పట్ల అవగాహనలేని వారు పార్టీ భవిష్యత్ గురించి పట్టించుకోని కొందరు నాయకులు హస్తిన చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అధిష్టానపెద్దల చెవుల్లో ఇల్లు కట్టుకొని లేనిపోని మాటలు చెప్తుండడం, ఇందుకు ఆ పెద్దలు కూడా సహకరిస్తుండడంతో పార్టీకి ఈ పరిస్థితి దాపురిస్తుందనేది కాంగ్రెస్ వాదుల ఆవేదన. దీనికితోడు పురుషుల్లో పుణ్యపురుషులువేరయా అన్నట్లు నాయకులు అనేక రకాలు బయలుదేరారు. మేధా సంపత్తితో తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులయ్యేవారు కొందరు అయితే, కుల, ధన బలంతో నాయకత్వం సంపాదించుకునేవారు మరికొందరు. ఈ తరగతులు కాగా గత ఒకటి, రెండు దశాబ్దాలుగా కొత్తరకం బయలుదేరింది. ప్రజల ముక్కుముఖం తెలియని వారు వెలుగులోకి రావడమేకాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు. నాయకులుగా చెలామణి అవుతున్నారు. అందుకు వారిని తప్పుపట్టి ప్రయోజనం లేదు. వారి గత చరిత్ర ఏమిటో, వారి స్థాయి ఏమిటో, వారిపట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం ఏమిటో తెలియకుండా, తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో పార్టీ పదవి కట్టబెట్టి పంపే అధిష్టానం అనాలోచిత చర్యను తప్పుపట్టాలి. కాంగ్రెస్ పార్టీపట్ల విశ్వాసం, విధేయత, చిత్తశుద్ధి ఉన్న కార్యకర్తలు తగ్గిపోతున్నారు. క్రమశిక్షణ అనేది మరిచిపోయి ఎంతోకాలమైంది. కష్టం కలిగినప్పుడు వెళ్లవచ్చు. ఇష్టం ఉన్నప్పుడు రావొచ్చు అన్నట్లు తయారైంది. పార్టీని మార్చడం చొక్కాలు మార్చేంతగా సులభతరమైంది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై గెలిచిన డజను మంది పార్టీ మార్చేశారు. ఇలాంటి మూకుమ్మడి కప్పదాట్లు ప్రజల్లో కూడా పార్టీపట్ల విశ్వాసం తగ్గిపోతున్నది. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించినా, వారు పార్టీ మారిపోతారు కనుక మనమే ప్రత్యర్థి పార్టీకే ఓట్లు వేస్తే సరిపోతుందనే నమ్మకం ప్రజల్లో రానురాను పెరుగుతున్నది. ఇక యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తామంటే తమ కుటుంబ సభ్యులను తీసుకొచ్చి ముందుపెడుతున్నారు. దీంతో దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనే భావంతో పక్కపార్టీల వైపు చూస్తున్నారు. ఇతర పార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలక బాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలా సున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరం కాదు. ●

# ఉక్కు సంకల్పంలో 'యూటర్న్' వెనుక!

**వరిగొండ కాశీ విశ్వేశ్వరరావు**

ఎత్తుగడ ఎవరిదైనా విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అంశంపై కేంద్రం వెనుకడుగు వేసినట్లే కనపడుతోంది. ప్రత్యేకించి ఎవరూ ఏ ప్రయత్నమూ చేయకుండానే కేంద్రం వెనుకడుగు వేసిందా? లేక తెరవెనుక నేతల మధ్య ఏదైనా ఒప్పందాల మధ్య ఈ నిర్ణయం జరిగిందా అన్న విషయం మరికొన్ని రోజులు గడిస్తేనే కానీ తెలియదు. ఒకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఉక్కు కర్మాగారాన్ని వేలం బిడ్‌లో పాల్గొని తెలంగాణ ప్రభుత్వమే తీసుకుంటుందని సవాల్ విసిరారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నోరు విప్పింది లేదు. ఇటీవల కాలంలో జగన్ ప్రధాని మోడీతో చాలాసార్లు ఆఘమేఘాల మీద రాజధానికి వెళ్లి కలిసివచ్చారు. ఈ నేపథ్యంలో వారి మధ్య సయోధ్య గురించి ఎన్నో కథనాలు వెలువడ్డాయి. బిజెపి, వైఎస్సార్సీపీ రాజకీయంగా కలిసిపోయినట్లేనని, అందుకు ప్రతిగా కర్ణాటక ఎన్నికలలో కొన్ని నియోజకవర్గాల గెలుపు బాధ్యత, ఖర్చు జగన్ మోయనున్నారని ఆ కథనాల సారాంశం. ఈ ఒప్పందంలో భాగంగానే విశాఖ ఉక్కు విషయంలో జగంది పై చేయి అయిందా, లేక కెసిఆర్ ప్రతిపాదన తర్వాత కేంద్రం తోక ముడిచిందా అన్న విషయం తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికైతే కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించిన సమాచారం మేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ముందుకు వెళ్లడంలేదన్న విషయం అవగతమవుతుంది. బిడ్ వేస్తామని తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సందర్శనకు సింగరేణి ప్రతినిధుల బృందం వెళ్లడం ఆఘమేఘాల మీద జరిగిపోయింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ఉద్దేశ్యంతోఉన్నట్లు కేంద్రం



ఏనాడో ప్రకటించింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు ఏవీ చేపట్టలేదు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాలు మాత్రం ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ కేంద్రం తన వైఖరిని మార్చుకునేందుకు ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాన్ని ఒప్పించలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇంత జరుగుతున్నా, ప్రజలోంచి ఆందోళన వచ్చినప్పటికీ రాష్ట్రప్రభుత్వ అధికారులు కానీ, పెద్దలు కానీ కేంద్రప్రభుత్వ నిర్ణయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కేంద్రప్రభుత్వ పెద్దలకు ఆగ్రహం తెప్పించకూడదనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కిక్కురుమనకుండా ఊరుకుందని ప్రజలు నిర్ణయించుకున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇటీవల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం మూలధన సేకరణకోసం కేంద్రం బిడ్‌లను ఆహ్వానించింది. కేవలం అదానీకి సకల సౌకర్యాలతో విశాఖఉక్కు ఫ్యాక్టరీని కట్టబెట్టాలని ఉద్దేశంతో ప్రధాని మోడీ ఉన్నారని ఆరోపిస్తూ కెసిఆర్ విశాఖ ఉక్కును తామే దక్కించుకుంటామని ప్రకటించారు. ఇటీవలే కెసిఆర్ తన పార్టీని భారత దేశానికి చెందిన పార్టీగా మార్చి తెరాస అన్నపేరును భారాసగా అన్నీ రాష్ట్రాలకు పార్టీని వ్యాపింపచేసే పనిలోపడ్డారు. ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కెసిఆర్ ప్రకటనకు కంగుతిన్నందునే కేంద్రం మాట మార్చిందని ఈ యూటర్న్ చెబుతోంది. అయితే కేంద్రంనిర్ణయం వెనుక ఎవరు ఉన్నారు? కేంద్ర యూటర్న్ నిర్ణయం ఎవరి ప్రతిభాపాటవాలు ఖాతాలో వేసుకుంటారో నాలుగు రోజులు ఆగితే కానీ తెలియదు. ఇప్పటికైతే కథ సుఖాంతమే కానీ ఎన్నికలయ్యాక మరి ఎన్ని యూటర్న్‌లు ఉంటాయన్నదీ ఎవరూ చెప్పలేం. ప్రస్తుతానికైతే కెసిఆర్ రంగంలోకి దిగబట్టే ఎట్టకేలకు కేంద్రం దిగివచ్చిందన్న భావన ఆంధ్రా ప్రజల్లో నాటుకుంది. ●

**(రచయిత: అనుభవ పాత్రికేయులు)**

# ధరల భారాన్ని తగ్గించలేరా?

**మోటె చిరంజీవి**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అన్ని రకాల ధరలు పెరిగిపోతున్నాయి. ఎండలు పెరిగినట్టే ధరలు కూడా పెరిగిపోతుండడంతో సామాన్యుల బాధలు చెప్పలేని పరిస్థితి. సంపాదన అంతంత మాత్రమే ఉండడం ధరలు పెరిగిపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అనే చందంగా ఉంది. మధ్యతరగతి బతుకుల జీవితాలు. రెక్కలు ముక్కలు చేసుకొని కుటుంబానికి మూడు పూటలా భోజనం పెట్టే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు మళ్లీ కరోనా కేసులు బయటపడుతున్నాయి. కేసులు బాగా పెరిగితే మళ్లీ లాక్‌డౌన్ తప్పదు. దేశంలో ధరల మోత మోగుతుంది. పాల నుంచి వంట గ్యాస్ వరకు, పన్నుల నుంచి వైద్య ఖర్చుల వరకు అన్ని ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతూనే ఉంది. కడుపునిండా తినడానికి కూడా భయపడే రోజులు తెచ్చింది కేంద్ర ప్రభుత్వం. వంటింటి సరుకుల ధరలు భగ్గుమనిపించేలా చేసింది. గతంలో నెలవారి సరుకులు ఒకసారి తెచ్చుకుంటే ఇప్పుడు వారినికోసారి తెచ్చుకోవడమే అతి కష్టంగా ఉంది. జేబులో వెయ్యి రూపాయలు తీసుకొని వెళ్తే అరకొర సరుకులే వస్తున్నాయి. ఖర్చు లెక్కకు మించి అవుతుంది. చుట్టాలు వచ్చిన టీ ఇవ్వలేని దుస్థితి దాపురించింది. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు ఇంటిఅద్దెలు, విద్యుత్ ఛార్జీలు, సొంతిల్లు కలిగిన వారికి ఆస్తి పన్నులు, విద్యవైద్యంలో పెరిగిన ఖర్చులు, కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర ధరలతో అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కూరగాయధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఐదుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటికి రోజుకు కేవలం కూరగాయలకే వందకుపైగా ఖర్చు అవుతుంది. వీటితో పాటు వంటనూనె లీటరుకు రూ.170 నుంచి రూ.190కి పెరిగింది. మేలురకం బియ్యం కిలో 50నుంచి 60వరకు పెరిగింది. ఇవి ఇలావుంటే కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు ధరలు పెరిగాయి. కీలకమైన వంట గ్యాస్ ధరను భరించలేనంతగా మోడీ ప్రభుత్వం పెంచుకుంటూపోతుంది. ప్రస్తుతం ఒక గ్యాస్ రిఫిల్ సిలిండర్ ధర రూ.1,152 ఉంది. డెలివరీ ఖర్చు కలుపుకుంటే రూ.1200వరకు తీసుకుంటున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు కూడా రోజురోజుకు పెరుగుతూ జనానికి భారంగా మారుతున్నాయి. ఎన్నికలు ఉన్న సమయంలోనే పెట్రోల్,



డీజిల్‌ధరలు కేంద్రం కొంత తగ్గించి ఎన్నికలు అయిపోగానే ఆయా రాష్ట్రాల్లో దానికి రెట్టింపుగా పెంచుతూ ఉంది. దవాఖానాలోని మందులు కొనాలంటే కూడా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. షుగర్ బిపిలకు సంబంధించిన మందుల ధరలు ఇటీవల కాలంలో రెట్టింపు అయ్యాయి. యాంటీబయాటిక్స్ మందుల ధరలు కూడా పెరుగుతూ ఉన్నాయి. ఇక విద్యుత్ ఛార్జీలు ఎడాపెడా పెంచుతూ, కస్టమర్, ఫిక్స్డ్, ఓవర్‌లోడ్, ట్రూ అప్ ఛార్జీల పేరుతో రెండు నెలలకొకసారి ఏదో ఒక రూపంలో భారీగా వసూలు చేస్తున్నారు. దీంతో ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రభుత్వంలో పనిచేసే చిరుద్యోగుల జీవన ప్రమాణాలు కూడా ఇటీవల కాలంలో దారుణంగా తయారై కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సినటువంటి పరిస్థితి ఏర్పడడంతో అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. గత తొమ్మిదేళ్ల పాలనలో 60 శాతం నుంచి 75శాతం వరకు నిత్యావసర ధరలు పెరిగాయి. ఇంటి ఖర్చులు డబుల్ అయ్యాయి. పేద, మధ్యతరగతి మీదనే ఎక్కువ పడుతుంది. ఫలితంగా సగటు పౌరుడు రోజురోజుకు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నాడని కేంద్ర వాణిజ్య ,వ్యవహారాల శాఖ, కేంద్ర ఆర్థికశాఖ, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ, తదితర శాఖలు వెల్లడిస్తున్న గణాంకాలే తెలుపుతున్నాయి. దేశ జనాభాలో మధ్యతరగతి జనాభా 29శాతం, జాతీయ ఆదాయంలో వారిది 79 శాతం వాటా, దేశీయ వస్తు ఉత్పత్తుల వినియోగదారుల్లో 70 శాతం వారే ఉన్నారు. అంటే దేశ ప్రగతిలో వారి పాత్ర ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల ఫలితంగా ఇప్పుడు దేశంలోని మధ్యతరగతి కొనుగోలు శక్తి నానాటికీ దిగజారిపోతుంది. నలుగురి కుటుంబ సభ్యుల సగటు ఖర్చు ఈ తొమ్మిదేళ్లలో రెండింతలు అయింది. నిత్యవసర సరుకులు రవాణా ఖర్చులు, విద్య, వైద్యం అద్దె ఇలా అన్నీ కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సంవత్సరంలో ధరలను రెండు నుండి మూడుసార్లు పెంచుతూ వస్తుంది. కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్ కంపెనీలు ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలను మూడు నుంచి ఐదు శాతం పెంచాయి. అసలే వేసవికాలం. వేసవికాలంలో ఎండలు ఎలా మండుతాయో ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషన్ ధరలు కూడా అలాగే పెరుగుతున్నాయి. వీటి ధర ఇంతకు ముందు ధర కంటే పదిశాతం పెరగవచ్చని తెలుస్తుంది. ద్రవ్యోల్బణ ప్రభావం కూడా ఆటోరంగంపై కనిపిస్తుంది. ఆటో కంపెనీలు పలుమార్లు వాహనాల ధరలను పెంచాయి. చిన్నారుల పోషణకు అందించే ఉత్పత్తి ధరులు కూడా పెరిగిపోయాయి. గత రెండు ఏళ్లలో రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేటు పెంచడంతో రుణగ్రహీతలపై ఈఎంఐ భారం పెరిగింది. ఇలా అన్ని వర్గాల వారు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, కూలి చేసుకొని బతికే కార్మిక కర్షక వర్గాల ధరల పెరుగుదలతో బతుకుబరువై, భారమైపోతుందని చెప్తున్నారు. ●

# విసి రాజశేఖర్‌కు మాతృవియోగం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : వైస్ చాన్సలర్ పట్టేటి రాజశేఖర్ తల్లి పట్టేటి లూర్థమ్మ(80) అనారోగ్య కారణాల వల్ల తుదిశ్వాస విడిచారు.విజయవాడలోని ముత్యాలంపాడు టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు.లూర్థమ్మ మృతి వార్త వినగానే కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.విషయం తెలుసుకున్న బంధువులు, యూనివర్సిటీ అధికారులు వీసి రాజశేఖర్‌కు,ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వర్సిటీలో రెండు నిమిషాలు మౌనం పాటించి లూర్థమ్మకు నివాళులర్పించారు.తల్లి మృతితో ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.భాధాతప్త హృదయంతో కుటుంబ సభ్యులను ఓదార్చిన విసికి బంధువులు,యూనివర్సిటీ అధికారులు ఓదార్పునిచ్చి ధైర్యం చెప్పారు.రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి ప్రొఫెసర్ మేరుగ నాగార్జున లూర్థమ్మ పార్థవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అలాగే రాష్ట్ర ఆర్టీఐ సభ్యులు శామ్యూల్ జోనాథన్ విసి రాజశేఖర్,కుటుంబం సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# విజయవాడ వార్త





# అంబేద్కర్ సేవలు మరువలేనివి : సిపి

విజయవాడ క్రైం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త: బడుగు,బలహీన,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.శుక్రవారం ఆయన 132వ జయంతిని పురస్కరించుకొని సిపి తన కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన ఆర్థిక,రాజకీయ,సామాజిక సంస్కరణలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిటీ స్పెషల్ బ్రాంచి ఏడిసిపి సిహెచ్ లక్ష్మిపతి,సిసిఆర్‌బి ఏసిపి కె.వెంకటేశ్వరరావు,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.



# అంబేద్కర్ స్ఫూర్తిగా కాంగ్రెస్ కార్యకర్తలు తిరగబడతారు

## -ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : అంబేద్కర్ స్ఫూర్తిగా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వం పట్టించుకోని సమస్యలపై తిరుగుబాటు చేస్తారని ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు హెచ్చరించారు. శుక్రవారం ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలు అన్నింటిని నిర్వీర్యం చేస్తున్నాయని కక్ష సాధింపులకు దిగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ హయాంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడి వుంటే నరేంద్రమోడీ గుజరాత్‌కు ముఖ్యమంత్రి అయ్యేవారు కారని, ఇప్పుడు ప్రధానమంత్రి కూడా




అయ్యేవారు కాదని అన్నారు. పోలవరం, విశాఖ స్టీల్‌ప్లాంట్, రాజదాని అమరావతి, ఉద్యోగ నియామకాలు, రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంపై మోదీ కక్ష సాధింపులకు వ్యతిరేకంగా 24న జింఖానా గ్రౌండ్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని పోస్టర్ ఆవిష్కరిస్తూ మీడియాకు తెలిపారు. మార్గదర్శి చిట్‌ఫండ్ యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని, ఇది సరైన పద్దతి కాదని ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లామ్ తాంతియా కుమారి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, మీసాల రాజేశ్వరరావు, మేడా సురేషు, ఖుర్షీదా, భాగ్యలక్ష్మి, ఇమ్రాన్, జగన్‌మోహన్‌రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# 'బలహీన వర్గాల ఆశాకిరణం అంబేద్కర్'

ఎ కొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో మాల మహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, మాజీ సర్పంచ్ దాసరి సతీష్, భీమాల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల నిమ్న జాతుల



ఆశాజ్యోతి అని, వారు రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో నేడు భారతదేశంలో సంస్కృతి, సాంప్రదాయాలకు, భారతదేశ సమైక్యత, సమగ్రతకు ఎంతో సూర్తిదాయకమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కొచ్చెర్ల రాజు, బిసి నాయకుడు దుర్గా, చిమట రామకృష్ణ (రేజా), కొచ్చెర్ల ప్రకాష్, రాజారావు, ఎం.వెంకటేశ్వరరావు, దావీదు, సుందరరావు, సురేష్, బుడగ కాంతారావు, పుల్లారావు తదితరులు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి

ఎ కొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామ సర్పంచ్ కోలా శ్రీను ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.




ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెంబర్ ఆంగోతు జానకి, భూక్యా శ్రీను, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడు రవి, వేముల వెంకటేశ్వరరావు, జరబల కొండా, మీసాల ఏసు, గుగ్గులోతు నాగేంద్ర 1వార్డు మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చిరస్మరణీయం

## - ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి

అమరావతి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి: బడుగుల బలహీనవర్గాల అభ్యున్నతికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎనలేని సేవలు చేశారని ఎపి ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్



ఎంటర్‌ప్రైజ్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, కులవివక్షతపై అలుపెరుగని పోరాటం చేసి రాజ్యాంగాన్ని రాయటం మరువలేనిదన్నారు.. అనంతరం సిఇఒ ఎంకెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి ముందకు వెళ్లాలని సూచించారు.. దీనిలో భాగంగానే అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్టేట్ మిషన్ మేనేజర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపౌరుడు స్వేచ్ఛగా, సమానత్వంతో జీవించే రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

## - జయంతి సభలో గుంటూరు కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో ప్రతిపౌరుడు స్వేచ్ఛగా, సమానత్వంతో జీవించేందుకు అమూల్యమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 132వ జయంతి సభలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చంద్రగిరి ఏసురత్నం, మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ గోచిపాత శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరావు, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి,అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరారవు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి



వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, ఆనాటి సమాజంలోనే వివక్షతలను ఎదుర్కొని ఉన్నత చదువులు అభ్యసించి దేశానికి ఎనలేని సేవ చేసిన అబేద్కర్ యావత్తు ప్రపంచానికి ఆదర్శనీయులని తెలిపారు. అవరోధాలను అవకాశాలుగా మార్చుకొన్ని విచక్షణతో ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా సమాజంలో వివక్షతలు రూపుమాపటానికి , అన్నివర్గాల ప్రజలు దేశంలో హక్కులు , బాధ్యతలతో జీవించటానికి ఎంతోకష్టపడి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్‌కు మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మేయర్ కావటి మననోహర్ నాయుడు మాట్లాడుతూ, దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు , అణగారిన అన్నిరంగాల్లో అవకాశాలు, సమాజంలో సమానత్వం డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వనలే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను నూటికి నూరుశాతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. గుంటూరు సిటీలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, నగరపాలక సంస్థ పాలకవర్గం సహకారంతో అమరావతి రోడ్డులోని డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ విగ్రహం ఐలాండ్‌ను ఆధునీకరించటంతోపాటు ఆ సెంటర్‌కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్‌గా నామకరణం చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ గోచిపాత శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కట్టెపోగు బసవరావు, జెసి రాజకుమారి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, దళిత నాయకులు బుల్లా రవి, జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు ఈమని చంద్రశేఖర్, డిఎంసి మాజీ సభ్యురాలు ప్రశాంతి, డిఆర్‌సి డైరెక్టర్ సాంబశివరావు, డిఎంసి మాజీ సభ్యులు జొన్నలగడ్డ శ్రీకాంత్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బత్తుల వీరాస్వామి, రాష్ట్ర మాలదాసుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు శివదాసు, యానాది సంఘం రాష్ట్ర నాయకులు ఏసుబాబు, రాష్ట్ర మాలమహానాడు వ్యవస్థాకులు బత్తుల అనిల్‌బాబు, మాజీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లాం ప్రకాష్‌రావు, సంగారాభేరి సేవాలాల్ సమితి అధ్యక్షుడు రమావత్ కృష్ణానాయక్, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు గండి కోటేశ్వరరావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షడు గోళ్ల అరుణ్‌కుమార్, దళిత నాయకులు గుండెమెడ బాలస్వామి తదితరులు మాట్లాడారు. అడవి తక్కెళ్లపాడులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి మద్రాసు ఐఐటిలో ఇంజనీరింగ్ సీటు పొందిన పి.ఆదిత్యాను, హిమాలయ పర్వాతాలు అధిరోహించిన తిప్పబత్తిని చరణ్యాను, న్‌సిసిలో బెస్ట్ షూటర్ అవార్డు పొందిన కళ్యాణి ని జిల్లా కలెక్టర్ వేణగోపాల్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.. రెవెన్యూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలోలన విజేతలకు బహుమతులు అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల సహాయక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, రాష్ట్ర కుమ్మరి శాలిహాన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు, దళిత నాయకులు, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తారా?: దశరధరామిరెడ్డి

విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్ దశరధరామిరెడ్డి అధ్యక్షతన జెఎసి చైర్మన్ ఫణిరాజు సభాధ్యక్షులుగా నిర్వహించారు. అఖిల పక్షపార్టీ నాయకులు మరియు ప్రజాసంఘాలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎన్ దశరధరామిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను చదువుదామని, గొప్పతనం గురించి ఘనంగా శ్లాఘించారు. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు



పొడుస్తున్నారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించి రాజ్యాంగానికి రాజకీయపార్టీలు మసకపరుస్తున్నారు. ఆయన ఆశయాలను కాపాడాల్సిన బాధ్యద మనమీద ఉన్నదన్నారు. కార్యక్రమంలో బాలకోటయ్య, నరహరశెట్టి నరసింహారావు, మొండి జ్యోతి, మీసాల ఏడుకొండలు, ఐక్య కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు, జేతు రామమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘననివాళి

విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : డాక్టర్ బాబా సాహె బ్ అంబేద్క ర్‌కు 132వ జయంతి సందర్భంగా శుక్రవారం తుమ్మ లపల్లి కళాక్షేత్రం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేదర సురేష్ కుమార్, సమతా సైనిక్‌దళ్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ సంకె విశ్వనాధం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ క్రమంలో మేదర సురేష్ మాట్లాడుతూ మనువాదుల చెరలో చిక్కుకొని విల విల లాడుతున్న భారతావనికి విముక్తి కల్పించిన భారతదేశ పితామహుడు అంబేద్కర్‌కు అవమానించిన చోటే భారత రత్నకు ఎంపిక చేయబడ్డారన్నారు. కుల వ్యవస్థ ను చీల్చి చెండాడి కోటానుకోట్ల జీవితాల్లో వెలుగు నింపి, గుడికి బడికి రానివ్వని సమాజం నుండి ఆయన



పుట్టినరోజు ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకునే స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అని వివరిస్తూ విప్లవ జోహార్లు పలుకుతూ ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సభ్యులు, సమతా సైనిక్‌దళ్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరికలు

-రాష్ట్రంలో ఆరాచక వైసిపి పాలనతో ప్రజలు విరక్తి చెందారు



**బాపట్ల,ఏప్రియల్14,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ని ప్రజా వ్యతిరేక విధానాలు,ఆరాచక వైసిపి పాలనతో ప్రజలు పూర్తిగా విరక్తి చెందారని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండల పరిధిలోని ఈతేరు గ్రామానికి చెందిన సుమారు 15 కుటుంబాలు శు క్రవారం నరేంద్రవర్మ అద్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి నరేంద్రవర్మ పార్టీకండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ ఈతేరు గ్రామం దాసు నగర్ కు చెందిన వైసిపి నాయకులు బత్తుల,మధు,కట్ల సురేష్ అద్వర్యంలో సుమారు 15 కుటుంబాలు టిడిపిలోకి చేరారన్నారు. దళిత జాతి ముద్దు బిడ్డ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇంత మంది పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో రోజురోజుకు తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందన్నారు. మనమంతా కలిసి కట్టుగా పనిచేస్తే రాబోయే రోజుల్లో భారీ మెజార్టీతో మనం ఘన విజయం సాధించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో వైసిపి విధానాలు నచ్చక ,ఆరాచక పాలనతో ప్రజలంతా విరక్తి చెందారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే మరలా రాష్ట్రం గాడిన పడుతుందని అందరూ భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,గోలపల శ్రీనివాసరావు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అశా జ్యోతి అంబేద్కర్

--కెఎల్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు



**తాడేపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** చదువు ద్వారానే సమ సమాజ స్థాపన సాధ్యమని నమ్మిన దార్శనికుడు డాక్టర్ బీమ్‌రావ్ అంబేద్కర్ అని కెఎల్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు అన్నారు. శుక్రవారం వర్సిటీలోని సెంట్రల్ గ్రంధాలయ భవనం వద్ద నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిదిగా హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్సిటీలో బిఏ ఐఎఎస్ కళాశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కేంద్రీయ ఉర్దూ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ ఎస్.ఆర్.సుభాని, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ,ప్రొ డాక్టర్ ఎన్.వెంకటరామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.శేఖర్‌బాబు,ఎంహెచ్ఎండిన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు,విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి,డాక్టర్ సిహెచ్ హనుమంతరావు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు - కార్యక్రమం ప్రారంభం



**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మంగళగిరి 7వ సచివాలయం పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆప్కో ఛైర్మన్ వైఎస్ఆర్సీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ జగనన్న పాలనలో ప్రజలకు జరిగిన మంచిని తెలుసుకొని,వారి మనసులో మాటను నోట్ చేసుకొని వారి యొక్క పర్మిషన్‌తో వారి ఇంటికి ఫోన్ స్టిక్కర్ అంటించి 82960 82960కి మిస్డ్‌కాల్ ఇచ్చి జగనన్నకు మద్దతు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో కన్వీనర్ గంజి ఆనంద్,చింతకింది సాయి,సంగాబత్తు ని సాయి,ఉప్పుమహేష్,వార్డు వాలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## 100 మందికి చీరలు పంపిణీ

**అమృతలూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** రంజాన్ పండుగ నేపధ్యంలో మండల పరిధిలోని 100 మంది పేద మహిళలకు తెనాలికి చెందిన జాఫర్ సాదిక్ బాషా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. శుక్రవారం మండల కే ంద్రమైన అమృతలూరు ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ జనాబ్ ఖలీల్ మాట్లాడుతూ ముస్లింలలో పేదలకు 4 రకాల సేవా కార్యక్రమాలు తమ ట్రస్ట్ తరుపున చేస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరీమణులలో పేదరికానికి వివాహం కొరకు రూ.50వేలు విలువచేసే సామాగ్రి మండలంలోని 2 కుటుంబాలకు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు చదువునిమిత్తం సహాయం చేస్తున్నామన్నారు. పేదలైన ముస్లిం సోదరులు మృతిచెందిన నేపధ్యంలో వారి అంత్యక్రియలకు కూడా తమ ట్రస్ట్ తరపున సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులను మైనేని రత్నప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ రవూఫ్, అబ్బాస్, జిలాని, నఫీజ్, ఆర్ఎంపి బాష, రంజాన్, కరీముల్లా, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పదమే లక్ష్యంగా అన్నప్రసాద వితరణ

**తెనాలి, ఏప్రియల్ 14, ప్రభాత వార్త :** ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక బాధ్యతగా ప్రతి నెల రెండవ శుక్రవారం అన్నప్రసాద వితరణకు తగు ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మడి రమేష్ అన్నారు. స్థానిక శివాజీచౌక్‌లోని కాశీమాత ఆలయం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నప్రసాద వితరణ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మడి రమేష్ మాట్లాడుతూ కాశీమాత ఆలయ కమిటీ నిర్వహణలో అన్నప్రసాద సేవలకు తగు ప్రాధాన్యం కల్పించడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు సామాజిక సేవ కూడా చేయడం తమకు లభించిన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కాశీమాత అనుగ్రహంతో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలను కమిటీ ద్వారా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు నిరంజన్, మెడికల్ సుబ్బారావు, టి.రామకృష్ణ, సి.హెచ్.హనుమంతు, కందేపు సీతారామయ్య, సుంకర రాజాబాబు, నక్కా వెంకటేశ్వర్లు, అంకిరెడ్డి, వెంకట్రావు, వై.శివాజీ, అడపాల నాగేశ్వరరావు, ఎన్.గోపాలరావు పాల్గొన్నారు.

## ఉస్మానియా మసీదుకు ఎమ్మెల్యే శివకుమార్ వితరణ



**తెనాలి, ఏప్రియల్ 14, ప్రభాత వార్త :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని స్థానిక రామలింగేశ్వరపేట ఖాజానగర్‌లోగల ఉస్మానియా మసీదులో శుక్రవారం ఎమ్మెల్యే శివకుమార్ ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ పెద్దలు ఎమ్మెల్యే శివకుమార్ సాదర స్వాగతం పలికారు. 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ రంజాన్ కానుకగా ఉస్మానియా మసీదుకు రూ.25వేలను మద పెద్దలకు అందజేసి పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లేశ్వరారావుకు ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి, ఏప్రియల్ 14, ప్రభాత వార్త :** శకపురుషుడి శత జయంతి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెమ్మసాని థియేటర్‌లో మనుషులంతా ఒక్కటే చిత్రాన్ని ప్రదర్శించారు. దర్శకరత్న దాసరి నారాయణరావు దర్శకత్వంలో సరికొత్త పంధాలో రూపొందిన చిత్రంగా ఎంతో మందిని ప్రభావితం చేసిన మనుషులంతా ఒక్కటే చిత్రాన్ని వీక్షించేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విరామ సమయంలో ప్రముఖ పౌరాణిక, నాటక కళాకారుడు యర్రు మల్లేశ్వరరావును ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. కాటం రవికుమార్, జొన్నా శ్రీను, బి.శ్రీను, బలగొని జగదీష్, గిరి ఆంజనేయులు, వినుకొండ శ్రీరామమూర్తిలు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా పెమ్మసాని పోతురాజు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎస్.సాంబశివరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీనివాస్, యం.రాఘవరావు, దాసరి నరసయ్య పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త

వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా పి.రంజిత్‌భాషా



**బాపట్ల.ఏప్రియల్10,ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా పి.రంజిత్‌భాషా పదవీ బాధ్యతలు శుక్రవారం చెపట్టారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో మద్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఆయన బాధ్యతనలు స్వీకరించారు. కృష్ణాజిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బాద్యతలు చెపట్టారు.నూతనంగా బదిలీ పై వచ్చిన కలెక్టర్ పి.రంజిత్ భాషాను జిల్లారెవిన్యూ అధికిఆరి లక్ష్మిశివజ్యోతి,దా ్వమా పిడి శంకర్‌నాయక్,వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధక శాఖ జెడి హానుమంతరావు,మత్స్య శాఖ జెడి సురేష్,జిల్లా పంచాయితి అధికారిరమేష్,రెవిన్యూ డివిజన్ అధికారులు రవీంద్ర,సరోజిని,పార్ధసారధి,తహాశీల్దార్‌లు పూలమాలలతో అభినందించారు.

# బడుగు,బలహీన వర్గాల అశా జ్యోతి అంబేద్కర్

**బావట్ల.ఏప్రియల్14,ప్రభాతవార్త :** అనేక మతాలు,కులాలు,భాషలు గల భారత దేశం సుభిక్షంగా బిన్నత్వంలో ఏకత్వంగా ఉన్నారంటే భారత రాజా ్యంగ నిర్మాణ,ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే నన్నారు.భారత దేశం ఉన్నతం కాలం ఆయన పేరును మర్చిపోలేమన్నారు. భారత దేశానికి దారి చూపిన దర్శనికుడు రాజా ్యంగ నిర్మాత,ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ అని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి మహోత్సవాల సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో శుక్రవారం వైసిపి అద్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ద్విచక్రవాహన ర్యాలీ పట్టణంలోని చీల్‌రోడ్డు,తవ్వకాలువ,పాత బస్టాండ్,గడియార స్ధంబం మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహావద్ద కోనా రఘుపతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా రైల్వేస్టేషన్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అనుసరించవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అంతటి మహానుబావుడిని నిరంతరం స్మరించుకుంటూనే ఉండాలన్నారు. అతని ఆశయాలు,దోరణినీని తప్పక అమలు పర్చాలన్నారు.ప్రతి ఒక్కరికి కూడు,గూడు,గుడ్డ కల్పించాలన్నాదే ఆయన అశయమన్నారు.ఆయన సిద్ధాంతాలను పాటించాలన్నారు. పేద బ డుగు,బలహీన వర్గాల మద్య ఆర్థిక అసమానతలు తొలగించి అందరికి సమాన అవకాశాలు కల్పించాలని ఆయన అలోచించారన్నారు. అంబేద్కర్ ఈజం అంటే పేద వాడి పక్షాన నిలబటం,కులమతాలకు అతీతంగా నిలబడటంఅని అన్నారు. ఈ నాల్గు సంవత్సరాల పాలనలో నిజమైన అంబేద్కర్ వాది ఎవరైనా ఉన్నారంటే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమేనన్నారు. ఈ నాల్గు సంవత్సరాల కాలంలో ఎవరెన్ని ఎన్ని కుట్రలు పన్నినా,ఎన్ని మాటలు మాట్లాడినా పేద వాడి పక్షాన నిలబడిన సిఎం వైఎస్‌జగన్ అనిఅన్నారు. ఎసీ ్స,బీసీ,మైనార్టీలు నా సోదరులు అని చెప్పగల్గిన నాయకుడు జగన్ అని అన్నారు. అంబేద్కర్ అలోచనా విధానాలు కల్గిన ముఖ్యమ ంత్రి మనకుదోరకటం మన అదృష్టమన్నారు. ఆయన నడిచిన మార్గంలోనే మనమందరం నడుద్దామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,దగ్గుమల్లి జోసఫ్ కెనడి,పెరికల జోసఫ్, స్టాన్లీవిమల్ కుమార్,కాగిత సుధీర్‌బాబు,చింతర రాజశేఖర్,మాల్యాద్రి,జోగి రాజా,వడ్డిముక్కల డేవిడ్, గొర్రిముచ్చు పుష్పరాజ్యం, కార్యకర్తలు, యువత,తదితరులు పాల్గోన్నారు.



**తెదేపా ఆధ్వర్యంలో.....** అట్టడుగు వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దార్శికుడు భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. భారత రాజ్యాంగా అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో,పట్టణంలో టిడిపి అద్వర్యంలో శుక్రవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్ననరేంద్రవర్మ తోలుత పార్టీ కార్యలయంలోని ఎన్టీఆర్ విగ్రహానిఇక పూలమాలలు వేసి కార్యకర్తలు,నాయకులతో కలిసి ద్విచక్రవాహనం,కార్లర్యాలీతో జమ్ములపాలెం ఫ్లైవోవర్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి గజమాలను ప్రోక్లెయిన్ ద్వారా వేసి నివాళులు అర్పించారు. ర్యాలీగా రైల్వే స్టేషన్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల హక్కుల కోసంతనజీవితాన్ని అంకితం చేసిన దార్మనిక నాయకుడు,సంఘసంస్కర్త అంబేద్కర్ అని అన్నారు. సామాన్య ధళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ నాడు దేశంలో ఉన్న సామాజిక పరిస్థితులు మూలంగా వర్గ వివక్ష,సామాజిక బహిష్కరణ ఎదుర్కొని ఎన్నో కష్టాలు అనుభవించారన్నారు. చదువు ద్వారానే సమ సమాజస్థాపన సాధ్యమని నమ్మి దళితులకు విద్యను





అందించేందుకు వారికి రాజకీయ అవకాశాలు కల్పించడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్యము సిద్ధించిన తరువాత మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా న్యాయవ్యవస్థ నిర్మాణం లో కీకల పాత్ర పోషించారన్నారు.ఆయన ప్రవేశపెట్టిన ప్రగతిశీల చట్టం వలన మహిళలకు వారసత ్వం గా ఆస్తి హక్కును అందించారన్నారు. రాజ్యంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్ గా రాజ్యాంగ నిర్మాణంలో కీకలపాత్రపోషించి పౌరులందరికి సమానత్వం సామాజిక న్యాయం అందేలా చేసి కోట్లాది మందికి స్పూర్తి_గా నిలిచిన అదర్శప్రాయులు అంబేద్కర్ అని అన్నారు. ఆయనను స్పూర్తిగా తీసుకుని మనమందరం ఆయనఅడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పట్టణ,బాపట్ల,కర్లపాలెం,పిట్టలవానిపాలెం మండలాల నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన ఘనత అంబేద్కర్‌దే

- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భిన్న జాతులు, కులాలు, మతాల సమ్మేళనంగా ఉన్న భారతదేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఘనత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశం మొత్తం ఏకతాటిపైకి నడవడానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగమేనన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతజాతికి ప్రతినిధి అని, ఆయనను ఒక కులానికో, ఒక ప్రాంతానికో, వర్గానికో ప్రతినిధిగా చూడడం సబబు కాదన్నారు. ఆనాటి సాంఘిక దురాచారాలు, కట్టుబాట్లు అధిగమించి ముందుకు సాగిననేత అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని పిలుపు నిచ్చారు. ఎందరో మేధావులు, విశ్రాంత ఉద్యోగులు ముందుకొచ్చి పోరాడిన ఫలితంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం రూపకల్పన జరిగిందన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, ఎద్దు సోంబాబు, తోటకూర నరేష్, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, బుడ్డా బీరయ్య, వడ్రాణం రాంబాబు,తమనం రవి, పిన్నమనేని కోటేశ్వరరావు, షేక్ కరీముల్లా, నిమ్మకూరి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఐలాండ్ సెంటర్‌లో జరిగిన అంబేద్కర్ ఉత్సవాల కార్యక్రమానికి జై భీం సమూహం సభ్యుడు ఎద్దు రత్నరాజు అధ్యక్షతన జరిగాయి.

## అసమానతలు తొలగిచేందుకు కృషి చేసిన ఘనత అంబేద్కర్‌దే

- శాసనమండలి చీఫ్ విఫ్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** సమాజంలోని అసమానతలను తొలగించేందుకు అహర్నిశం కృషి చేసిన ఘనత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు దక్కుతుందని శాసనమండలి చీఫ్ విఫ్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. 23వ వార్డులో రూ.55లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును, అందులో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం డాక్టర్ కత్తి పద్మారావు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో డాక్టర్ ఉమ్మారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంబేద్కర్ సూచించిన మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం, ఆచరణీయమన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ 23వ వార్డులో పార్కు, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు డాక్టర్ కత్తి పద్మారావు చేసిన కృషి శ్లాఘనీయమన్నారు. ప్రపంచంలోకెల్లా అత్యంత విలువైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ మన దేశానికి అందించారన్నారు. మన దేశంలో అంబేద్కర్ సూచించిన విధానంలో పాలన సాగుతుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు మాట్లాడుతూ 23వ వార్డులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, అందులో ఒక పార్కు నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కలగాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. ఈ పార్కును ప్రారంభించి ఇలాగే వదిలేయకుండా పార్కు అభివృద్ధికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అనంతరం కత్తి పద్మారావు రచించిన అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను సభలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, నాయకులు దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ సైఫుల్లా, భవనం వంశీరెడ్డి, బొద్దులూరి రంగారావు, అక్కిదాసు జాషువా, గేరా కుమారి, మోపర్తి ప్రమీల, మిక్కిలి సత్య, అమిరినేని సాంబశివరావు, కుర్రా పాములు తదితరులున్నారు.

## ఐజి పాల్‌రాజుకు అభినందనలు



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** గుంటూరు రేంజ్ ఐజిగా బాధ్యతలు స్వీకరించిన పాల్‌రాజ్‌ను వైకాపా రాష్ట్ర ఓసి యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఐజి పాల్‌రాజుకు సూచించారు.

## పాఠశాలలో పలు సేవా కార్యక్రమాలు



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** మండల పరిధి చింతలపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సిద్దార్థ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్ తమ వంతుగా ఇనుప బీరువాను, నోటు పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందకు సాగాలన్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఎండిఎం తదుపరి చేతులు శుభ్రపరచుకొనే నిమిత్రం వాస్ బేసిన్ నిర్మాణ ఖర్చుకు రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సత్యానందం, ప్రధానోపాధ్యాయుడు కె.నరసింహారావు, ఎంఎం ఖుద్దూస్,మల్లంపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వారోత్సవాలను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో ఈ 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపకశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. స్థానిక అగ్నిమాపకశాఖ కార్యాలయం వద్ద శుక్రవారం వారోత్సవాల కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రమాదల నివారణలో అగ్నిమాపకశాఖ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజలంతా అగ్నిమాపక శాఖాధికారులకు సహకరించాలన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు పూర్తి వివరాలను తెలియజేసినట్లయితే సకాలంలో మంటలను అదుపులోకి తెచ్చి ప్రాణ, ఆస్థినష్టం జరగకుండా కాపాడేందుకు వీలుంటుందని చెప్పారు. వారోత్సవాల సందర్భంగా ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అగ్నిమాపకశాఖాధికారి కొండపల్లి ప్రసాదరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి నారాయణరావు, మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), అంబటి వెంకటేశ్వరరావు, కొల్లేరు శ్రీనివాసరావు, భవనం వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శంకర జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** ఈ ఏడాది సనాతన ధర్మ ప్రతిష్ఠాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యులు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు బ్రాహ్మహణ మహాసభ ఏర్పాట్లు చేస్తున్నట్లు బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ తెలిపారు. స్థానిక శంకరమఠంలో జరిగిన బ్రాహ్మణ మహాసభ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25వ తేదీన జరగబోయే శంకరజయంతి ఉత్సవాలకు బ్రాహ్మణ మహాసభ సభ్యులు సహాయ సహకారాలను అందించాలని కోరారు. 25వ తేదీ ఉదయం మహన్యాసపూర్వక శతాధిక రుద్రాభిషేకాలు, 11గంటల నుంచి బ్రాహ్మణ సువాసినీ స్త్రీలచే సామూహిక కుంకుమార్చనలు, 12గంటలకు పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం 4గంటలకు స్వామివారి శోభాయాత్ర హర హర శంకర జయజయ శంకర నినాదాలతో, మంగళ వాయిద్యాలతో, భక్తులందరి సహకారంతో అత్యంత వైభవంగా జరిపేందుకు సమావేశం తీర్మానించినట్లు చెప్పారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు ఏ విధంగా చేయాలనే దానిపై సభ్యుల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో మహాసభ సభ్యులు ఎఆర్‌కెఎస్టీ సాయి, నాగలింగం హరిహరపంత్, జానపాటి ప్రసాద్‌శాస్త్రి, రామశాస్త్రి, దేశిరాజు శ్రీనివాసరావు, దేశిరాజు బాలగంగాధరతిలక్, జగన్‌పవన్ కుమార్, నందన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**దాచేపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

**తెదేపా ఆధ్వర్యంలో .....** రాజ్యాంగ నిర్మాత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహిత డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు తేదేపా ఆత్మీయ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా నారాయణపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వద్ద నున్న అంబేద్కర విగ్రహం వరకు బైకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు పాలభిషేకం నిర్వహించారు.డా.బి.ఆర్.అంబేద్కర జయంతి సందర్బంగా కేక్‌ను కట్ చేసి భారీ బహిరంగ సభలో నేతలు మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది.ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయవేత్త,సంఘ సంస్కర్తఅని అంటరాని తనం కులనిర్మూలన కోసం ఎంతో కృషిచేసిన స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అనేక పదవులు అధిరోహించిన మహనీయులని కొనియాడారు.ఆయన ఆశయాలను అందరూ కొనసాగించాలని కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యాక్రమంలో జాతీయ,రాష్ట్ర,పార్లమెంటు,నియోజకవర్గ,మండల,గ్రామస్థాయి తేదేపా మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో .....** మోడిని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈనెల 14వ తేది నుండి ఏప్రిల్ 30వరకు దేశవ్యాప్తంగా ఉమ్మడి కమ్యునిష్టు పార్టీలకార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానిక పూలమాలలు ప్రచార భేరి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యాక్రమంలో వామపక్ష పార్టీ నాయకులు గురజాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించనున్నట్లు



తెలిపారు.దేశ సంపదను కార్పోరేట్లకు దోచి పెట్టడానిక దేశ ప్రజలపై నిత్యవసర సరుకుల ధరలు పెంచచి భారాలు పెంచుతున్నారని అన్నారు.మనరాష్ట్రానిక కూడా ప్రత్యేక హోదా తోపాటు అనేక విభజన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రానిక తలమానికం అయిన విశాఖ ఉక్కును అమ్మేయాలనే కుట్ర చేస్తుందని అన్నారు అనంతరం బైక్‌లప ర్యాలీగా కేశానపల్లి గ్రామంలో పర్యటించి ప్రజలకు కే ంద్రం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించారు.ఈ కార్యాక్రమంలో సిపిఐ నాయకులు మందపాటి రమణారెడ్డి,ఎం.శ్రీనివాసరెడ్డి,బుర్రి కృష్ణారెడ్డి,టి.సత్యన్నారాయణ,వి.వెంకటరెడ్డి,కే.వెంకటరావు ,సైదా,నరసింహారావు,ఎం.సర్వయ్య,నాగరాజు,రాజశేఖర్,ఏలియా,ఎల్.శాంతి,కోటేశ్వరరావు,అన్నపురెడ్డి పిచ్చయ్య,సిపిఎం నాయకుల ఆంజనేయరాజు,ఏపూరి గోపాలరావు,నరే ంద్ర,విక్రం, రామయ్య,రైతు సంఘం నాయకులు కోలా నవజ్యోతి,భీమవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# భారతీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌లో గౌతమ్ హార్ట్ కేర్

**నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారతీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌లో ఈ నెల 16వతేదీ ఆదివారం గౌతమ్ హార్ట్ కేర్ ప్రారంభిస్తున్నట్లు కార్డియాలజిస్ట్ డాక్టర్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గౌతమ్ హార్ట్ కేర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గోకలే, డాక్టర్ కె.నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు డాక్టర్ బి.సాంబశివారెడ్డి, డాక్టర్ సురేష్, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, డాక్టర్



రామలింగారెడ్డి, డాక్టర్ మర్రి పెద్దయ్య తదితరులు హాజరౌతారని ఆయన తెలియజేశారు. హార్ట్‌కేర్ సెంటర్‌లో గుండెకు సంబంధించి అత్యాధునికమైన వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలియజేశారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఇహెచ్‌ఎస్ స్కీం ద్వారా అన్ని రకాల వైద్యసేవలు, శస్త్ర చికిత్సలు ఉచితంగా చేస్తామన్నారు. ఇసిజి, టూడి ఎకో, టిఎంటి, ఐసియుకేర్, స్ట్రంటింగ్, వాల్స్ మార్పిడి, బైపాస్ సర్జరీ, వెంటిలేటర్ కేర్ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గుండెనొప్పి, ఛాతిలో బరువు, గుండె దడ, ఆయాసం, గుండె బలహీనత, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలలో గుండె సమస్యలకు వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. తమ భారతీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో హార్ట్‌కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కె.గౌతమ్ విజ్ఞప్తి చేశారు.

# మండలంలో అంబేద్కర్ జయంతి

**నకరికల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అంబేద్కర్ 132వ జయంతిని నకరికల్లులో శుక్రవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తహశీల్దార్ నాగేశ్వరరావు, సర్పంచ్ అంజమ్మ, పెద వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్ నాగేశ్వరరావు, ఎన్.నాగేశ్వరరావు, షేక్.మస్తాన్‌వలి, షేక్.సైదా, నాగూర్, సాంబశివరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. అదే విధంగా బలహీన వర్గాల ఐక్యవేదిక నాయకులు వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, తుమ్మలయ్య, గుత్తికొండ చిన్న సైదా, అల్లాభక్షు, నాగేశ్వరరావు, రాము పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని తెలిపారు. ఆయన ఆశయసాధనే ధ్యేయంగా ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు.

# సాగునీటి విడుదల కోసం ఆందోళన

**నకరికల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** సాగునీటి విడుదల కోసం నకరికల్లు అడ్డరోడ్డు వద్ద రైతుల ఆధ్వర్యంలో ఆందోళన జరుగుతుందని రైతు సంఘం నాయకులు వై.రాధాకృష్ణ, పిచ్చారావు, ఈపూరి అప్పిరెడ్డి, కోటేశ్వరరావు, కొండ నాయక్ అన్నారు. పంట పొలాలను శుక్రవారం పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ నెల చివరి వరకు సాగునీరు అందితేనే పంటలు చేతికి



వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నకరికల్లు, చేజర్ల, కుంకలగుంట, దేచవరం, రూపెనగుంట్ల, కర్లకుంట, చీమలమర్రి, చల్లగుండ్ల గ్రామాలలో శుక్రవారం పర్యటించినట్లు తెలియజేశారు. రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతులందరూ ఈ దీక్షా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అగ్నిమాపకశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని దేశ వ్యాప్తంగా నేషనల్ ఫైర్ సర్వీస్ డే ఘనంగా నిర్వహిస్తున్నామని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం.వి. సుబ్బారావు తెలియజేశారు. ఈ నెల 20వతేదీ వరకు నిర్వహించే అవగాహన కార్యక్రమాలు జిల్లా ఫైర్ ఆఫీసర్ పుప్పాల శరత్‌బాబు పర్యవేక్షణలో



జరుగుతాయన్నారు. దేశ వ్యాప్తంగా విధులలో ప్రాణాలు అర్పించిన అగ్నిమాపక అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగిందన్నారు. హాస్పటల్స్, అపార్ట్‌మెంట్‌లు, పరిశ్రమలు, పెట్రోల్ బంక్‌లు, గ్యాస్ గోడౌన్‌లు, రద్దీ ప్రాంతాలలో ఆర్టీసీ, రైల్వేస్టేషన్‌లలో అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు తెలియజేశారు.

# ఎం.పి. ని కలిసిన వైకాపా బిసి సెల్ నాయకులు

**నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలును శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బిసి సెల్ నాయకులు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా బిసి నాయకులు ఇ.ఎం.స్వామి, మాడిశెట్టి మోహన్, అచ్చి శివకోటి, ఎం.రాంబాబు, కారుమంచి మీరావలి మాట్లాడారు. మహాత్మ



జ్యోతిరావుపూలే పేరుపై బిసి భవన్ నిర్మాణం జరుగుతుందన్నారు. భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. అదే విధంగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# నియోజకవర్గంలో పలుచోట్ల అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు

**చిలకలూరిపేట,ఎప్రిల్14,ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత, ప్రపంచమేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్బంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని నియోజకవర్గంలో పలుచోట్ల అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహనికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్బంగా పూలమాలవేసిన ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, సంజీవనగర్‌లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి మంత్రి విడదల రజిని పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ



కార్యక్రమాలలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి ఘనసత్కారం

**చిలకలూరిపేట,ఎప్రిల్14,ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు నియోజకవర్గంలో సొసైటీల నూతన ఛైర్మన్‌లుగా పలువురు నియమితులయ్యారు. యడ్లపాడు సొసైటీ ఛైర్మన్‌గా బసల శివరామకృష్ణ, మురికిపూడి సొసైటీ ఛైర్మన్‌గా ఆరుమళ్ల వెంకటశివ, గణపవరం సొసెటీ



ఛైర్మన్‌గా మంగు ఎడుకొండలు, నాదెండ్ల సొసైటి ఛైర్మన్‌గా కొరుగుంట్ల వెంకటరెడ్డి, కొమరవల్లిపాడు సొసైటి ఛైర్మన్‌గా కొండవీటి ఆంజనేయులు, మర్రిపాలెం సొసైటీ ఛైర్మన్‌గా ఒరుగంటి పూర్ణయ్యలు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను వారు అందుకున్నారు. కాగా శుక్రవారం వీరందరూ రాష్ట వైద్య ఆరోగ్యశాఖ మం త్రి విడదల రజినిని వైసిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 150మందికి రంజాన్ తోఫా పంపిణీ

**చిలకలూరిపేట,ఎప్రిల్14,ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకుడు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి మద్దిబోయిన శివ కుమారుడు వెంకటేష్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రైతు బజార్ ఎదురుగా ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహనికి, వెంకటేష్ చిత్రపటానికి జిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ మానం వెంకటేశ్వర్లు, ఆడిటర్ ప్రసాద్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అరి ్పంచారు. అనంతరం ఆర్‌కె హస్పిటల్ అధినేత డాక్టర్ చాపలమడుగు రామకృష్ణ చే భారీ కేక్‌ను



కట్‌చేయించి వెంకటేష్‌కు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి పేద ముస్లిం కుటుంబాలకు 150మందికి రూ1000 విలువచేసే రంజాన్ తోఫాను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. అనంతరం వెయ్యిమందికి అన్నదానం, మజ్జిగపంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మసీదులో పనిచేసే ఇమామ్‌లకు, మౌజాన్‌లకు బట్టలు, మరియు రంజాన్‌తోఫాను అందచేవారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన మద్దిబోయిన వెంకటేష్ జ్ఞాపకార్ధం గత 6 సంవత్సరాలనుండి క్రమం తప్పకుండా వెంకటేష్ పేరిట పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న మద్దిబోయిన శివను, వెంకటేష్ మి త్రబృందంను,అభినంది ంచారు. ఈ సందర్బంగా మద్దిబోయిన వెంకటేష్ మిత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ వెంకటేష్ జ్ఞాపకార్ధం భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా,షేక్ జమాల్‌భాషా, అబ్దుల్ ఖమీర్, ఎం మల్లిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

**చిలకలూరిపేట, ఎప్రిల్14, ప్రభాతవార్త:** మంగళగిరి పట్టణంలో ఎర్పాటుచేసిన డాక్టర్ వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ మరియు గుంటూరు,కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్దానిక శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు. అనంతరం



డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# లూథరన్ దేవాలయానికి రూ50వేలు ఆర్ధిక సహాయం అందజేత

**నాదెండ్ల,ఎప్రిల్14,ప్రభాతవార్త:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత జాన్‌సైదా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎసిపానియా క్రీస్తు లూథరన్



దేవాలయమునకు రూ50వేలు ఆర్ధిక సహాయాన్ని చర్చి పెద్దలకు అందించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ బి మోహనరావు, సంఘపెద్దలు విప్పర్ల చెంచు, పుల్లగూర ఏసులు, రాయపూడి రాజు, పున్నారావు, కుడారి విజయ్, అగస్టీన్, రాజ్‌కుమార్, కత్తి రాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్ధిక తత్వవేత్త బి.ఆర్ అంబేద్కర్

**యడ్లపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** విజ్ఞానం, పరిజ్ఞానం కలిగిన మేధావి, సామాజిక, ఆర్థిక, తత్వవేత్త భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత వంటి అనేక బిరుదులు కలిగిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, అటువంటి మహనీయుడి విగ్రహాన్ని అవిష్కరించటం తనకు పూర్వజన్మ సుకృతంఅని, అదృష్టంగా భావిస్తున్నామని, ప్రతి పల్లెలో కనిపించే అంబేద్కర్ విగ్రహం తమ భవిష్కత్తును నిత్యం కొత్తమార్గంలో తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మండల పరిధిలోని కొత్త సొలస గ్రామంలో గురువారం రాత్రి జైభీమ్ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబా



సాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి దిశ డిఐజి రాజకుమారి దంపతులు, సెబ్‌సీఐ బాలయ్య దంపతులు పాల్గొని విగ్రహావిష్కరణ గావించి అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పోర్స్‌మెంట్ సీఐ దాసరి బాలయ్య, భట్టిప్రోలు ఇండియన్‌గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు యడ్ల సునీల్, జైభీమ్ రాష్ట్ర కార్యదర్శి పిల్లి రాజు, కాకుమాను మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శీలం రవిబాబు, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండెం బాబూరావు, రాష్ట్ర మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, గోళ్ల అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కొప్పుల జ్యోతిరత్నబాబు తదితరులు సమావేశంలో ప్రసంగించారు. కొత్తసొలస జైభీమ్ సభ్యులు తాడిగిరి కిషోర్, నాగార్జున, బెజ్జం నరేంద్ర, యామర్తి రామాంజనేయులు, నల్లయ్య, బి బాలస్వామి తదితరులు పర్యవేక్షించారు.

# రసవత్తరంగా ఎడ్ల పందేలు

**వినుకొండ,ఏప్రిల్14,ప్రభాతవార్త:** మండలంలోని మదమంచిపాడు వద్ద జాతీయ స్థాయి ఎడ్ల పందేలు రసవత్తరంగా సాగుతున్నారు. గురువారం నాలుగు పళ్ల విభాగంలో మొదటి బహుమతిని ప్రకాశం జిల్లా మద్దిరాల ముప్పాళ్లకు చెందిన పుచ్చకాయల శేషాద్రి, గుంటూరు జిల్లా చెబ్రోలు మండలం చెందిన రామినేని రత్తయ్య చౌదరిలకు చెందిన ఎడ్ల జతలు కైవసం చేసుకున్నాయి. రెండవ స్థానంలో గుంటూరు జిల్లా కాకుమాను మండలం



కొండబాలవారిపాలెంకు చెందిన గూడవల్లి లక్ష్మీ దీక్షితా చౌదరి ఎడ్ల జత గెలుపొందాయి. 3వ స్థానంలో పొన్నూరు మండలం చెందిన ఉప్పల లక్ష్మయ్య చౌదరి ఎడ్లు, 4 స్థానంలో సత్తెనపల్లి మండలం కైపా వెంకట రమణారెడ్డి, పాలడుగు నాగేశ్వరరావు ఎడ్లు, 6వ స్థానంలో శావల్యాపురం మండలం మతుకుమల్లికి చెందిన ముంద్రు జీవ ప్రసాద్ ఎడ్లు నిలిచాయి. విజేతలకు నిర్వాహకులు బహుమతులు, షీల్డ్‌లు అందజేశారు. కమిటీ సభ్యులు కుంటా కోటిరెడ్డి, నాగులపాటి గుర్నాథం, పోకా సుబ్బారావు, తుమ్మా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో రాష్ట్ర పాలన

**వినుకొండ,ఏప్రిల్14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నవ సమాజం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా



నర్సరావుపేట రోడ్డులోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాలు, తెగలు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతికై నిర్విరామ కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా కీర్తి పొందారని మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు కొనియాడారు. బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, వితంరాజులపల్లిలోని అంబేద్కర్



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయవాదిగా, సంఘ సంస్కర్తగా బీ.ఆర్ అంబేద్కర్ ఎనలేని సేవలు చేశారని ఆయన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు సమసమాజ స్థాపనకు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన

**గుంటూరురూరల్,ఏప్రిల్14,ప్రభాతవార్త:** సేంద్రియ వ్యవసాయంతో ఎన్నో మేలులు ఉన్నాయని సెంచూరియన్ యూనివరి ్శటి విద్యార్థులు తెలిపారు. వ్యవసాయ కోర్సులో భాగంగా రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు కన్నా గోపేడ, గోమూత్రం, నల్లబెల్లంతో తయారు చేసే జీవామృతం మొక్కల ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందన్నారు. జీవామృతంతో భూమిలోని సూక్ష్మజీవులు, వానపాములు వృద్ధి



చెందుతాయని తద్వారా భూసారం అధికమౌతుందని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు కిరణ్, అజయ్, చరణ్, రూపేష్, అకితాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**ఈపూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త:** మండలంలోని వనికుంట గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఒరిస్సా సెంచూరియన్ యూనివర్శిటి అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థి ఎం. అనిత రైతులకు విత్తన శుద్ధి, ఘన జీవామృతం తదితర అంశాలను వివరించారు. వ్యవసాయాధికారుల



సూచనలు రైతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

**శావల్యాపురం,ఏప్రిల్14,ప్రభాతవార్త:** గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ ఉప్పుటూరు సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం మండల పోలీస్‌స్టేషన్ సందర్శించి ఎస్ఐ గల్లా రవికృష్ణతో కలిసి విలేకరులతో మాట్లాడారు. చట్టాన్ని



ఉల్లఘించేవారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రతి ఒక్కరు చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు.

# సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ

**నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, హర్ష, నాగేశ్వరరావు, రమణయ్య, శిలార్, డి.శివకుమారి, ఆంజనేయులు, రబ్బాని, బోసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 14 నుండి 30 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో మోడీని గద్దె దింపండి...దేశాన్ని కాపాడండి



అనే ప్రచార భేరీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయని తెలిపారు. ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువకులను బిజెపి మోసం చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. దేశ సంపద మొత్తం ఆదాని, అంబాని చేతిలో బిజెపి పెడుతుందని ఈ సందర్భంగా వారు విమర్శించారు.

# వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘాల అధ్యక్షుల నియామకం

**యడ్లపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడ్లపాడు, మర్రిపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నూతన అధ్యక్షులుగా నియామక పత్రాలను విడుల చేయటం జరిగింది. ఇందులో భాగంగా మర్రిపాలెం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా ఒరుగంటి పూర్ణయ్య, సభ్యులుగా ఓలేటి ఉదయ్ కిరణ్, షేక్ మస్దాన్ వలి, యడ్లపాడు పిఎసిఎస్ అధ్యక్షులుగా బశల



శివరామకృష్ణ, సభ్యులుగా కొండేటి అంకయ్య, రావూరి నిర్మలాలను నియమిస్తూ అగ్రికల్చరల్ అండ్ కార్పోరేషన్ డిపార్ట్‌మెంట్ నుండి సంబంధిత నియామక పత్రాలు విడుదలకావటం జరిగింది. ఈ సందర్భంగా అయన సోసైటీలకు ఎంపికైన వారికి పలువురు అభినందనలు తెలిపారు.

# అఖిల్ 'ఏజెంట్'తో మోరియా పరిచయం

యంగ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు 'ఏజెంట్'లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాక్షి వైద్య అఖిల్‌కు జోడీగా కన్పించనుంది.. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి కీలకపాత్రలో నటిస్తున్నారు. తాజాగా శుక్రవారం ఏజెంట్ నుంచి డినో మోరియాను 'ది గాడ్'గా పరిచయం చేశారు. రాజ్, అక్సర్, జూలీ మొదలైన చిత్రాల్లో తన పాత్రలకు పేరుపొందిన బాలీవుడ్ స్టార్ డినో



మోరియా. .చేతిలో మెషీన్ గన్‌తో పోస్టర్‌లో పవర్‌ఫుల్‌గా కన్పిస్తున్నారు.. ఆయన పొడవాటి జుట్టు, నెరిసిన గడ్డం, ముఖం మీద గాయాలు ఈ పాత్రకు మరింత డెడ్లీగా ప్రజెంట్ చేస్తున్నాయి. మొదటి రెండు పాటల్లానే ఇటీవల విడుదలైన మూడో పాట రామాకృష్ణ కూడ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. హిప్, హాఫ్ ఈచిత్రానికి సంగీతం అందించారు. ఏప్రిల్ 28న తెలుగు,హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# 'ప్రచండ తరుణం కారిన్య కావ్యం'

పురాణాలకు టెక్నాలజీ తోడైతే ఎలా ఉంటుందో తెలియజెప్పటమే మా సినిమా యొక్క ముఖ్యఉద్దేశ్యమని శ్రీ హర్షిత మైవీస్, కళా మూవీ మేకర్స్ నిర్మాతలు పులిచర్ల నాగరాజు, రామచంద్ర కొల్లకుంట నాగరాజు. వీరి నిర్మాణ సారధ్యంలో బాల పొలుబోయిన దర్శకత్వంలో తెరకెక్కబోతున్న చిత్రం ప్రచండ తరుణం కారిన్య కావ్యం.. ఈసినిమా పూజా కార్యక్రమాలు శుక్రవారం హైదరాబాద్‌ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కన్నడ హీరో సిద్ధార్థ్ మహేష్ క్లాప్ ఇచ్చారు. ప్రొడక్షన్ హెడ్ రాజ్యలక్ష్మి కెమెరా స్విచ్చాన్ చేశారు. సీనియర్ రచయిత పరుచూరి గోపాలకృష్ణ యూనిట్‌కు స్క్రిప్టు అందించారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ,



టీం అంతా కొత్తవాళ్లమని, టాలెంట్‌కు బ్యాగ్రౌండ్ అవసరం లేదని చెప్పేలా మేమంతా కష్టపడుతున్నామని అనారు. కంటెంట్ ఉంటే కచ్చితంగా అందరికీ నచ్చుతుందని మేం నమ్ముతున్నామని అన్నారు. మన పురాణాలు, ఇతిహాసాలను అన్నింటినీ సైన్స్ అండ్ టెక్నాలజీతో బ్యాలెన్స్ చేసి తయారుచేసిన స్క్రిప్టుతో ఓ ఫ్యూజన్ జోనర్‌ను పరిచయం చేయబోతున్నామని తెలిపారు. ఈ సినిమాలో చాలా ప్రత్యేకతలున్నాయని చెప్పారు. ఇండియన్ సినిమాకు ఈ సినిమాతో సరికొత్త స్క్రీన్‌ప్లే విధానాన్ని పరిచయం చేయబోతున్నామని తెలిపారు. తప్పకుండా మా ప్రయత్నం విజయవంతం అవుతుందని భావిస్తున్నామని తెలిపారు. అశోక్‌రాజ్, రితికా రాజ్, శ్రష్టి వర్మ, వినయ్ బిడ్డప్ప, ఉగ్రం మంజు, రవితేజ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పురంగనూరు-500 143'

యూత్ ఆడియెన్స్ కనెక్ట్ అయ్యే సినిమాలను తెరకెక్కించటానికి ఆసక్తి చూపుతున్నారు నేటితరం దర్శక, నిర్మాతలు. ఈ క్రమంలోనే ఓ యదార్ధ సంఘటనను తీసుకుని ఎంతో ఆసక్తికరంగా మలిచారు దర్శకుడు శ్రీనాథ్ పులకురం. దీనికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, పుంగనూరు-500 143 అనే టైటిల్‌ను ఖరారు చేశారు.. యువత నచ్చేలా ఆ వాస్తవ కథకు తెరరూపమిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈసినిమా రిలీజ్‌కు సిద్ధమైన క్రమంలో ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టారు.. ఇంటర్మీడియెట్ టీనేజ్ లవ్‌స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న



ఈ చిత్రంతో ప్రణవ్ సింగంపల్లి, పాజు శ్రీవేణున్, రామన పటాస్, తేజ గౌడ్, బాంబే పద్మ , శ్రీముని చంద్ర, మండపేట మల్లి జాగుల్ ముఖ్యపాత్రల్లో నటించారు. తాజాగా ఒక గ్లింప్స్ వీడియో రిలీజ్ చేయగా, ఆ గ్లింప్స్ సినిమాపై ఒక్కసారిగా బజ్ పెరిగిపోయింది.. తెల్లవారుజాము మంచు పొగలాంటి ప్రేమ అనే వలయంలో చిక్కుకున్న ప్రేమికుల కోసం ఈచిత్రంతో ఆ గ్లింప్స్ ఆకట్టుకునే విధంగా వీడియో సాగుతోంది.. ఇక ఈ మధ్యనే ఈసినిమా ఆడియో హక్కులను టీసిరీస్ తెలుగు సంస్థ దక్కించుకుంది.. బ్లాక్ అండ్ పిక్చర్స్, శ్రీనాథ కథలు సంయుక్తంగా అన్ని హంగులతో ఈసినిమా శ్రీమతి కొవ్వూరి అరుణ సమర్పణలో రాబోతోంది. భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. కార్తీక్ రోడ్రీగుజ్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమాతో ప్రేక్షకులకు ఓ కొత్త ఫీల్ దొరుకుతుందని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫోటో లుక్: ఐశ్వర్యా మీనన్

# 'మేమ్ ఫేమస్' నుంచి ఫస్ట్ సింగిల్

రైటర్ పద్మభూషణ్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం మేమ్ ఫేమస్.. సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. అంతేకాదు ఆయన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను అనురాగ్‌రెడ్డి శరత్, చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. కల్యాణ్ ఆయక్ ఈచిత్రానికి 9 పాటలను కంపోజ్ చేశారు. శుక్రవారం ఫస్ట్ సింగిల్ అయ్యయ్యయ్యో పాటను విడుదల చేశారు.



మేమ్ ఫేమస్ విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే సినిమా.. పాటలో కూడ పల్లెటూరి వైబ్ ఉంది.. ప్లజంట్ ఆర్కెస్ట్రేషన్‌తో కంపోజిషన్ పూర్తిగా లోకల్‌గా ఉంది. అకాడమీ విజేత రాహుల్ సిప్లిగంజ్ తన వాయిస్‌తో మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు.. ఈ అందమైన పాటకు కంపోజర్ కళ్యాణ్‌నాయక్, నటి పార్య కలిసి లిరిక్స్ అందించారు. పాట విజువల్‌గా మరింత ఆహ్లాదకరంగా ఉంది.. ఈ పాట హీరోహీరోయిన్ల మధ్య అందమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేసింది.. జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# పవన్ మూవీలో మాస్ స్టెప్పులు!



కన్నడ అందాల ముద్దుగుమ్మ శ్రీలీల.. ఇపుడు సూపర్ క్రేజ్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం స్టార్ హీరోల సరసన లక్కీచాన్స్‌లు అందుకుంటోంది.. తాజాగా పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా చేస్తున్న ఈ భామ మహేష్‌బాబుతో త్రివిక్రమ్ సినిమాలో కూడ నటిస్తోంది. ఇక పవర్‌స్టార్ సినిమా డైరెక్టర్ హరీశ్ శంకర్‌కు ఫ్యాన్స్ శ్రీలీలతో ఒక మాస్ స్టెప్పు పెట్టండంటూ మెసేజ్‌లు చేస్తున్నారు.. పవన్‌తో శ్రీలీల మాస్ స్టెప్పు పెట్టు గురూ..అంటూ కామెంట్లు పెడుతున్నారు దీనికి దర్శకుడు హరీశ్ శంకర్ డబుల్ థమ్స్ అప్ సింబల్ పెట్టారు. సో హరీశ్ శంకర్ మైండ్‌లో కూడ అలాంటి ప్లాన్ ఉందని చెప్పొచ్చు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈసినిమా రీసెంట్‌గా సెట్స్ మీదకు వెళ్లింది..

# 'కేజీఎఫ్-3'పై మేకర్స్ హింట్



కన్నడ స్టార్ హీరోయి యష్ హీరోగా, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ కేజీఎఫ్2. ఈచిత్రం ఇండియన్ బాక్సాఫీసు వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది. భారీ వసూళ్లను రాబట్టి ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం రిలీజై ఏడాది పూర్తి అయ్యింది. తాజాగా మేకర్స్ ఈచిత్రానికి సంబంధించిన సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చారు. ఏడాది పూర్తిచేసుకున్న సంధ్భంగా ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఇచ్చిన ప్రామిస్‌ను నిలబెట్టుకున్నాడా? అంటూ వీడియో ముగిసింది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.. ఈ కేజీఎఫ్ సిరీస్ చిత్రాలు ప్రశాంత్‌నీల్‌ను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టాయి.. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా సలార్ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నారు. కేజీఎఫ్2ను హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిచంగా, సంజయ్ దత్, రవీనా టాండన్, శ్రీనిధి శెట్టి కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిచారు.

# సమంతతో కలిసి నటించాలని ఉంది: మృణాల్ ఠాకూర్

'సీతారామం'తో తెలుగు ప్రేక్షకు లను ఫిదా చేసిన బ్యూటీ మృణాల్ ఠాకూర్.. టాలీవుడ్ లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామా మీడియాలో ఎపుడూ యాక్టివ్‌గా ఉంటుంది.. తనకు సమంతతో కలిసి నటించాలని ఉందంటూ తాజాగా ట్విట్టర్‌లో ఆస్క్ సామ్ అనే హ్యాష్‌ట్యాగ్‌లో తన అభిప్రాయాన్ని తెలియజేసింది.. సమంతను ఉద్దేశిస్తూ, శాకుంతలం సినిమాను ఎపుడెప్పుడు చూస్తానా అన్న ఆతృతగా ఉన్నానని, సామ్ .మీరు చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తున్నా రని..మనిద్దరం కలిసి సినిమా ఎపుడు చేద్దాం.. అంటూ పేర్కొంది.. దీనికి



సమంత కూడ వెంటనే రియాక్ట్ కావటం విశేషం.. ఈ ఐడియా నాకు వచ్చింది. అబి. నందనలు చెబుదాం.. మీరూ ఈ ఐడియాని ప్రేమించండ.. అంటూ రిప్లై ఇచ్చింది సమంత.. కాగా మృణాల్ ప్రశ్నకు సమంత సమాధానం చెప్పటం నెటిజన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఒక నెటిజన్.. వావ్ మీరిద్దరూ కలిసి నటిస్తే.. అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడరు. అయితే సమంతకు కూడ మృణాల్‌తో కలిసి నటించటానికి ఇష్టంగా ఉందని, అందుకే ఆమె రియాక్ట్ అయ్యిందని చాలా మంది పేర్కొన్నారు. ఈ బ్యూటిఫుల్ లేడీస్ మధ్య జరిగిన ఈ సంభాషణ ఇపుడు ఇంటర్నెట్‌లో తుఫాన్‌లా మారింది..

# తండ్రీ కొడుకుల అనుబంధాన్ని ఆవిష్కరించే 'విమానం'


జీవితంలో ఏదో సాధించాలని మనకు చెప్పే పాత్రలను వెండితెరపై చూడటానికి ప్రేక్షకులు ఎపుడూ ఇష్టపడుతుంటారు.. అలాంటి పాత్రలతో రూపొందిన చిత్రమే విమానం.. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషల్లో ఆడియెనన్స్‌ను అలరించటానికి సిద్ధంగా ఉందీ సినిమా.. వైవిధ్యమైన పరిస్థితులు, వాటికి సరిపోయేటటువంటి సున్నితమైన పాత్రలను ఈచిత్రంలో మనం చూడొచ్చు.. విమానం సినిమాలోవెర్సటైల్ యాక్టర్ సముద్రఖని అంగవైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా , భార్య లేకపోయినా పిల్లాడిని జాగ్రత్తగా చూసుకునే వీరయ్య అనే తండ్రి పాత్రలో నటించారు. జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్, బ్యానర్లపై సినిమా రూపొందనుంది. శివ ప్రసాద్ యానాల దర్శకత్వం వహిస్తున్నారు. విమానం ప్రోమోను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. ప్రోమోను గమనిస్తే అందులో తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం కన్పిస్తోంది.. రాజు అనే అబ్బాయి తన తండ్ర ఇపాత్రలోని సముద్రఖనితో మాట్లాడుతూ, ఓసారైనా తనని



విమానం ఎక్కించమని అడుగుతుంటాడు.. విమానం ఎక్కడటానికి ఎందుకంత ఇష్టం నీకు.. అని అడిగితే పై నుంచి చూస్తే అన్నీ చిన్నగా కన్పిస్తాయని అంటాడు. అయితే బాగా చదువుకుంటే పెద్దయ్యాక నువ్వే విమానం ఎక్కొచ్చని తండ్రి అంటాడు. ఇందులో సున్నితంగా చక్కగా తండ్రీ కొడుకుల మధ్య ఉన్న భావోద్వేగాలను ప్రోమోలో చక్కగా ఎలివేట్ చేశారు. ఈ సందర్భంగా జీ స్టూడియోస్ సౌత్ మూవీస్ హెడ్ అక్షయ్ క్రేజీవాల్ మాట్లాడుతూ, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్‌తో అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉందన్నారు మా కాంబోలో మంచి నటీనటులు టెక్నీషియన్లు టీమ్‌గా ఏర్పడి భావోద్వేగాల కలబోతగా బలమైన కథాంశంతో రూపొందిన విమానం ప్రేక్షకులను మెప్పిస్తుందని అన్నారు. సముద్రఖని, మాస్టర్ ధ్రువన్‌తోపాటు ఇందులో మీరాజాస్మిన్, అనసూయ భరధ్వాజ్, రాహుల్ రామకృష్ణ, ధన్‌రాజ్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు. చరణ్ అర్జున్ సంగీతం అందించారు. ఈచిత్రం జూన్ 9న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఆసక్తికరంగా 'కబ్జ 2' స్టార్ట్ !

ఈ ఏడాది కన్నడ సినిమా నుంచి ఎనోన అంచనాలు పెట్టుకుని రిలీజ్‌కు వచ్చిన తాజా చిత్రం కబ్జ.. ఆర్ చంద్రు తెరకెక్కించిన ఈ చిత్రంలో రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటించారు. శ్రేయ హీరోయిన్‌గా నటించింది. అలాగే కిచ్చా సుదీప్ కీలకాపత్రలోనటించారు. కాగా ఈసినిమాకు కూడ కేజీఎఫ్ తరహాలోనే సీక్వెల్ ఉంటుందని అపుడు హింట్ ఇచ్చారు. తాజాగా ఈ సినిమా పార్ట్2ను స్టార్ చేస్తున్నట్టుగా కన్నడ సినీ వర్గాలు కన్ఫర్మ్ చేస్తున్నాయి.. ఈచిత్రానికి రవి బస్కర్ సంగీతం అందించారు.



# ఆ 30 మంది జవాన్లను ప్రశ్నించేందుకు కేంద్రం నో!



**కోహిమా, ఏప్రిల్ 14:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నాగాలాండ్ పౌరుల కాల్పివేతకు సంబంధించిన కేసులో అభియోగాలను ఎదుర్కొంటున్న సైనికులను విచారించేందుకు కేంద్రం అనుమతించట్లేదు. ఈ మేరకు నాగాలాండ్ పోలీసులు కోర్టుకు వెల్లడించారు. దాదాపు యేడాదిన్నర క్రితం జరిగిన ఈ ఘటనలో 13 మంది పౌరులు, ఓ సైనికుడు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన నాగాలాండ్ సిట్, 30 మంది సైనికులపై అభియోగాలు మోపింది. వారిని ప్రశ్నించేందుకు రాష్ట్ర పోలీసులు, కేంద్ర రక్షణ శాఖ నుంచి అనుమతి కోరారు. అయితే అందుకు సంబంధిత రక్షణ శాఖ అధికారులు నిరాకరించారని పోలీసులు న్యాయస్థానానికి తెలిపారు. నాగాలాండ్‌లోని మోన్ జిల్లా ఓటింగ్ గ్రామ సమీపంలో నిషేధిత ఎన్‌ఎస్‌సీఎన్(కె) సంస్థకు చెందిన యంగ్ ఆంగ్ వర్గానికి చెందిన తిరుగుబాటుదారులు సంచరిస్తున్నట్లు 2021 డిసెంబరు 4న భద్రతాదళాలకు నిఘా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన బలగాలు ఆపరేషన్ ప్రారంభించాయి. మెరుపు వేగంతో తిరు, ఓటింగ్ గ్రామాల మధ్య రోడ్డులోకి ప్రవేశించి, ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న ఓ వాహనంపై కాల్పులు జరిపాయి. అయితే వాహనంలో ఉన్నది తిరుగుబాటుదారులు కాదు. సామాన్య కూలీలు. వారంతా రోజూలాగే ఓ బొగ్గు గనిలో పనికి వెళ్లి సాయంత్రం వేళ ఇంటికి తిరిగొస్తున్నారు. వారిని తిరుగుబాటుదారులుగా బలగాలు పొరబడడంతో ఘోరం జరిగిపోయింది. ఆరుగురు కూలీలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. చీకటి పడుతున్నా కూలీలు ఇళ్లకు చేరుకోకపోవడంతో ఆందోళన చెందిన గ్రామస్తులు వారికోసం వెతుకుతూ వెళ్లారు. కాల్పుల సంగతి తెలుసుకుని ఆగ్రహంతో ఊగిపోయారు. బలగాలను చుట్టుముట్టి దాడి చేశారు. వాహనాలకు నిప్పుపెట్టారు. ఆత్మరక్షణ కోసం సిబ్బంది మళ్లీ కాల్పులు జరపడంతో ఏడుగురు స్థానికులు మృత్యువాతపడ్డారు. పౌరుల దాడిలో ఓ సైనికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు నాగాలాండ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో సిట్ సమగ్రంగా దర్యాప్తు చేపట్టి 21 పారా కమాండో యూనిట్‌కు చెందిన 30 మంది ఆర్మీ సిబ్బందిపై అభియోగాలు నమోదు చేసింది. హత్య, హత్యాయత్నం, సాక్ష్యాల ధ్వంసం తదితర ఆరోపణల కింద ఈ అభియోగాలు మోపారు. ఆకస్మిక దాడిలో పాల్గొన్న సైనికులు స్టాండర్డ్ ప్రొసీజర్స్, ఎంగేజ్‌మెంట్ నియమాలను పాటించడం లేదని సిట్ ఆరోపించింది. చంపాలనే ఉద్దేశంతోనే జవాన్లు కాల్పులు జరిపినట్లు పేర్కొంది. అయితే చట్టం ప్రకారం విధుల్లో ఉన్న భద్రతా దళాల చర్యలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా కేంద్రం నుంచి న్యాయపరమైన అనుమతులు అవసరం. ఈ క్రమంలోనే ఆ 30 మంది సైనికులను విచారించేందుకు నాగాలాండ్ పోలీసులు రక్షణ శాఖను అనుమతి కోరగా కేంద్రం అందుకు నిరాకరించింది.

# కర్ణాటకలో ‘అమూల్’, కేరళలో ‘నందిని’పై రగడ!

**తిరువనంతపురం, ఏప్రిల్ 14:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేళ అమూల్ ప్రవేశం రాజకీయ రంగ పులుముకున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రానికీ ఈ మంటలు




వ్యాపించాయి. నందిని బ్రాండ్‌కు పోటీగా అమూల్ ప్రవేశాన్ని కర్ణాటకలో విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తుంటే, ఇదే నందిని సంస్థ తమ రాష్ట్రంలో స్టోర్లు తెరవడంపై కేరళకు చెందిన పాల సహకార సంస్థ మిల్మా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమ రాష్ట్ర పరిధులు దాటి విక్రయాలు చేపట్టడాన్ని తప్పుబట్టింది. ఇది సహకార స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. కేరళ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ మిల్మా పేరిట ఆ రాష్ట్రంలో పాల ఉత్పత్తులను విక్రయిస్తోంది. నందిని పేరిట పాలు, ఇతర ఉత్పత్తులను విక్రయించే కర్ణాటక మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ కేరళలో పలు చోట్ల ఔట్‌లెట్లు తెరవడంపై అభ్యంతరం వ్యక్తంచేసింది. లక్షలాది మంది పాడి రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన సహకార వ్యవస్థకు వ్యతిరేకంగా నడుచుకుంటున్నారని మిల్మా సంస్థ ఆరోపించింది. కొన్ని రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర పాల సహకార సంఘాలు తమ రాష్ట్రాల పరిధులను దాటి ఇతర రాష్ట్రాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇది సమాఖ్య, సహకార స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. సహకార స్ఫూర్తికి ప్రాణం పోసిన త్రిభువన్‌దాస్, వర్గీస్ కురియన్ వంటి మహానుభావుల ఆదర్శాలకు వ్యతిరేకం అంటూ మిల్మా చైర్మన్ కెఎస్ మణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్ణాటకలో అమూల్ తన ఉత్పత్తులను విక్రయించడాన్ని వ్యతిరేకిస్తూ కేరళలో నందిని బ్రాండ్‌ను ప్రమోట్ చేయడాన్ని ఎలా సమర్థించుకుంటారని మణి ప్రశ్నించారు. ఈ ధోరణి రాష్ట్రాల మధ్య అనారోగ్య పోటీకి దారితీస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం అవసరం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల పరిధి దాటి వేరే రాష్ట్రాల్లో పాల ఉత్పత్తులు విక్రయించకూడదన్న ఒప్పందం పాల సహకార సంఘాల మధ్య ఉందని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లో ఔట్‌లెట్లు ప్రారంభించడాన్ని మానుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళలో పాల సేకరణ ఖర్చు అధికంగా ఉందని, తన వార్షిక లాభాల్లో 83 శాతాన్ని మిల్మా పాడి రైతులకు వివిధ రూపాల్లో తిరిగి చెల్లిస్తోందని పేర్కొన్నారు.

## మోడీజీ! నా మొరకూడా ఆలకించండి సోషల్‌మీడియాలో ఓ చిన్నారి వేడుకోలు

**శ్రీనగర్, ఏప్రిల్ 14:** మోడీజీ దేశం చెప్పింది మొత్తం వినండి నామొర కూడా ఆలకించండి అంటూ ఓ స్కూలులో చదువుతున్న చిన్నారి విద్యార్థిని పంపించిన విడియో సందేశం దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేపింది. తమకోసం ఓ మంచి స్కూలు నిర్మించాలని ఆ చిన్నారి అభ్యర్థిస్తూ తీసిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. స్కూలు దుస్థితిని మొత్తం విడియోలో వివరించిన ఆమె దేశం మొత్తం చెప్పింది వినాలని, నా మొరకూడా ఆలకించాలని విజ్ఞప్తిచేసింది. జమ్ముకాశ్మీర్‌కి చెందిన సీరత్‌నాజ్ విడియోను స్థానిక మీడియా పోస్టుచేసింది. జమ్ముకాశ్మీర్‌లోని కథువా జిల్లా లోహాయ్ మల్హార్‌గ్రామానికిచెందిన సీరత్‌నాజ్ విడియోను ఒక మీడియా సంస్థ తన ఫేస్‌బుక్‌లో షేర్‌చేస్తే రెండు మిలియన్లకుపైగా వ్యూస్ దాదాపు 1.20 లక్షల లైకులు వచ్చాయి. ఐదునిమిషాల నిడివి ఉన్న ఈ విడియోలో బాలికతన గురించి పరిచయం చేసుకుంటూ స్థానికప్రభుత్వపాఠశాలలో చదువుతున్నట్లు తెలిపింది. తన పాఠశాల కాంపౌండ్‌లో నడుస్తూ మోడీజీ మా స్కూలులో వసతులు లేవని చర్యలు తీసుకోండి అని కోరింది. ఫోన్‌కెమేరాను తలుపులు మైసి ఉన్న ఓ గదిముందు ఉంచి ప్రిన్సిపాల్ ఆఫీస్ స్టాఫ్‌రూమ్ అని వివరించింది. ఫ్లోరింగ్ ఎంతమురికిగా ఉందో చూడాలనిచూపించింది. ఐదేళ్లుగా మా స్కూలు భవనం ఎంత అధ్వానంగా ఉందో చూడండి, మాకోసం మంచి స్కూలు కట్టాలని ఆమె ప్రాధేయపడింది. మురికిగా ఉన్న ఫ్లోర్‌పై కూర్చోవడంతో మా యూనిఫారాలు మురికి అవుతున్నాయని మా అమ్మలు తిడుతున్నారని ఏం చేయం మాకు కూర్చోడానికి బెంచీలు కూడా లేవని చెప్పింది. కాంపౌడ్‌వాల్ వద్ద విరిగిపోయి ఉన్న టాయిలెట్‌నుకూడా చూపించింది. కొత్తభవనం ఇక్కడ కట్టాలని ఒక ఖాళీస్థలాన్ని కూడా చూపించింది. నేలపై కూర్చోడానికి వీలులేకుండా మా పాఠశాల ఉండాలని, నా యూనిఫాం మురికిగా ఉందని మా అమ్మ నన్ను తిట్టకుండా ఉండేలా స్కూలు నిర్మించాలని మేం బాగా చదువుకుంటామని, దయచేసి మాకోసం ఒక మంచి పాఠశాలను నిర్మించాలంటూ విడియోను ముగించింది.



## ట్యునీసియా తీరంలో పడవ ప్రమాదం 25మంది మృతి, 15మంది గల్లంతు

**టునిస్, ఏప్రిల్ 14:** టునీసియా సముద్ర తీరంలో పడవ బోల్తా పడిన ఘటనలో మృతుల సంఖ్య 25కు చేరింది. ఇంకా 15మంది ఆచూకీ తెలియలేదని తీరరక్షణ దళం అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగినపుడు పడవలో మొత్తం 110మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధితులంతా వలసదారులని అధికారులు పేర్కొన్నారు. దాదాపు 70మందిని టునీసియా తీర రక్షణ దళాలు కాపాడి ఒడ్డుకు చేర్చినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల సబ్‌సహారా ఆఫ్రికా ప్రాంతం నుంచి వలసలు అధికమైనట్లు అధికారులు వెల్లడించారు. టునీషియా మీదుగా ఇటలీ తీరానికి చేరుకొని యూరప్ దేశాలకు వెళ్లాలన్న ఆలోచనతో వారు ప్రాణాలకు తెగించి వస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. పేదరికం నుంచి బయటపడేందుకు యూరప్ దేశాల్లో మంచి భవిష్యత్‌ను ఆశిస్తూ వారు అక్రమ వలసలకు సిద్ధపడుతున్నారు. ఈ నెలలోనే 14 వేలమందికిపైగా టునీషియా మీదుగా వెళ్లారని వారు తెలిపారు. గత నెలలో జరిగిన ఓ ప్రమాదంలో 52మంది చనిపోగా, 70మంది గల్లంతయ్యారని గుర్తు చేశారు.

# కాంగ్రెస్‌లో చేరుతున్న డిప్యూటీ మాజీ సిఎం

## డికేఎస్, సిద్ధరామయ్యలను కలిసిన లక్ష్మణ్ సవది

**బెంగళూరు, ఏప్రిల్ 14:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకుగాను బిజెపి ఒక సీనియర్ నాయకుడికి టికెట్ ఉపసంహరించడంతో ఆనాయకుడు నేరుగా కాంగ్రెస్ పార్టీలోచేరేందుకు నిర్ణయించుకున్నారు. కర్ణాటక మాజీ డిప్యూటి సిఎం లక్ష్మణ్ సవది రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్,మ ఆజీ సిఎం సిద్ధరామయ్యలను బెంగళూరులో శుక్రవారం ఉదయం కలుసుకున్నారు. సిద్ధరామయ్య ఇంట్లోనే వీరి భేటి జరిగింది. బిజెపినుంచి బుధవారమే వైదొలిగిన లక్ష్మణ్ వెంటనే కాంగ్రెస్‌కు మారుతున్నట్లు ఆరోజే సంకేతాలిచ్చారు. కాంగ్రెస్ పార్టీకూడా సవదిని బిజెపిపై పోటీకి నిలబెట్టేందుకే నిర్ణయించింది. ఆయనకు ఎలాంటి షరతుల్లేవని, పార్టీలో ఆయన్ను వేధింపులకు గురిచేసారని, కాంగ్రెస్ పార్టీలోనికి అలాంటి గొప్పనాయకులను ఆహ్వానించాల్సిందేనని, అది మాబాధ్యత అని ఆయనే కాదు సుమారు పదిమందికిపైగా సీనియర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే అందరికీ టికెట్లు ఇవ్వడానికి మావద్ద అవకాశాలు తక్కువని శివకుమార్ చెప్పారు. శివకుమార్ మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పకు విధేయుడిగా అత్యంత శక్తివంతమైన లింగాయత్‌నాయకునిగాపేరుపొందారు. 63 ఏళ్ల సవది మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. టికెట్లకోసం చిప్పపట్టుకుని అడుక్కునేవాడిని కాదని నాకు ఆత్మాభిమానం ఉందని ఎవరి ఒత్తిడికో లొంగి ఈ ప్రకటనలు చేయడంలేదని సవది కుమతహళ్లి చేతిలో ఓటమి పాలయ్యారు. ఏడాది తర్వాత కాంగ్రెస్ జెనతదళ్ ఎస్ నుంచి తిరుగుబాటుతో బిజెపి మళ్లీప్రభుత్వం ఏర్పాటుచేయడంలో ఆయన కీలకపాత్రపోషించారు. దీనితో ఆయనకు డిప్యూటి సిఎం పోస్టు లభించింది.



విలేకరులతో అన్నారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మాట్లాడుతూ సవది నిర్ణయం బాధాకరమన్నారు. ఆయనతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయని, కొన్నిపర్యాయాలు రాజకీయ సమస్యలు వస్తుంటాయని, అందుకే ఆయన కాంగ్రెస్‌లో తన రాజకీయభవిష్యత్తును వెతుకుతున్నారని అన్నారు. మేం మాపని మేం పార్టీపరంగా చేస్తామని బొమ్మై చెప్పారు. అథని నియోజకవర్గంనుంచి పోటీచేసిన సవది 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 2012లో ఆయన అసెంబ్లీలోపోర్న్‌విడియోలు చూస్తున్నట్లు విడియోలు వైరల్ అయినా సరే వాటినుంచి అధిగమించారు. ఈసారి అథనినుంచి కుమతహళ్లి బిజెపి అభ్యర్థిగా వస్తున్నారు. 2018 ఎన్నికల్లో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించి 104స్థానాలు గెలిచింది. కాంగ్రెస్; మిత్రపక్షం జనతాదళ్‌ఎస్ 80స్థానాలు, 37 స్థానాలు గెలిచాయి. 224 సీట్ల కర్ణాటక అసెంబ్లీకి పోలింగ్‌మే 10వ తేద ఈజరుగుతుంది. ఓట్లలెక్కింపు మే 13వ తేదీ జరుగుతుంది.


## ఒక్కరోజులో కరోనా కేసులు 11,100 మృతులు 20

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,97,269

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 11,100కేసులు నమోదయ్యాయి. మృతి 20 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,97,269కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,16,583మంది కోలుకోగా 49,622మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,064కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,53,377కి చేరగా,79,99,206మంది వరకు కోలుకున్నారు. 1,48,471మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,60,538కి చేరింది.అందులో 67,71,367మంది కోలు కున్నారు.71,675 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,81,037కి చేరింది.అందులో 40,38,990 మంది కోలుకున్నారు. 40,333మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,00,706కి చేరింది.

# అమెరికా రక్షణశాఖ వివరాలు లీక్ 21 యేళ్లయువకుడి సంచలనం

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా రక్షణశాఖకు చెందిన అత్యంత కీలకమైన రహస్యాలను యుద్ధప్రణాళికలను లీక్‌చేసిన 21 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్టుచేసారు. ఆతడు అమెరికా ఎయిర్‌నేషనల్ గార్డ్ జాక్ టెయిక్సిరా అని గుర్తించారు. మసాచుసెట్స్‌లోని ఆతడి నివాసంలో ఎఫ్‌బిఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జాక్‌పై గూఢచర్యం అభియోగాలునమోదుచేసిన పోలీసులు శుక్రవారం బోస్టన్‌లోని న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నారు. ఈ దశాబ్దకాలంలో అమెరికాలో అతిపెద్ద భద్రతా రహస్యాల లీక్ ఇదేకావడంతో బైడెన్ యంత్రాంగానికి మింగుడుపడటంలేదు. జాక్ టెయిక్సిరా మసాచుసెట్స్ 102 ఎయిర్‌నేషనల్ గార్డ్ ఇంటెలిజెన్స్ విభాగంలో సైబర్‌ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్ జర్నీమ్యాన్‌గా పనిచేస్తున్నాడు. 2019లో సర్వీసులో చేరిన జాక్ కేప్‌కోడ్‌లోని ఒటిస్‌వద్ద విధులు నిర్వహించాడు. చిన్నహోదాలో ఉండే వ్యక్తికి కీలకపత్రాలు ఎలా చిక్కాయో అంతుబట్టడంలేదు. ఈ విభాగంనుంచే అమెరికా వాయుసేన దాడులకు ముందు డ్రోన్లద్వారా సమాచారాన్ని సేకరిస్తారు. ఇరాక్ సిరియా వంటిచోట్ల అమెరికా పదాతి దళాలకు అవసరమైన సహాయ కార్యక్రమాలు ఇలాగే జరుగుతాయి. అత్యంత రహస్య ఆపరేషన్లకువెళ్లే బృందాలకు కూడా సహాయంగా ఉంటారు. దీనితోపాటు నాటో జనరల్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్నఅమెరికన్ బ్యూరోక్రాట్లకు అవసరమైన సహకారం అందిస్తుంది. ఈనేపథ్యంలోనేషనల్‌గార్డ్ ఇంటెలిజెన్స్‌లో పనిచేసేవారికి అమెరికాలోని అత్యంత రహస్య పత్రాలనుచూసే అవకాశం ఉంటుంది. వాటిల్లో మ్యాప్‌ల విశ్లేణ పత్రాలుంటాయి. అమెరికా సైన్యంలోని 600 మందికిపైగా అధికారులకు టాప్‌సీక్రెట్‌క్లియరెన్స్‌లున్నాయి. అమెరికా రక్షణ రహస్యాలు మొదటిసారి మార్చి 1న డిస్కార్డ్ అనే సోషల్‌మీడియాలో కనిపించాయి. తర్వాత వీటిసంఖ్య మరింతపెరిగింది. డిస్కార్డ్‌ను ఎక్కువగా విడియోగేమర్లు చాట్‌రూమ్‌లకోసం వినియోగిస్తుంటారు. వీటిల్లోమైన్‌క్రాఫ్ట్



అనే గేమ్‌కోసం ఫిలిప్పినో యూట్యూబర్‌కోసం ఏర్పాటుచేసిన చాట్‌రూమ్‌ల్లో ఇవిప్రత్యక్షం అయ్యాయి. తర్వాత మరింత విస్తరించాయి. లీక్ తీవ్రతను తగ్గించేందుకు బైడెన్‌ప్రయత్నించారు. నిపుణులు మాజీ అధికారులు ఇదిఉక్రెయిన్‌యుద్ధంకకు సంబంధించిన అంచనాలను మాత్రమేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా గూఢచర్యానికి పాల్పడుతుందనే విషయాన్ని హైలైట్‌చేసే భారీ లీక్ అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. జాక్‌తోపాటే పెంటగాన్‌లో పనిచేసే చాలామంది కల్నల్స్,యుద్ధనౌకల కెప్టెన్లు, జూనియర్ అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగంలోపనిచేసే ఏజెంట్లకు ఇలాంటి క్లియరెన్స్‌లు లభించాయి. జాక్‌కు కూడా ఇలాగే యాక్సెస్ లభించినట్లుతెలుస్తోంది. అయితే కీలకమైన డాక్యుమెంట్లను జాతీయ గార్డు యూనిట్‌తోపంచుకోవడం దారుణం. నిజంగా పెంటగాన్ వైఫల్యమేనని వైట్‌హౌస్‌ప్రతినిదులు పేర్కొంటున్నారు.

## 68.54కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు ప్రపంచదేశాల్లో 68.41 లక్షల కరోనా మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈకేసుల పెరుగుదల మరింత కలవరం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.54కోట్లమందికిపైగా వైరస్ బాధితులున్నారు. వారిలో 68.41 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 39,538 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.82 కోట్లమందికిపైగా సోకితే వారిలో 20.34 లక్షలమందిచనిపోయారు. మరో 6424 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.40 కోట్లకుపైగా నమోదయితే మరో 21.96లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.
ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6811 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా ఉంటే మరో 27.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.



## యెమెన్..సౌదీ మధ్య శాంతి దిశగా తొలి అడుగు మొదలైన 800 మంది ఖైదీల మార్పిడి

**సనా, ఏప్రిల్ 14:** యెమెన్ యుద్ధంలో శాంతి దిశగా అడుగులు పడుతున్నాయి. శుక్రవారం అందుకు సంబంధించిన కీలక ఘట్టం మొదలైంది. అటు హూతీ తిరుగుబాటుదారులు, ఇటు సౌదీ సంకీర్ణ సేనల వద్ద బందీలుగా ఉన్న 800 మంది ఖైదీల మార్పిడి ప్రారంభిస్తున్నట్లు రెడ్‌క్రాస్ తెలిపింది. ఈమేరకు హూతీ రెబెల్స్‌కూ, సౌదీ సంకీర్ణ సేనలకూ మధ్య ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వంతో ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందంమేరకు ఖైదీల మార్పిడి కోసం మూడు రోజులపాటు సౌదీ అరేబియా..యెమెన్ రాజధాని సనా మధ్య విమానాలు తిరగనున్నాయి. ఈ విషయాన్ని యెమెన్ మానవ హక్కుల డిప్యూటీ మంత్రి మాజిద్ ఫదాయిల్ పేర్కొన్నారు. గతేడాది అక్టోబర్‌లోనూ దాదాపు 1000మంది ఖైదీలను ఇరు వర్గాలు మార్పిడి చేసుకున్నాయన్నది గమనార్హం. యెమెన్ యుద్ధం 2014లో మొదలైంది. హూతీ రెబెల్స్ దేశంలోని ప్రధాన నగరమైన సనాతోపాటు ఉత్తరభాగంలోని కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారు. దాంతో, అంతకుముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం దక్షిణ భాగానికే పరిమితమైంది. ఆ ప్రభుత్వంలోని కొందరు సౌదీకి వలస వెళ్లారు. సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ సేనలు రెబెల్స్‌పై యుద్ధం ప్రకటించాయి. రెబెల్స్‌కు ఇరాన్ మద్దతు ఇస్తోంది. దాంతో, ఈ యుద్ధం ఇరాన్..సౌదీ మధ్య పరోక్ష యుద్ధంగా మారిపోయింది. మరోవైపు యెమెన్ పౌరులపై సౌదీ దళాలు జరుపుతున్న దాడుల పట్ల అంతర్జాతీయ సమాజం నుంచి విమర్శలు వచ్చాయి. దాంతో, సౌదీకి అమెరికా మద్దతు ఉపసంహరించుకుంది. యెమెన్ యుద్ధంలో దాదాపు 1,50,000మంది చనిపోయారు.


## శ్రీలంకనుంచి లక్షకుపైగా కోతులు చైనాకు ఎగుమతి



**కొలంబో, ఏప్రిల్ 14:** చైనానుంచి రుణాలు తీసుకున్న శ్రీలంక వాటి తీర్చులేక నిండా మునిగిపోయింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంక హంబన్‌తొట్టె రేవును 99 ఏళ్లపాటు చైనాకు లీజుకిచ్చింది. అంతరించిపోతున్న ఒకరకం కోతులు పంపాలని చైనా కోరినవెంటనే శ్రీలంకప్రభుత్వం ఇపుడు లక్షకోతుల నుఎగుమతి చేసేందుకునిర్ణయించింది. టోక్‌మకాక్ కోతులను పంపించాలనిచైనాచేసిన ప్రతిపాదనను ఇపుడు శ్రీలంక వ్యవసాయ శాఖ పరిశీలిస్తోంది. ఈ జాతికోతులు శ్రీలంకకే ప్రత్యేకం. ఇంటర్నేషనల్ యూనియన్‌ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్(ఐయుసిఎన్) ప్రకారం తమదేశంలోని జూలలో ఉన్న టోక్‌మకాక్‌కోతులను ప్రదర్శనకోసం ఎగుమతిచేయాలనికోరుతూ చైనాప్రతినిధులు శ్రీలంక వ్యవసాయ మంత్రి మహింద అమరవీరాని కలిసి ప్రతిపాదనలుచేసారు. తమదేశంలో ఈకోతుల సంఖ్య అధికంగా ఉన్నందున డ్రాగన్ విజ్ఞప్తికి వెంటనే స్పందించింది. మొదటి విడత కోతులను తరలించడంపై మంత్రి ఇటీవలే చర్చలుకూడా జరిపారు. శ్రీలంకలో టోక్‌మకాక్ కోతులసంఖ్య30 లక్షలకుపైగా ఉంది. దీనితో స్థానికంగా పంటలకు నష్టం కలిగిస్తున్నాయి. ఈ సంతతిని అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేదని శ్రీలంక ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం 250 వ్యవసాయ ప్రాంతాల్లో సర్వేనిర్వహిస్తే 110 చోట్ల ఈ కోతులు పంటలు ధ్వంసంచేసాయి. అలాగే 235 ప్రాంతాల్లో తీవ్రనష్టం 155 చోట్ల పాక్షికంగా నష్టంజరిగినట్లు తేలింది. ఎక్కువభాగం శ్రీలంక వావయ్య ప్రావిన్సుల్లోనే పంటలకు నష్టం కలిగినట్లు గుర్తించారు. శ్రీలంకలో విదేశీ మారకనిల్వల కొరతతో మొదలైన ఆర్థికసంక్షోభం రాజకీయ మానవతా సంక్షోభానికి దారితీసింది.

## టెక్సాస్ డెయిరీఫామ్‌లో అగ్నిప్రమాదం 18వేలకుపైగా ఆవులు సజీవదహనం

**టెక్సాస్, ఏప్రిల్ 14:** అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్న ఒక భారీ డెయిరీ ఫామ్‌లోని యంత్రంలో షార్ట్ సర్క్యూట్‌కారణంగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి 18వేలకుపైగా ఆవులు దుర్మరణం పాలయ్యాయి. పేలుడు అనంతరం అగ్నికీలలు చెలరేగడంతో సజీవదహనం అయ్యాయి. అమెరికాలోని టెక్సాస్‌లో చోటుచేసుకన్న ఈ ప్రమాదం



ఇపుడుప్రపంచాన్ని నివ్వెరపరుస్తోంది. డెయిరీఫామ్ నిర్వాహకుడు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలోప్రాణాలతో పోరాడుతున్నాడు. టెక్సాస్‌లోని డిమ్మిట్‌ప్రాంతంలోని సౌత్‌ఫోర్క్ డెయిరీఫామ్‌లో ఈప్రమాదం జరిగింది. ఇక్కడ 18వేలకుపైగా ఆవులున్నాయి. వాటి సంరక్షణకు పదులసంఖ్యలో ఉద్యోగులుకూడా ఉన్నారు. యంత్రాలతో పాలనుసేకరించి ప్రాసెస్‌చేసి చాలా ప్రాంతాలకు సరఫరాచేస్తారు. రోజులాగే షెడ్డు శుభ్రంచేసి పాలు సేకరణకు యంత్రాలను సిద్ధంచేస్తుండగా భారీ పేలుడు సంభవించింది.చూస్తుండగానేమంటలు ఫామ్ అంతా వ్యాపించాయి. డెయిరీఫామ్‌మొత్తం మంటల్లో చిక్కుకుంది. ఆపరిసరాలన్నింటినీ దట్టమైన పొగ కమ్మేసింది. పొగకారణంగా ఊపిరాడక పెద్దసంఖ్యలో ఆవులు చనిపోయాయి. మంటల్లో చిక్కుకున్న కొంతమందిని సురక్షితంగా బయటకు తెచ్చారు.

## జమ్ముకాశ్మీర్‌లో కూలిన పాదచారుల వంతెన - 40 మందికి గాయాలు



**ఉధమ్‌పూర్, ఏప్రిల్ 14:** జమ్ముకాశ్మీర్‌లో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. ఉధమ్‌పూర్ జిల్లాలో పాదచారుల వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో 40మందికిపైగా గాయపడ్డారు. చెనానీ బ్లాక్‌లోని బెయిన్ గ్రామం బేణీ సంగమం ప్రాంతంలో వైసాఖీ ఉత్సవాలు జరుగుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వైసాఖీ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులు..పాదచారుల వంతెనపైకి ఒక్కసారిగా రావడంతో అది కుప్పకూలిందని జమ్ము డివిజనల్ కమిషనర్ రమేశ్‌కుమార్ తెలిపారు. దుర్ఘటన గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న పోలీసులు, సహాయక బృందాలు.. బాధితులకు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## వచ్చే పదేళ్లలో మరో కొవిడ్ తరహా మహమ్మారి హెచ్చరించిన పరిశోధన సంస్థ

**లండన్, ఏప్రిల్ 14:** ప్రపంచాన్ని కరోనా వైరస్ అతలాకుతలం చేసింది.చైనాలో వెలుగులోకి వచ్చిన ఈ మహమ్మారి లక్షలాది మందిని పొట్టనబెట్టుకుంది. ఇప్పటికీ ప్రపంచంలో ఏదో ఒక మూల కొత్త రూపంలో సంతరించుకొని మానవాళిని భయపెడుతూనే ఉంది. అయితే లండన్ కేంద్రంగా జరిగిన ఓ తాజా పరిశోధన మరో ఆసక్తికర అంశాన్ని వెలుగులోకి తెచ్చింది. వచ్చే పదేళ్లలో కొవిడ్ తరహా మహమ్మారి మరోసారి ప్రపంచాన్ని చుట్టుముట్టే ప్రమాదం ఉందని హెచ్చరించింది. వచ్చే దశాబ్ద కాలంలో దాదాపు కరోనా వైరస్‌కు ఉన్నంత తీవ్రతతో మరో మహమ్మారి వచ్చే అవకాశం 27.5శాతం ఉన్నట్లు ఆరోగ్య విశ్లేషణా సంస్థ ‘ఎయిర్‌ఫినిటీ లిమిటెడ్’ వెల్లడించింది. వాతావరణ మార్పులు, అంతర్జాతీయ ప్రయాణాలు పెరగడం, జనాభా పెరుగుదల, జంతువుల నుంచి మనుషులకు సోకే సామర్థ్యం ఉన్న కొత్త వ్యాధులు పుట్టుకురావడం వంటి కారణాలు అందుకు దోహదం చేస్తాయని పేర్కొంది. అయితే 100 రోజుల్లోగా సమర్థమైన వ్యాక్సిన్లను ఆవిష్కరించగలిగితే, వాటిని నివారించే అవకాశం ఉంటుందని తెలిపింది. మనిషి నుంచి మనిషికి వ్యాపించేలా పరివర్తన చెందగలిగే అవకాశం ఉన్న బర్డ్‌ఫ్లూ తరహా వైరస్‌లు వెలుగులోకి వస్తే, యూకేలో ఒకే రోజు 15వేల మంది మరణించే ప్రమాదం ఉంటుందని ఎయిర్‌ఫినిటీ తెలిపింది. భారత్‌లో ఇప్పటికే సార్స్, మెర్స్, కొవిడ్-19 మహమ్మారులు వెలుగులోకి వచ్చిన విషయం విదితమే.

# రాజధాని వైఎస్సార్సీలో ముదురుతున్న వర్గపోరు

## అంబేద్కర్ జయంతి వేర్వేరు కార్యక్రమాలతో మరోసారి బయటపడ్డ విభేదాలు

**సచివాలయం, ఏప్రిల్14, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి నియోజకవర్గమైన తాడికొండ నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలతో అధికార వైఎస్సార్ సీపీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తాడికొండ నియోజవర్గం వ్యవహారం అధికార వైసీపీకి మరోసారి తలనొప్పిగా మారింది. తొలి నుంచే తాడికొండ నియోజకవర్గంలో గ్రూపుల గోల ఉంది. ముఖ్యంగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీలో వర్గపోరు మరింత ముదిరింది. పార్టీ ఆవిర్భావం నుంచి కష్ట పడ్డ వారిని ఎమ్మెల్యే శ్రీదేవి దూరంపెట్టిందని అదిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అదిష్టానం కూడా పలుమార్లు చూసీ చూసీ.. సీనియర్ నేత, మాజీ మంత్రి డొక్కా



కత్తెర సురేష్‌కు వ్యతిరేకంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీనీ నేతలు

మాణిక్యవరప్రసాద్‌ను అదనపు సమన్వయకర్తగా నియమించారు. ఎమ్మెల్యే శ్రీదేవి వర్గం నిరసనలు తెలపడం వలనో.. డొక్కాపై కూడా అదిష్టానానికి పలు ఫిర్యాదులు వెలడం వలనో నెలల వ్యవధిలోనే కత్తెర సురేష్ కుమార్‌ను అదనపు సమన్వయకర్తగా, డొక్కాను గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు.. వైఎస్సార్ సీపీ అదిష్టానం మరో ప్రకటన చేసింది. ఇదే సమయంలో ఎమ్మెల్యే శ్రీదేవి క్రాస్ ఓటింగ్ చేసిందనే ఆరోపణలతో అదిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం, డొక్కా మాణిక్యవరప్రసాద్‌కు ఎమ్మెల్సీ పదవీ కాలం ముగిసినా ఆయనకు ప్రభుత్వం తరపున ఎటువంటి పదవి ఇవ్వకపోవడంతో నియోజకవర్గంలో కత్తెర సురేష్ హవాకు దాదాపుగా లైన్ క్లియర్ ఆయింది. దీంతో కత్తెర సురేష్‌కుమార్ నియోజకవర్గంలో పూర్తి స్థాయి పట్టు సాధించడంతో పాటు కార్యకర్తలను, నాయకులను ఒకే తాటిపై నడిపిస్తారని అదిష్టానం ఆశించింది. కానీ నియోజకవర్గంలో ఆయనకు వ్యతిరేకంగా మరో వర్గం పోటాపోటీ కార్యక్రమాలు చేస్తుండడం అదిష్టానానికి తలనొప్పిగా మారింది. కత్తెర సురేష్ వ్యవహార శైలిపై అదిష్టానానికి, పార్టీ ముఖ్యనేతలకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేశామని వైఎస్సార్ సీపీలోని మరో వర్గం నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఆయనతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. కానీ కార్యక్రమాల సమాచారం, పార్టీ వ్యవహారాల సమాచారం సమన్వయకర్త కార్యాలయం నుంచి తమకు రావడం లేదని ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తుంటే సమన్వయకర్త పక్కన నాయకులు, కార్యకర్తలు లేక వెలవెలబోతుందంటున్నారు. ఇదిలా ఉంటే తుళ్లూరు మండల పరిధిలో ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్ అంటూ దాదాపు 800 మంది లబ్ధిదారులను తొలగించేశారు. ఈ అంశం రాజధానిలో ప్రస్తుతం చర్చానీయాంశంగా మారింది. దీనిపై వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా కార్యదర్శి నాయుడు నాగేశ్వరరావు(తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ నేత) మాట్లాడుతూ తుళ్లూరు మండల పరిధిలో 800 మంది లబ్ధిదారులను అధికారులు తొలగిస్తే నియోజకవర్గంలో ప్రజల తరపున ప్రశ్నించే నేత కరువయ్యాడన్నారు. 800 మంది కూడా వైఎస్సార్ సీపీ సానుభూతిపరులే అని.. రానున్న రోజుల్లో వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి ఉంటుందా అన్నారు. టీడీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలకు టిడ్కో ఇళ్ల పేరుతో లబ్ధి జరిగిందని.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వైఎస్సార్ సీపీ సానుభూతిపరుల పేర్లను తొలగిస్తున్నా చూస్తూ ఉండడం తప్ప ఏం చేయలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ విషయాలన్నింటిని అదిష్టానం దృష్టిలో పెడతామని తెలిపారు. ఏదేమైనా రాజధాని సీటు వైఎస్సార్ సీపీ మరోసారి కొట్టాలంటే నియోజకవర్గంలోని నేతలందరూ ఒకేతాటిపై ఉంటే తప్ప టీడీపీని ఢీకొనే పరిస్థితి లేదు.

# సత్వర న్యాయమే సామాజిక న్యాయం

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు



గుంటూరు బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** కక్షిదారులకు సత్వర న్యాయం అందించడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యపడుతుందని, ఇందుకు న్యాయమూర్తులు ఎప్పుడు సంసిద్ధులై ఉంటారని తదనుగుణంగా న్యాయవాదులు కూడా సహకారం అందించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు గుంటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బార్ నూతన భవన సముదాయంలో జరిగిన ఈ వేడుకలకు బార్ అధ్యక్షుడు కె.వి.కె.సురేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నా జస్టిస్ కె.మన మ్మధరావు మాట్లాడుతూ తమ సమస్యలపై కోర్టుకు వచ్చిన కక్షిదారులు వాయిదాల పద్ధతి నేపథ్యంతో ఎంతో నష్టపోతున్నారని, త్వరితగతిన న్యాయం జరగకపోవడం కూడా అన్యాయమే అన్నారు. న్యాయవాద వృత్తిని గురించి మాట్లాడుతూ, వివిధ వృత్తుల్లోని వారు ఆయా వృత్తులను ప్రేమిస్తేనే ఉన్నతస్థానం సాధ్యపడుతుందని, కందుకూరులో ఒక గ్రామీణ ప్రాంత కోర్టునుండి హైకోర్టు వరకు జరిగిన తన వ్యక్తిగత వృత్తి ప్రస్థానాన్ని వివరించారు. అంబేడ్కర్ కూడా తాను చేసని పనులను ఎంతో ప్రేమించేవారని, తద్వారానే భారత రాజ్యాంగ రచన సాధ్యపడిందని ప్రశంసించారు. అంబేడ్కర్ తన జీవితంలో జరిగిన ప్రతి అవమానాన్ని సవాలుగా స్వీకరించి ఎన్నో అసమానతలను అధిగమించారని తెలిపారు. జీవితంలో అత్యున్నత స్థానం చేరుకునేందుకు ప్రతి ఒక్కరు వారికి గల అవకాశాలను శోధించాలని, ఏ అవకాశం కూడా వేరుగా మన దగ్గరకు రాదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా ఇన్‌చార్జీ ప్రధాన న్యాయమూర్తి వి.ఎ.ఎల్.సత్యవతి, జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి జి.రామగోపాల్, బార్ మాజీ అధ్యక్షుడు జి.శాంతకుమార్, నట్టున సత్యనారాయణరావు, బార్ ఉపాధ్యక్షులు దాసరి ఉమా మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.వంశీకృష్ణ, సంయుక్త కార్యదర్శి నైనా షేక్, జి.శ్యామ్ రత్నరాజ్, గాలి అశోక్, ఆనంద్, ఎం.స్వాతి, మాదాల ఆదిలక్ష్మి, జి.విజయకుమార్, పారి బాబురావు, పి.రాజేష్ లింగం, రాయపూడి శ్రీనివాసరావు, జి.లక్ష్మి పరుచూరి కుమారి నంద, తాడిపర్తి ఉమాకాంత్, పులివర్తి శ్రీనివాస్, అనమాల బ్రహ్మేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# నారా లోకేష్ ఎన్‌టిఆర్ మనవడిగా టిడిపికి కీర్తి తెస్తాడు

## మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త** తాడిపత్రి పట్టణంలోని జె.సి నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి బావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్‌ను స్మరించుకుంటూ రాబోయే కాలంలో నారా లోకేష్ ఎన్‌టి రామారావు మనవడిగా తెలుగుదేశంపార్టీని ఎంతో కీర్తి తెస్తారని అతని వెంట ప్రజలు వున్నారన్నారు. అతనితో కలిసి మూడు రోజులు పాదయాత్ర చేశానని అతని కాళ్లకు బొబ్బలు వచ్చినా నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాగోగుల కోసం అతడు పడే కష్టాన్ని స్మరించుకుంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డి కన్నీటిపర్యంతమయ్యారు. నారా లోకేష్‌కు మేమంతా అండగా వుంటామని అతని కష్టానికి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేసి మళ్లీ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని ఇప్పుడు నుండే అందరూ నారా లోకేష్ పాదయాత్రకు మద్దతుగా ప్రజలు తరలిరావాలని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఎంత కష్టమైనా మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తామని నా కార్యకర్తలే నాకు బలం నా కార్యకర్తలే నా దేవుళ్లు పోలీసు వృత్తిలో వుంటూ ఇసుక మాఫియాను ఎంకరేజ్ చేస్తున్న ఎవరిని వదిలిపెట్టనన్నారు. నా కార్యకర్తల జోలికి వస్తే అక్కడ జె.సి ప్రభాకర్‌రెడ్డి వుంటాడని శిలాస్ అనే వ్యక్తి నా కుటుంబసభ్యుడని అతని జోలికి వస్తే ఎవరిని వదిలిపెట్టనన్నారు. ప్రభుత్వ అండదండలు వున్నాయని విర్రవీగితే ప్రభుత్వం శాశ్వతం కాదన్నారు. తాడిపత్రి నియోజకవర్గం ప్రజలు ఎంతో గొప్పవారన్నారు. నా కార్యకర్తల వల్లే జె.సి ప్రభాకర్‌రెడ్డి ఇక్కడ వున్నాడని తెలియచేశారు. తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు. కాలక్రమంలో ఎప్పుడు ఎవరికి విజయ అవకాశాలు వస్తాయో ఎవరికి తెలియదన్నారు. అధికారం వుంది కదా అని బెదిరిస్తే వ్యతిరేక శక్తులు అవుతాయని మొత్తం తెలుసుకోవాలన్నారు. పోలీసులు కూడా ప్రభుత్వ న్యూ మోడల్ ప్రకారం మీరు ప్రవర్తించండి హద్దు మీరితే పోలీసు వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని ఇసుక మాఫియాను ప్రోత్సహించవద్దని జె.సి తెలిపారు. అలా అని నా ఇంటిలో పనిచేసే ఏ వ్యక్తిని కూడా చిన్నచూపు చూడనని వారి జోలికి వస్తే ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు. నా కార్యకర్తలే నాకు దేవుళ్లు యువగళం పాదయాత్ర మును ముందు ఇంకా ముందుకు వెళ్లాలని నారా లోకేష్ కష్టాలను తెలుసుకున్న వ్యక్తిగా బాధగా వుందన్నారు. నా కుమారుడు మూడు రోజులు పాదయాత్ర చేయగానే ఎంతో కష్టమన్నారు. ఇలాంటి సమయంలో ఎన్నో కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం యువగళం అంటే యువకులు అని అలోచించే విధంగా నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. యువతరం అంతా నారా లోకేష్‌కు మద్దతుగా నిలవాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు



# గంజాయితో యువకుడి బైక్ స్వాధీనం

**ప్రత్తిపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ప్రత్తిపాడు స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీలలో భాగంగా కాకినాడ జిల్లా జాయింట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం శుక్రవారం సాయంకాలం ఆ ప్రాంతంలో జరిగిన ఈ తనిఖీలో హోండా యాక్టివా బండిపై మూడు కిలోలు గంజాయితో ఒక వ్యక్తిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన డేగల సంజీవ్ కుమార్ అనే యువకుడు విశాఖ మన్యం లంబసింగి నుండి మూడు కిలోలు గంజాయిని తరలిస్తుండగా ప్రత్తిపాడు జాతీయ రహదారి కొండమలుపు శ్మశాన వాటిక ఎదురుగా పట్టుకున్నట్లు సిఐ పి.అశోక్ తెలిపారు.

# మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం పూర్వజన్మసుకృతం

## – తిరుపతి ఎంపి మద్దెలగురుమూర్తి

**శ్రీకాళహస్తితొట్టంబేడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త** అహింసావాది, జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించడం తన పూర్వజన్మసుకృతమని తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెలగురుమూర్తి అన్నారు. భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో సుమారు రూ.4లక్షలు వెచ్చించి మండలాధ్యక్షురాలు ఉన్నంనిర్మలవాసుదేవనాయుడు, వైకాపా సీనియర్‌నేత ఉన్నంవాసుదేవనాయుడులు నూతనంగా ఏర్పాటుచేసిన మహనీయులు మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యక్రమానికి శాసనసభ్యుడు బియ్యపుమధుసూధన్‌రెడ్డి తనయ బియ్యపుపవిత్రారెడ్డి, శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి కెవస్.రామారావులు విశిష్ట అతిధులుగా హాజరయ్యారు. ముందుగా విగ్రహాలను ఆవిష్కరించి విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన ఎంపిపి ఉన్నంనిర్మలవాసుదేవనాయుడు, వైకాపా సీనియర్ నాయకుడు ఉన్నంవాసుదేవనాయుడులను ఎంపి అభినందించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎంపి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని, జాతిపిత, అహింసావాది మహాత్మాగాంధీ విగ్రహాలను ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రతి నిత్యం వారిని మనం స్మరించుకోవాలని ఎంపి తెలిపారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి కెవస్.రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో వారి త్యాగాల ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అన్నారు. ఆర్థిక పురోగతిమీదే జాతి నిర్మాణం ఉంటుందని ఆర్డీవో అభిప్రాయపడ్డారు. బడుగు, బలహీన వర్గాలు ఆర్థికపురోగతి చెందినపుడే నిజమైన స్వాతంత్ర్యం వస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నాటి మహాత్ముల కలలను నెరవేర్చడంలో వెనకంజలో ఉన్నామన్నారు. నేటి ప్రభుత్వం ఎంతోమందికి వాలంటరీ వ్యవస్థ ద్వారా ఉపాధి కల్పించడం అభినందనీయం అన్నారు. ఆర్థిక పురోగతిమీదే జాతి నిర్మాణం ఉంటుందన్నారు. బియ్యపుపవిత్రారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రపంచలోనే అతిపెద్ద లిఃత రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన మనకోసం త్యాగమే నేటి సమాజ మనుగడకు దిక్సూచిగా నిలిచిందని అందుకే ప్రతి ఒక్కరు అంబేద్కర్ గురించి తెలుసుకుని ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. వైకాపా సీనియర్ నాయకులు ఉన్నంవాసుదేవనాయుడు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి నిలచిపోయిన విగ్రహావిష్కరణ కార్యక్రమాలు తమ ద్వారా చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న తిరుపతి ఎంపి గురుమూర్తి తదితరులు

కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి కన్నలిమల్లిక, పి.గరటారెడ్డి, కోఆప్షన్ సభ్యులు కెజె.ప్రేమ్‌కుమార్, ఉట్లపద్మ, గాలిరవీంద్రనాయుడు, చిట్టత్తూరు శైలజ, జి.గురుమూర్తి, జి.గురుస్వామినాయుడు, జి.సుబ్రమణ్యం, జె.కాంతమ్మ, బొల్లిపల్లి చెంచులక్ష్మి, కాశివేములయ్య, పులిశ్రీకాంత్, ఎంపిడిఓ వి.తరుణాక్షరెడ్డి, తహశీల్దార్ ఇ.సుధీర్‌రెడ్డి, పంచాయతీరాజ్ డిఇఇ కె.ప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు మునిరత్నం, సర్పంచ్ సుబ్బయ్య, శోభన్‌నాయుడు, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ మధుసూధన్, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్, జూనియర్ అసిస్టెంట్ మునిరత్నం పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కళాకారులకు వైకే నాగేశ్వరరావు ఆత్మీయ పురస్కారాలు

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్ స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం బాలాజీ కల్యాణమండపం వేదికగా శుక్రవారం ఉదయం వైష్ణవి ఫిలిమ్స్ సౌజన్యంతో కళావిపంచి కెఆర్‌కె ఈవెంట్స్ వైకే నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో వైకే నాగేశ్వరరావు 2వ వర్ధంతి సందర్భంగా ఆత్మీయ పురస్కారాలు అందజేశ్యారు. .ప్రముఖ నటుడు, దర్శకుడు కావూరి సత్యనారాయణ అతిథులకు స్వాగతం పలుకుతూ పురస్కార గ్రహీతల పరిచయం చేశారు. సభాధ్యక్షుడు మ్యాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ వైకే నాగేశ్వరరావు ఒక లెజెండ్ అని అన్నారు. కళాకారులకు తనవంతు ఏదో ఇంకా చేయాలనే మంచి మనస్సు కలిగిన మారాజు అన్నారు. వారి ఆశయాలను అనుసరిస్తూ వారి బాటలో నడుస్తున్న వారి సహచరులు బొప్పన నరసింహారావు శంకర్, మల్లికార్జునరావు లు ఆయనకు ఆత్మబంధువులన్నారు. అనంతరం పురస్కార గ్రహీతలు రామరాజు లక్ష్మీ శ్రీనివాస్, సిఎస్‌మూర్తి, అడవి శంకరరావులకు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మ్యాస్ట్రో గజల్ శ్రీనివాస్ అతిథులు ఎండి రఫీ, వేదయ్య చేతుల మీదుగా పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించారు. తొలుత అన్నమయ్య కీర్తనలు మరియు భక్తిగీతాలను ఆలాపించిన పదకోకిల పద్మశ్రీని సత్కరించారు. రామరాజు లక్ష్మీశ్రీనివాస్ అన్నమక్య కీర్తనలను, భక్తి గీతాలను వీణపై శ్రావ్యంగా పలికించారు. కార్యక్రమాలను తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య తదితరులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కళావిపంచి గౌరవాధ్యక్షుడు రామరాజు శ్రీనివాస్ సౌజన్యంతో భోజనం ఏర్పాటు చేశారు. కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్, జి.మల్లికార్జునరావు, డి.తిరుమలేశ్వరరావు, శంకర్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



కళాకారులను సత్కరిస్తున్న చిత్రం

# సైకోపాలన పోయి సైకిల్ పాలన రావాలి

## హనుమంతుని దర్శించుకున్న చంద్రబాబు

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), ఏప్రిల్14, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నాశనం చేస్తున్న సైకోపాలన పోయి సైకిల్ పాలన రావాలని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం గుడివాడ నుండి రోడ్డుమార్గాన నూజివీడు వెళుతున్న ఆయనకు హనుమాన్‌జంక్షన్‌లో టిడిపి శ్రేణులు గజమాలలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా జంక్షన్‌లోని అభయాంజనేయస్వామిని దర్శించుకున్న చంద్రబాబు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో ప్రజలనుద్దేశించి కొద్దిసేపు ప్రసంగించారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా పోయిందని భావితరాలకోసం, రాష్ట్రభవిష్యత్ కోసం తాను కష్టపడుతున్నానని వివరించారు. రాష్ట్రంలో సైకోపాలన పోయేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకోలకు బుద్ధిచెప్పాలని కోరారు. సమయాభావం వల్ల ప్రసంగాన్ని ముగించి ముందు సాగారు. జంక్షన్‌లో చంద్రబాబు రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోకు ప్రజల నుండి విశేషస్పందన లభించింది. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి సందర్భంగా టిడిపి నాయకులపై పెట్టిన పోలీసు కేసులలో నిందితురాలయిన తెలుగుమహిళ రాష్ట్రకార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయగా కళ్యాణ ఇంటికి వెళ్ళిన చంద్రబాబు కళ్యాణి తల్లిదండ్రులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. చంద్రబాబు వెంట మాజీమంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా, మాగంటి బాబు, నాయకులు గద్దె రామ్మోహన్, చింతమనేని ప్రభాకర్, గద్దె అనురాధ, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు నూజివీడు తరలి వెళ్ళారు. చంద్రబాబు రాక సందర్భంగా జంక్షన్‌లో రోడ్లన్ని పసుపుమయంగా మారాయి.



# సీతానగరం బోటుయార్డు స్థలాన్ని పరిశీలించిన జనసేన నేతలు




బోటుయార్డు స్థలాన్ని పరిశీలిస్తున్న జనసేన రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి తదితరులు

**తాడేపల్లి (గుంటూరుజిల్లా), ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** సీతానగరం పిడబ్ల్యూడి బోటు యార్డు స్థలాన్ని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతానగరం బోటు యార్డును వైసీపీ కార్యాలయానికి కేటాయించడం దారుణమన్నారు. కోట్ల రూపాయలు విలువచేసే భూమి లీజు పేరుతో వైసీపీ నాయకులు దోచుకుంటున్నారు. జనసేన పార్టీ రెండు నెలల క్రితమే ఈ విషయం వెలుగులోనికి తీసుకొచ్చిందన్నారు. బోటు యార్డు పరిశీలించి ఆరోజునే జనసన పార్టీ ఖండించిందన్నారు. దేశంలోనే అత్యంత ఆస్తిపరుడైన సీఎం జగనో మ్మహనరెడ్డి అన్ని ఆస్తులు ఉంచుకొని కూడా సొంత స్థలం కొనుక్కొని పార్టీ ఆఫీసు నిర్మించుకోలేక పోతున్నారా అని ప్రశ్నించారు. బోటుయార్డుకు పునర్వైభవాన్ని తీసుకొస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. లేకపోతే ఇక్కడ పేద ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడే లాగా యూనివర్సిటీలు, హాస్పటల్ ఏర్పాటుచేస్తే బాగుంటుందన్నారు. మా అధినేత పవన్‌కళ్యాణ్ మంగళగిరిలో భూమి కొనుగోలు చేసి కేంద్ర కార్యాలయం నిర్మించారు. ఇప్పటికైనా వైసీపీ కార్యాలయం నిర్మించే ఆలోచనలు వెనక్కి తీసుకొని, ప్రజల ప్రయోజనార్థం ఉపయోగించాలని సూచించారు.

# 21న ప్రేక్షకుల ముందుకు విరూపాక్ష చిత్రం

## సినీనటిసంయుక్త



**తిరుమల, ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సాయిధరమ్ తేజ్ ,సంయుక్త జంటగా కార్తీక్‌దండు దర్శకత్వంలో తెరకెక్కించిన "విరూపాక్ష"చిత్రం ఈనెల 21న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుందని సినీనటి సంయుక్త తెలిపారు. చిత్రం విడుదలకు ముందే తిరుమలకు చేరుకుని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. టిటిడి అధికారులు సామాన్యభక్తులకోసం దర్శనం వేళల్లో మార్పులుచేయడం బావుందన్నారు. శుక్రవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్న సినీనటి సంయుక్త శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అంబేద్కర్ ఆశయాలు నెరవేరుస్తున్న ప్రభుత్వం : మంత్రి బొత్స



**విజయనగరం, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త) :** భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల మేరకు సమసమాజ స్థాపనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆ మహనీయుని ఆశయ సిద్ధికోసం పునరంకితమవుతామని చెప్పారు. భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని పూర్వపు బాలాజీ జంక్షన్ వద్ద పాత విగ్రహం స్థానంలో కొత్తగా నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా.అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాలు, కులాలు, జాతుల వారికి సమాన హక్కులు వుండాలని పేర్కొంటూ వాటిని రాజ్యాంగంలో పొందుపరచి తద్వారా సమసమాజ స్థాపనకు కృషిచేసిన గొప్పవ్యక్తి డా.అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ భారతీయులంతా నేడు సగర్వంగా డా.అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన తన రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులేనని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషిచేయాల్సి ఉందన్నారు. నగరంలో కూడళ్ల సుందరీకరణలో భాగంగా బాలాజీ కూడలిని డా.అంబేద్కర్ కూడలిగా నామకరణం చేసి అభివృద్ధి చేస్తున్నామని, దీనిలో భాగంగా కాంస్య విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే మహిళా పార్కును కూడా ప్రారంభిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చినప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక, నగర మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ, మేయర్‌లు కోలగట్ల శ్రావణి, రేవతి, కమిషనర్ శ్రీరాములు నాయుడు, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ పాలకులను సాగనంపండి

## – దోచుకోవడం, దాచుకోవడమే వైఎస్సార్సీ ధ్యేయం

## – అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి** వైకాపా రాక్షస పాలనను అంతమొందించి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర ముగింపు సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. మార్కాపురం పట్టణంలో శుక్రవారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభ నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అలుపెరగని పోరాటం సాగిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కందుల నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి వైకాపా ప్రభుత్వం దోచుకోవడం, దాచుకోవడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రచరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ ప్రభుత్వం వ్యవహారిస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైకాపాకు నిరుద్యోగ యువత, ఉద్యోగులు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా కు తగిన బుద్ధి చెప్పి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడమే కాకుండా మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు త్వరలోనే మూల్యం చెల్లించుకునే సమయం ఆసన్నం కానుందని అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంఛార్జీ ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. వైకాపా విధానాల వల్ల సామాన్య ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేదింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజాగ్రహానికి వైకాపా ప్రభుత్వం భస్మీపటలం కావడం ఖాయమని అన్నారు. అంతకముందు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పోటెత్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జునరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, వైస్ చైర్మన్ మస్తాన్, మాజీ జడ్పీటీసీ కందుల రామిరెడ్డి, టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంఛార్జీ నూకసాని బాలాజీ, టీడీపీ జిలా ఉపాధ్యక్షులు పాలపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్లు కొండయ్య యాదవ్, యేరువ వెంకటనారాయణరెడ్డి, టీడీపీ నాయకులు కుప్పల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామాంజనేయులురెడ్డి, పట్టణ అధ్యక్షులు మౌలాలి, మహిళా నాయకురాలు విజయలక్ష్మి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన నారాలోకేష్



పాదయాత్ర చేస్తున్న నారాలోకేష్

**ప్యాపిలి ఏప్రిల్14(ప్రభాతవార్త):** రాష్ట్రంలో కొనసాగుతున్న పిచ్చితుగ్లక్ పాలనకు స్వస్తిపలకాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పిలుపునిచ్చారు. ప్యాపిలి మండలంలో శుక్రవారం రెండవరోజు యువగళం పాదయాత్రను గుడిపాడు నుండి ప్రారంభించి హనుమంతురాయునిపల్లె, మాన్‌దొడ్డి మీదుగా ప్యాపిలికి చేరుకుని బహిరంగసభను నిర్వహించారు. హనుమంతురాయునిపల్లెలో యాదవులతో ముఖాముఃగా సమస్యలపై చర్చించారు. ఈ సందర్బంగా నారాలోకేష్ మాట్లాడుతూ టిడిపికి అండగా నిలిచిన యాదవులకు రాజ్యాధికారంలో సముచితస్థానం కల్పిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రకటించారు. జనాభా నిష్పత్తి ప్రకారం చట్టసభలలో యాదవులకు ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విదేశీ విద్యకు ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తామని పేర్కొన్నారు. గొర్రెల యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సబ్సిడి రుణాలను యాదవులకు అందిస్తామని హామీ ఇచ్చారు. గొర్రెలను, పశువులను మేపుకోవడం కోసం యాదవులకు ఐదు ఎకరాల భూమిని కేటాయించడానిక కృషి చేస్తామన్నారు. పాదయాత్రలో నారాలోకేష్‌ను రైతులు కలిసి సమస్యలను విన్నవించారు. రైతులు అప్పుల పాలు కాకుండ వ్యవసాయ సాగు కోసం టిడిపి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు వల్ల వ్యవసాయంలో నష్టపోయిన రైతులకు పరిహారం ప్రభుత్వం అందించలేని పరిస్థితిలో ఉండటం దారుణమన్నారు. గతంలో పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడి, కరువుచెక్కులను మండలాల ప్రాతిపదికన అందించామని గుర్తు చేశారు. ఎస్ఆర్‌జిఎస్ నిధులతో హనుమంతురాయినిపల్లెలో చెరువు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నాలుగేళ్ల సైకో పాలనకు చరమగీతం పాడాలంటే రానున్న ఎన్నికలలో టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అంతకు మునుపు గుడిపాడు వద్ద బసకేంద్రంలో డాక్టరు బిఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నారాలోకేష్ నివాళులు అర్పించారు. పాదయాత్రలో నారాలోకేష్‌ను మహిళలు కలిసి తమ సమస్యలను విన్నవించారు. అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సైకో పోవాలి..సైకిల్ రావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం 70వరోజు పాదయాత్ర ద్వార 900 కిలోమీటర్ల ర్యాలీని నారాలోకేష్ పూర్తి చేసుకున్నారు. డోన్ మండలంలోని గోసానిపల్లెకు చెందిన వికలాంగుడైన టిడిపి నాయకులు నారాలోకేష్‌ను కలిశారు. ప్యాపిలిలో నిర్వహించిన బహిరంగసభలో నారాలోకేష్ ప్రసంగించారు. వైకాపా ప్రభుత్వంపై నారాలోకేష్ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భూమా అఃఖిలప్రియ, మాజీ ఎమ్మెలే య బిసి.జనార్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్, టిడిపి యువనేత కోట్ల రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు పేద ప్రజలకు వరాలు

## మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

**చీమకుర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ద్వారా మన రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాలను హృదయానికి హత్తుకున్నారని రాష్ట్రమాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. చీమకుర్తి ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటైన అంబేద్కర్ జయంతి ఉత్సవ సభకు దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా మన రాజ్యాంగాన్ని ప్రజలకు అందించి వారికి విశిష్టమైన హక్కులను సమానత్వాన్ని కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ అందరికి దేవుడు అయితే దేవుడిచ్చిన బిడ్డగా ప్రజలందరిని సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా ఎదిగేలా చేస్తున్న డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి మహానేతగా ఎదిగారని కోరారు. జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని వేలాది మంది ప్రజల సమక్షంలో సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ ఆ మహనీయుడి ఆలోచనలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య మాట్లాడారు. చీమకుర్తి జడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావుఈ కార్యక్రమాలకు సమన్వయకర్తగా వ్యవహారిస్తూ అతిధులను సాదరంగా ఆహ్వానించారు. వేమా యల్లయ్య ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈ సందర్భంగా బాలినేని, బూచేపల్లి, టీజేఆర్‌లు ఆవిష్కరించారు. వారి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దివంగత మాజీ ఎమ్మెల్యే వేమా యల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. చీమకుర్తి ఐదో సచివాలయం నూతన భవనాన్ని, ఓపెన్ జిమ్‌లను బాలినేని, కరణంలు ప్రారంభించారు. చీమకుర్తి 30పడకల ఆసుపత్రి ప్రాంగణంలో బూచేపల్లి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన ముఖద్వారాన్ని బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. దివంగత మాజీ ఎంపీపీ, ప్రభుత్వ ఆసుపత్రి స్థల దాత సుంకరమస్తాన్‌రెడ్డి విగ్రహాన్ని బాలినేని ఆవిష్కరించారు. ఆసుపత్రికి జనరేటర్‌ను కూడా ప్రారంభించారు.


ఈ సందర్భంగా చీమకుర్తి వచ్చిననాయకులకు మేళతాళాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమాలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ జేష్టా శ్రీనివాసరావు, చైర్మన్ చల్లా అంకులు, వైస్ చైర్మన్‌లు బాపతు వెంకటరెడ్డి, నలమోలు మానిక్యం, మన్నం శ్రీధర్‌రావు, కిష్టిపాటి శేఖర్‌రెడ్డి, పమిడి వెంకటేశ్వర్లు, సీహెచ్ మస్తాన్‌రెడ్డి, మంచా హరికృష్ణ, పేరం శ్రీనివాసరావు, షేక్ భాషా, పాటిబండ్ల గంగయ్య, పాలడుగు సుబ్బారావులు పాల్గొన్నారు. రిజర్వేషన్ ప్రాతిపదికన ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు ఈ వేదికపై సన్మానించారు.

# సిఎం పర్యటన విజయవంతం చేద్దాం : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నార్పల పర్యటనను విజయవంతం చేసే దిశగా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ నుంచి ముఖ్యమంత్రి పర్యటించనున్న నార్పలకు వెళ్లి అధికారులు జిల్లా నేతలతో కలిసి సీఎం పర్యటన ప్రాంతాలు సమావేశ స్థలాన్ని పరిశీలించారు. తిరిగి నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌కి చేరుకుని జిల్లా అధికారులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్ ముఖ్యమంత్రి పర్యటనల రాష్ట్రకోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసీల రఘురామ్, జిల్లా కలెక్టర్ గౌతమి, ఎస్పి శ్రీనివాసురావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని నార్పలకు ఈ నెల 17న జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులంతా సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా సమావేశానికి హాజరయ్యే ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని విద్యార్థుల రాకపోకలకు సరిపడా వాహన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని హెలీ ప్యాడ్ బహిరంగ ప్రాంతాలలో ఎలాంటి అవాంతరాలు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు చేపట్టిన చర్యల గురించి మంత్రికి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో శారీరక వైకల్యాలను గుర్తించి,పరిష్కరించాలి : సిఎం వైఎస్ జగన్

**విజయవాడ.ఏప్రిల్14, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమానికి,వారి ఆరోగ్యభద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పుట్టుకతోనే చెవిటి.మూగవంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న పిల్లలకు వినికిడి శక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటుందన్నారు.పిల్లల్లో శారీరక వైకల్య సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పథకాలను అమలులోకి తీసుకుని వస్తోందన్నారు.అవినీతికి తావులేకుండా ప్రతి పథకం పారదర్శకంగా అమలు కావాలని పునరుద్ఘాటించారు. వినికిడి సమస్యలున్న వారి కోసం కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయాలని అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.బాధితుల్లో లోపాలను ముందుగా గుర్తించి వారికి వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయాలన్నారు..కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుపై ప్రగతిని.ఇతర వైద్యఆరోగ్య అంశాలపై అధికారులనుంచి సీఎం జగన్ నిత్యసమాచార నివేదికల్లో భాగంగా కార్యచరణ ప్రగతి గురించి తెలుసుకున్నారు.పలు మార్గదర్శకాలు చేసారు. రాష్ట్రాన్ని చెవిటి,మూగ వైకల్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాలని అధికారులకు ఇప్పటికే సీఎం జగన్ పలు సమీక్షా సమావేశాల్లో ఆదేశించారు.కోవిడ్ కారణంగా నిలిచిపోయిన కంటి వెలుగు ఆపరేషన్లు పూర్తి చేయాలన్నారు.గామీణ ప్రాంతాల్లో సుఖ:ప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తే ఆరోగ్య ఆసరా పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ.అయిదువేలు,సిజేరియన్ అయితే రూ.మూడువేలు ఇవ్వాలని నిర్ణయించింది.గ్రామీణ ప్రాంతాల్లో 11వేల వరకు విలేజీ క్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ.నాలుగువేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు,సుమారు 200ల ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదుపాయాలతో పాటు,ఆధునీక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని సీఎం జగన్ అన్నారు.పట్టణ ప్రాంతాల్లోను ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 560 పట్టణ ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్దమైంది. వీటిలో ఇప్పటికే పీపీపీ పద్దతిలో పనిచేస్తున్న 259 కేంద్రాల గడువు ఈ ఏడాదితో ముగియనున్న దశలో ప్రభుత్వమే వీటి నిర్వాహణా బాధ్యతలను చేపట్టింది.ప్రతి వార్డుకు రెండు కిలో మీటర్ల దూరంలో అర్బన్ హెల్త్ క్లినిక్కు ఉంటుంది.ఇక్కడకు ప్రజలు వైద్య అవసరాల నిమిత్తం 15 నిమిషాల్లో నడిచి వెళ్ళే విధంగా ఏర్పాట్లు చేసింది. 110 మున్సిపాలిటీల్లో ఇప్పటికే అర్బన్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుకు అనువుగా మ్యాపింగ్ చేసారు.పట్టణాల్లో 215 ఆరోగ్య కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి.355 ఆస్పత్రుల్లో సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే స్ధలాలను గుర్తించింది.వీటిలో నిర్మాణ పనులను ఈ ఏడాది చివరికల్లా ప్రారంభించాలన్న ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ చర్యలను చేపట్టింది.గతంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో డాక్టరు,నర్సు మాత్రమే అందుబాటులో వున్నారు.సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ప్రతి కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, ముగ్గరు స్టాఫ్ నర్సులు సేవలందిస్తారు.అదే విధంగా ప్రస్తుతం ప్రతి వైద్యకేంద్రంలోను ఒక ఫార్మసిస్టు, ల్యాబ్ టక్నిషియన్‌అందుబాటులో ఉంటారు.గతంలో ఈ కేంద్రాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదుగంటల వరకు మాత్రమే వైద్యసేవలను అందించే వారు.అయితే ప్రభుత్వం ఈ వేళలను మార్చింది.ఈ ఆరోగ్యకేంద్రాలు ఉదయం 8గంటలనుంచి రాత్రి 8గంటల వరకు అందుబాటులో ఉంటాయి.ఈ వైద్యకేంద్రాల్లో కొన్నింటిని 24గంటల పాటు వైద్యసేవలను అందించే దిశలో తీర్చిదిద్దుతున్నారు. ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటే ల్యాబ్‌ల్లో 60 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్తపరీక్షలను ఇక్కడ అందుబాటులో ఉంచుతారు.కంటి వెలుగు తరహాలో చెవిటి,మూగ వైకల్యం నివారించడానికి చర్యలు చేపట్టారు.అమెరికా,బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల్లో అమలు చేస్తున్న విధానాలపై అధికారులతో చర్చించారు.



# పత్తి ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం

## రూ.4 కోట్ల మేర ఆస్తినష్టం - రూ.3 కోట్లు ఆస్తిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



మంటలు ఎగిసి పడుతున్న దృశ్యం

**ఆదోనిటౌన్, ఏప్రిల్14, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలో నాగరాజు అండ్ సన్స్ ప్రెస్సింగ్ అండ్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో శుక్రవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. దాదాపు రూ.4 కోట్ల మేరకు పత్తి గింజలు, జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ మిషనరీలు, దూదిబేళ్ల ప్రమాదంలో కాలిపోయాయి. జిన్నింగ్ జరుగుతుండగా ఒకచోట వైరు షార్ట్ సర్క్యూటట్ కావడంతో మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న హమాలీలు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి ఫ్యాక్టరీ యజమానులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పి వేయడానికి ప్రయత్నించారు. అయితే ఒకటి ఫైర్ ఇంజన్ వల్ల మంటలు అదుపులోకి రాకపోవడంతో మరొక ఫైర్ ఇంజన్‌ను తెప్పించుకున్నారు. అయినా కూడా మంటలు అదుపులోకి రాకపోవడంతో ఆలూరు, ఎమ్మిగనూరు నుంచి మరో రెండు ఫైర్ ఇంజన్‌ల సాయంతో 25 మంది ఫైర్ సిబ్బందితో మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో ప్రమాదం జరిగినప్పటి నుంచి మధ్యాహ్నం వరకు మంటలను ఆర్పుతూనే ఉన్నారు. ఫైర్ సిబ్బంది ఎంతో పొగలు కమ్ముకున్నా కూడా మంటలను ఆర్పి వేసేందుకు సాహసించారు. అంతేగాకుండా పై కప్పును ఎక్కి పొగ పోయేందుకు పైకప్పు తీసి వేశారు. ఈ సందర్భంగా ఆ ఫ్యాక్టరీ యజమాని నాగరాజు మాట్లాడుతూ దాదాపు రూ.7 కోట్ల వరకు పత్తి విత్తనాలు, దూదిబేళ్లు, మిషనరీ ఉన్నాయని చెప్పారు. అందులో అగ్ని ప్రమాదం జరగడంతో పత్తి, పత్తి విత్తనాలు, మిషనరీలు, దూదిబేళ్లు రూ.4 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని ఆవేనద వ్యక్తం చేశాడు. అగ్నిమాపక జిల్లా అసిస్టెంట్ అధికారి యేసురత్నం మాట్లాడుతూ రాత్రి ఒంటి గంట నుంచి 25 మంది ఫైర్ సిబ్బందితో నాలుగు ఫైర్ ఇంజిన్ల ద్వారా మంటలను ఆర్పేందుకు శ్రమించడం జరిగిందన్నారు. ఇందులో రూ.7 కోట్ల ప్రాపర్టీలో రూ.3 కోట్ల ఆస్తిని కాపాడినట్లు తెలిపారు. రూ.4 కోట్ల మేరకు ఆస్తినష్టం సంభవించినట్లు ఆయన తెలిపారు.

# గ్రామ సర్పంచ్‌కి ఉపాధ్యాయ ఉద్యోగం

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరం మండలం వెంటూరు గ్రామానికి చెందిన వాసంశెట్టి వెంకట్రావు ( చిన్ని) ప్రస్తుతం వెంటూరు వైఎస్సార్‌సిపి గ్రామ సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 98 డీఎస్సీలో మండలంలో వెంటూరు సర్పంచ్ వాసంశెట్టి వెంకట్రావు ఉపాధ్యాయుని ఉద్యోగాన్ని పొందారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిలింగ్లో కపిలేశ్వరపురం మండలంలోని వల్లూరులో సెకండరీ టీచర్ నియామకాన్ని డీఓ చేతులమీదుగా పొందినట్లు ఆయన తెలిపారు. సుదీర్ఘకాలం.. అనంతరం 90 క్వాలిఫైడ్ డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం ఆనందాన్ని కలిగిస్తుందని సర్పంచ్ తెలిపారు.

# త్వరలో ఆర్టీసిలో పిఆర్‌సి అమలుకు చర్యలు

## సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** త్వరలో ఆర్టీసిలో పిఆర్‌సి అమలుకు చర్యలు తీసుకుంటానని ఆ సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే జాబిరెడ్డి గోవర్దన్ స్పష్టం చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆర్టీసి ఎస్సీ, ఎస్టీ అసొసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కృష్ణ, గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసం గించారు. ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, పిఆర్‌సితో ఇతర విషయాలలో సిఎం కెసిఆర్ అనుకూలంగా ఉన్నారని, ఉద్యోగులు, సిబ్బంది సంస్థ పురోభివృద్ధికి కూడా పాటు పడాలని అన్నారు. ఆర్టీసిలో ఉద్యోగభద్రత విషయంలో సంస్థ అన్నిరకాలుగా చర్యలు చేపడు తుందని అన్నారు. ఆర్టీసిలో రిజర్వేషన్ అమలు కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (విజిలెన్స్ అండ్ సెక్యూ రిటీ) సంగ్రామ్‌సింగ్ జి.పాటిల్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ జి.రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్( ఆపరేషన్స్) పి.వి.మునిశేఖర్, ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్( హైదరాబాద్ జోన్) జి.యాదగిరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్( పి అండ్ ఏఎం) సి.వినోద్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(హెచ్‌జెడ్) ఎ.పురు షోత్తమ్, రంగా రెడ్డి రీజియన్ ప్రాంతీయ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు దుబ్బాక యాదయ్య, పద్మారావు పాల్గొన్నారు.

# విజయవాడలో స్క్రూ బ్రిడ్జి పై నుంచి లారీ బోల్తా- బాలుడి మృతి

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ బెంచీ సర్కిల్‌కు సమీపంలో శుక్రవారం రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో స్క్రూ బ్రిడ్జి పై నుంచి మామిడి కాయల లోడు లారీ అదుపు తప్పి బోల్తా పడింది.ఈ ఘటనలో వంతెన కింద ఉన్న మూడేళ్ళ బాలుడు మామిడి కాయల కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు..అతన్ని సమీప ప్రజలు అతి ప్రయాసపై తప్పించి కొన ఊపిరితో ఉన్న బాలుడిపి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.అయిత బాలుడికి ప్రాణం అపాయం లేదని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.అయితే చికిత్స అందుతున్న సమయంలో బాలుడు మృతి చెందినట్లు తాజా సమాచారం..ఈ ఘటనలో లారీ డ్రైవరు,క్లినర్ స్వల్పగాయాలతో బయటపడ్డారు.బాలుడి మృతితో అతని బంధువులు విజయవాడ ప్రభుత్వాస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్నారు.బాలుడుకి ఇంటి ముందు స్నానం చేయించి.తల్లి టవల్ కోసం లోపలికి వెళ్ళింది,ఆమె బయటకు వచ్చే సమయానికి లారీ కిందకు పడింది.బాలుడిపై మామిడిగాయలు ఒక్కసారి పడటంతో వాటి కిందపడి బాలుడు బయటకు రాలేని పరిస్దితి అతన్ని బయటకు తీసే సమయానికి కొన ఊపిరితో ఉన్నాడు,అతన్ని ఆస్పత్రికి తరలించారు.అక్కడ మృతి చెందాడు.

# పెన్షనర్స్ శాంతియుత భద్రతలో ఆందోళన




**అనంతపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త బ్యూరో** జిల్లా పెన్షనర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో తమ డిమాండ్ల సాధన కోసం దశల వారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా పెన్షనర్లు శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. మీరైనా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి మా సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్లు కోరారు. పెన్షనర్లకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఉత్తర్వుల మేరకు బిఆర్ బకాయిలు ప్రభుత్వమే చెల్లించాలని, పిఆర్‌సి అరియర్స్‌ను చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్స్‌ను తదితర డిమాండ్లతో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి జయరావప్ప, తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చిరస్మరణీయం

## - ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి

**అమరావతి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగుల బలహీనవర్గాల అభ్యున్నతికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎనలేని సేవలు చేశారని ఎపి ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, కులవివక్షతపై అలుపెరుగని పోరాటం చేసి రాజ్యాంగాన్ని రాయటం మరువలేని దన్నారు.. అనంతరం సిఇఒ ఎంకెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి ముందకు వెళ్లాలని సూచించారు..

# బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు

## కమిషనర్ లోకేష్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాబాసాహెబ్ డా.బి. ఆర్ అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడని ఆయన ఆశయ సాధనకు కృషి చేసిననప్పుడే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులు అని జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ అన్నారు. 133వ జయంతి పురస్కరించుకుని జిహెచ్‌ఎంసి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ సమగ్రతకు సమసమాజ స్థాపనకు ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు సమాజ సమానత్వం, సమాన హక్కుల కోసం ముందు చూపుతో రాజ్యాంగంలో పొందుపరచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సి జియాఉద్దిన్, సిసిపి దేవేందర్‌రెడ్డి, ప్రాజెక్టు సిఈ దేవానంద్, హెచ్‌ఆర్‌డిసిఎల్ సిఈ సరోజా దేవి, ఎస్‌ఎన్‌డిపి సిఈ కిషన్ అదనపు కమిషనర్లు కృష్ణ, సరోజ, విజయలక్ష్మి, యాదగిరిరావుతో పాటు అధికారులు డా.అబ్దుల్ వకీల్, వెంకటేశ్వర్‌రెడ్డి, మహ్మద్ ముర్తుజా, సురేష్, రాజబాబు, అనురాధ, వెంకటరమణ, జీవన్‌కుమార్‌లు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

### అభినవ భారత నాయకుడు అంబేద్కర్: దానకిషోర్

మన దేశంలో పంచమ వేదం రాసిన అభినవ భారత నాయకుడు అంబేద్కర్ అని, ఆ వేదమే మన రాజ్యాంగమని జలమండలి ఎండి దానకిషోర్ అన్నారు. జలమండలి కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు.

# కెకెఆర్‌పై చెలరేగి దుమ్మురేపిన ఆరెంజ్ ఆర్మీ



## నైట్‌రైడర్స్‌పై 23 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జూలు విదిల్చింది. 19వ మ్యాచ్‌గా ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ను సొంతగడ్డపైనే చిత్తుచేసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆరెంజ్ ఆర్మీ హ్యారీబ్రూక్ 55 బొంతుల్లో 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 12 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అజేయ సెంచరీ బాదడంతో నాలుగు వికెట్ల నష్టానికి ఆరెంజ్ ఆర్మీ 228పరుగులుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో కోల్‌కత్తా టీమ్ చివరికి ఏడు వికెట్ల నష్టానికి 205 పరుగులకే పరిమితం అయింది. 23 పరుగుల తేడాతో మార్‌క్రమ్‌జట్టు గెలిచింది. సీజన్‌లో నాలుగోమ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కు రెండో విజయం కాగా కోల్‌కత్తాకు ఇది రెండో ఓటమి. మ్యాచ్‌లో హ్యారీబ్రూక్ సెంచరీ బాదడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ టీమ్ నాలుగు వికెట్లనష్టానికి 228 పరుగులుచేసింది. హ్యారీబ్రూక్‌కు తోడుగా కెప్టెన్ ఆడెన్ మార్‌క్రమ్ 50 పరుగులుచేసాడు. 26 బంతుల్లో రెండు ఫోర్లు, ఐదు సిక్స్‌లుతో రాణించాడు. అభిషేక్‌శర్మ 17 బంతుల్లో మూడు ఫోర్లతో రెండుసిక్స్‌లు బాది 32 పరుగులుచేసాడు. హెన్రిచ్ క్లాసెన్ 16 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బౌలర్లలో రస్సెల్‌మూడు వికెట్లు తీస్తే వరుణ్‌చక్రవర్తి ఒక వికెట్‌తీసాడు. అంతకు ముందుమ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఐదుసిక్స్‌లు బాది కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు విజయం తెచ్చిన రింకూసింగ్ ఆట సరిపోలేదు. కెప్టెన్ నితీష్‌రాణా 41 బంతుల్లో 75 పరుగులుచేసి ఐదుఫోర్లు, ఆరు సిక్సర్లు బాది టాప్‌స్కోరరుగా నిలిచాడు. చివరిలో విజయం కోసం రింకూసింగ్ 31 బంతుల్లో 58 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు నాలుగు సిక్సరలతో చివరివరకూ పోరాడినా ఫలితం దక్కలేదు. సన్‌రైజర్స్ బౌలర్లలో మయాంక్ మార్కండే మార్కో జాన్సెన్‌లు చెరో రెండు వికెట్లుసాధించారు.



### ఐపిఎల్ తరహాలో సౌదీ

## భారీ క్రికెట్ లీగ్‌కు కసరత్తు

### బిసిసిఐ సహకారం కోసం సంప్రదింపులు

**దుబాయి:** ప్రపంచంలోనే అతిపెద్దక్రికెట్ లీగ్ అనగానే ఐపిఎల్ అని చెపుతారు. ఇపుడు అంతకుమించిన ప్రతిష్టాత్మకంగా సౌదీ అరేబియా లీగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఐపిఎల్ ఫ్రాంచైజీలతో పాటు బిసిసిఐ సాయంకూడా తీసుకుంటున్నది. ఇప్పటికే ఫార్ములా వన్, సౌదీ ఆరేబియన్ గ్రాండ్‌ప్రిక్స్, లివగోల్ఫ్ తదితర క్రీడా ఈవెంట్లు నిర్వహిస్తున్న సౌదీ ఇపుడు క్రికెట్‌మీద దృష్టిసారిస్తోంది. ఇప్పటికే నూతన క్రికెట్‌లీగ్ గురించి ప్రణాళికలు ఐపిఎల్ యజమానులకు సౌదీ వివరించింది. అమలులో ఉన్న బిసిసిఐ నిబంధనలప్రకారం క్రికెటర్లు ఎవరూ ఇతర దేశాలు నిర్వహించే టి20 లీగ్‌ల్లో ఆడటానికి వీలులేదు. కానీ తమ లీగ్‌లో భారతక్రికెటర్లు ఆడేందుకువీలుగా నింధనలు సడలించాలని బిసిసిఐని సౌదీ కోరుతోంది. ఒకవేళ సౌదీ అబ్యర్ధనకు బిసిసిఐ స్పందిస్తే ఈలీగ్‌లో భారత క్రికెటర్లకు బంపర్ ఆఫర్లు లభిస్తాయి. సౌదీ భారత్‌ల మధ్య ఇప్పటికే మంచి సంబంధాలున్నాయి. క్రికెట్ ద్వారా మనదేశంతో సంబంధాలను మరింత బలోపేతచేసుకోవాలని సౌదీ భావిస్తోంది. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న భారత్‌నుంచి పెద్దమొత్తంలో పర్యాటకులను ఆకర్షించాలనేదికూడ సౌదీ వ్యూహంగా ఉంది. 2030 నాటికి ప్రనపంచంలోనే నంబర్‌వన్ టూరిస్టు డెస్టినేషన్‌గా సౌదీ మారాలన్న లక్ష్యంతో కృషిచేస్తోంది. దిఏజ్‌పత్రిక కథనంలో సౌదీ ఏడాదిగా క్రికెట్ లీగ్‌కోసం చర్చలుజరుపుతున్నట్లు వెల్లడించింది. ఫుట్‌బాల్, ఎఫ్‌వన్‌లలో భారీగా నిధులు వెచ్చించిన సౌదీ క్రికెట్‌లోనూ పెద్దమొత్తంలోపెట్టుబడి పెట్టాలని చూస్తోందని ఐసిసి ఛైర్మన్ గ్రెగ్ బార్క్‌ల్ వెల్లడించారు. సౌదీ లక్ష్యం నెరవేరితే ఆదేశానికి భారీ నిధులు రావడంతోపాటు భారత్‌తో సంబంధాలు బలపడతాయి. పర్యాటకులకుసైతం ఆకర్షణీయంగా మారుతుంది. ప్రస్తుతం గల్ఫ్‌లో మ్యాచ్‌ల నిర్వహణకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోనే నిర్వహిస్తున్నారు. గ్లోబల్‌క్రికెటింగ్ డెస్టినేషన్‌గా తాము రూపొందాలని ఇపుడు సౌదీ భావిస్తోంది. ఆదేశంలో క్రికెటర్లు తక్కువ ఉండటంతో ఎక్కువమంది విదేశీ ఆటగాళ్లతో లీగ్‌ను మొదలుపెడుతోంది.

## రికీపాంటింగ్‌తో జూనియర్‌పాంటింగ్ హల్‌చల్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రికీపాంటింగ్ ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్‌గా పనిచేస్తుపన్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోను ఓటమి పాలయి పాయింట్లపట్టికలో చివరి స్థానంలోఉంది. డేవిడ్ వార్నర్, అక్షర్‌పటేల్ మినహా ఇతరులు రాణించకపోవడంతో ఢిల్లీవరుస ఓటములు చవిచూస్తోంది. దీనికితోడు రిషబ్‌పంత్ కూడా ప్రమాదం కారణంగా దూరం కావడంతో ఆతడు లేని లోటు తెలుస్తోంది. ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్ పాంటింగ్ ఆర్సీబీ స్టార్ విరాట్‌కోహ్లీ ఒక ప్రమోషన్ కార్యక్రమం సందర్భంగా ఎదురు పడ్డారు. చాలారోజుల తర్వాత ఇద్దరు కలవడంతో పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. వీరి మీటింగ్‌లో ఒక కుర్రాడు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. పాంటింగ్ వెనకాల నిలుచుని అదేపనిగా కోహ్లీని చూస్తున్నాడు. కాసేపటి తర్వాత కోహ్లీకి ఆకకుర్రాడిని పరిచయం చేసాడు. అచ్చం నీలాగే ఉన్నాడు. కొత్తవాళ్లతో మాట్లాడా లంటే బెరుకు అనుకుంటా అని కోహ్లీనవ్వుతూ అన్నాడు. పాంటింగ్‌అదేమీ కాదు ఒకసారి నువ్వు నచ్చావనుకో ఇక జన్మలో నిన్ను వదలడు అని అన్నాడు. తర్వాత ఇద్దరూ అక్కడినుంచి వెళ్లిపోయారు. రికీపాంటింగ్‌కుమారుడు జూనియర్ పాంటింగ్ అలియాస్ ఫ్లెచర్ విలియమ్ పాంటింగ్.ఐపిఎల్‌చూసేందుకు తండ్రితోపాటు వచ్చిన ఫ్లెచర్‌మ్యాచ్‌లను ఎంజాయ్‌చేస్తున్నాడు. పాంటింగ్‌లాగే ఫ్లెచర్‌కు కూడా క్రికెట్ అంటేపిచ్చి. ఢిల్లీకేపిటల్స్ షేర్‌చేసిన ఈ విడియో ఇపుడు నెట్‌లో వైరల్ అవుతోంది.



## 23న ఆర్సీబీ గోగ్రీన్ మ్యాచ్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ బెంగళూరుజట్టు కొత్త ప్రయోగంచేస్తోంది. ఆర్సీబీ శనివారం మధ్యాహ్నం ఢిల్లీకేపిటల్స్‌తో ఆడుతోంది. ఈమ్యాచ్ రెండుజట్లకు ఎంతో కీలకం. తన పరాజయాల పరంపరకు అడ్డుకట్టవేయడానికి ఆర్సీబీ ఈమ్యాచ్‌లోనైనా గెలిచి ఈసీజన్‌లో బోణీ కొట్టాలని ఢిల్లీకేపిటల్స్ పట్టుదలతో ఉంది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫ్రాంచైజీ తన జెర్సీని మార్చివేస్తోంది. లేత ఆకుపచ్చ రంగుతోకూడిన జెర్సీని ధరించబోతోంది. ఈ కొత్త జెర్సీతో ఈనెల 23వ తేదీ మ్యాచ్ ఆడనున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించింది. బెంగళూరు హోం పిచ్‌పై రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనున్నది. గోగ్రీన్ జెర్సీగా ప్రకటించింది రాయల్‌ఛాలెంజర్స్. పచ్చదనం పరిరక్షించాలన్న సందేశం ఇవ్వడానికి జెర్సీని లేత ఆకుపచ్చరంగులోకి మార్చుకుంది. ప్రతి ఏటా కూడా ఆర్సీబీ జట్టు ఒక మ్యాచ్‌ను ఇలా గ్రీన్ జెర్సీతో ఆడటం ఆనవాయితీగా వస్తోంది. గత సీజన్‌లో ఇదే జెర్సీతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఖు ఎదుర్కొంది. ఆమ్యాచ్‌లో ఆర్సీబీ 67 పరుగుల తేడాతో గెలిచింది. 2011నుంచి గ్రీన్‌జెర్సీని ధరించడం ఆనవాతీగా మార్చుకుంది. పెద్దగా అదృష్టం కలిసి రాలేదు. ఇప్పటివరకూ డజను మ్యాచ్‌ల్లోఆర్సీబీ ప్లేయర్లుగ్రీన్‌జెర్సీతో గ్రౌండ్‌లోకి దిగారు. రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించారు.


## షమీతో ప్రీతిజింటా నవ్వుల్‌పువ్వుల్!



**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌సహయజమాని ప్రీతి జింటా తమకు గతంలో తమ జట్టులో ప్రాతినిధ్యం వహించిన మహ్మద్‌షమీతో క్రికెట్ మైదానంలోనే ముచ్చట్లు పెట్టడం వైరల్ అయింది. గుజరాత్ టైటాన్స్‌తో పోటీపడి చివరి బంతికి ఓటమి పాలయిన పంజాబ్‌కింగ్స్ ఈసారి కూడా విజేత కాలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత గుజరాత్ టైటాన్స్ బౌలర్ మహ్మద్ షమీతో ముచ్చటించడం ఆసక్తిగా మారింది. ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకుంటూ పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకున్నారు వీరిద్దరు నవ్వుతున్న ఫోటోలను కెమెరామెన్ క్లిక్‌మనిపించాడు. గుజరాత్ టైటాన్స్ ఈఫోటోను షేర్‌చేస్తూ పాత స్నేహితుడిని కలిసిన ఆనందం అనుకుంటా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక షమీ పరంగాచూస్తే 2019 నుంచి 2021వరకూ పంజాబ్‌కింగ్స్‌లో ఉన్నాడు. తర్వాత పంజాబ్‌కింగ్స్‌కు కీలక బౌలర్‌గా వ్యవహరించాడు. గత సీజన్‌నుంచి కొత్తజట్టుగా వచ్చిన గుజరాత్ టైటాన్స్‌కు ఎంపికయి ఐపిఎల్ ఈసీజన్‌లో జిటి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

# ఐటి రంగ లాభాలకు టిసిఎస్, ఇన్ఫోసిస్ కీలకం

**ముంబై, ఏప్రిల్ 14:** టిసిఎస్, ఇన్ఫోసిస్ రెండూ ఐటి మార్కెట్లో దిగ్గజాలే. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా ఈ రంగంలో పరిణామాలు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితులు ఇందుకు కారణాలుగా ఉన్నాయి. తాజాగా ఈ రెండు కంపెనీలు తమ నాలుగవ త్రైమాసిక ఫలితాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. భారత ఐటి సేవల రంగం విలువ 245 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో ప్రత్యర్థులైన టిసిఎస్, ఇన్ఫోసిస్ భారీ వ్యాపారాన్ని కలిగి ఉన్నాయి. ఈ వారం రెండు కంపెనీలు తమ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేశాయి. ఈ రెండు కంపెనీలు మార్కెట్ల అంచనాలను అందుకోలేక పోయాయి. ఈ క్రమంలో టిసిఎస్ రూ.11,530 కోట్ల లాభాల అంచనాలకుగాను రూ.11,392 కోట్లను ఆర్జించింది. ఇన్ఫోసిస్ రూ.6,613 కోట్లను ఆర్జిస్తుందని అంచనా వేయగా చివరికి రూ.6,128 కోట్ల లాభాన్ని ప్రకటించింది. ఆదాయ ఆర్జన విషయానికి వస్తే టిసిఎస్ 16.9 శాతం వృద్ధితో రూ.59,160కోట్లను నమోదుచేసింది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ రెవెన్యూ 16శాతం పెరిగి రూ.37,441 కోట్లను ఆర్జించింది. టిసిఎస్ టాప్‌లైన్, బాటమ్‌లో రెండంకెల వృద్ధిని నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ జనవరి నుంచి మార్చి మధ్య కాలంలో 10 బిలియన్ డాలర్లతో బలమైన ఆర్డర్ బుక్ కలిగి ఉండగా, ఇన్ఫోసిస్ 2.1 బిలియన్ డాలర్ల ఆర్డర్ బుక్ కలిగి ఉంది. ఇక డివిడెండ్ విషయానికి వస్తే టిసిఎస్ ఒక్కో షేరుకు రూ.24 చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇన్ఫోసిస్ ఒక్కో షేరుకు రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఐటి మేజర్ టిసిఎస్ 6.15 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉండగా, ఈ క్రమంలో 40వేల మంది ఫ్రెషర్లను నియమించుకున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ 3.43 లక్షల మందిని కలిగి ఉంది. ప్రస్తుతం మార్కెట్లో టిసిఎస్ షేర్లు రూ.3,192 వద్ద ఉండగా, ఇన్ఫోసిస్ షేర్లు రూ.1,383.40 వద్ద ఉన్నాయి.



## ఆఫీస్ స్పేస్‌లో ఇండియన్ కంపెనీలు ముందంజ

**ముంబై, ఏప్రిల్ 14:** కార్యాలయాల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న కంపెనీల్లో భారతీయ సంస్థలే ముందంజ ఉన్నాయని సిబిఆర్‌ఇ ఇండియా నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా తొమ్మిది ప్రధాన నగరాల్లో 2023 జనవరి- మార్చిలో స్థల లీజింగ్‌లో అమెరికా కంపెనీలను ఇక్కడి సంస్థలు వెనక్కి నెట్టాయని తెలిపింది. దాదాపు డిసెంబర్ త్రైమాసికం మాదిరిగానే జనవరి- మార్చిలో మొత్తం డిమాండ్‌లో భారతీయ సంస్థల వాటా ఏకంగా 50 శాతం ఉంది. 2022లో తొలిసారిగా అమెరికన్ కంపెనీలను మించి భారతీయ సంస్థలు ఎక్కువ స్థలాన్ని లీజుకు తీసుకున్నాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2023 మార్చి త్రైమాసికంలో స్థల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 9శాతం పెరిగి 1.26 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. స్థల ఆఫీస్ స్థల లీజింగ్‌లో బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సిఆర్, చెన్నైల వాటా 62శాతం ఉంది. హైదరాబాద్ స్థిరంగా 14 లక్షల చదరపు అడుగుల డిమాండ్‌ను చూసింది. ఢిల్లీ ఎన్‌సిఆర్ స్వల్పంగా పెరిగి 24 లక్షలు, ముంబై రెండింతలై 16 లక్షలు, చెన్నై స్వల్పంగా అధికమై 20 లక్షలు, పుణె కొద్దిగా పెరిగి 12 లక్షల చదరపు అడుగులు నమోదైంది. బెంగళూరు స్వల్పంగా తగ్గి 35 లక్షల చదరపు అడుగులుగా ఉంది. 2022లో స్థల ఆఫీస్ లీజింగ్ 40శాతం అధికమై 5.66కోట్ల చదరపు అడుగులుగా ఉంది. ఇందులో దేశీయ కంపెనీల వాటా 2.77 కోట్ల చదరపు అడుగులు కాగా, అమెరికా కంపెనీలు 2 కోట్ల చదరపు అడుగుల స్థలాన్ని తీసుకున్నాయి. అంతకు ముందు త్రైమాసికాల్లో సాంకేతిక రంగ కంపెనీలే ముందు వరుసలో ఉండేవి. అందుకు భిన్నంగా జనవరి–మార్చి బిఎఫ్‌ఎస్‌ఐ, ఫ్లెక్సిబుల్ స్పేస్ కంపెనీలు చెరి 22 శాతం వాటాతో తొలిస్థానాన్ని సొంతం చేసుకున్నాయి. టెక్నాలజీ కంపెనీలు 20శాతం, ఇంజినీరింగ్, తయారీ 11, పరిశోధన, కన్సల్టింగ్, అనలిటిక్స్ కంపెనీలు 10శాతం వాటాకు పరిమితమయ్యాయి. మధ్య, భారీ స్థాయి డీల్స్‌లో బిఎఫ్‌ఎస్‌ఐ కంపెనీల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, భారతీయబ్యాంకులు, ఫ్లెక్స్‌కంపెనీలు ముందంజలో ఉన్నాయి. బిఎఫ్‌ఎస్‌ఐ కంపెనీల వాటా డిసెంబర్ త్రైమాసికంలో 20శాతం ఉంటే, మార్చిలో ఇది 44 శాతానికి పెరిగింది.



## టాటా కార్ల ధరలు పెంపు

**ముంబై, ఏప్రిల్ 14:** అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం కారణంగా ముడి సరుకుల రేట్లు భారీగా పెరిగాయి. ప్రస్తుతం ఈ ప్రభావం వాహన తయారీ రంగాన్ని కూడా తాకింది. దీంతో దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. టాటా మోటార్స్ మే 1, 2023 నుంచి తమ ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. నియంత్రణ మార్పులు, పెరిగిన ఖర్చులను దీనికి కారణంగా కంపెనీ చెబుతోంది. వాటిలో కొంత భాగాన్ని వినియోగదారులకు బదలీ చేసేందుకు రేట్ల పెంపును ఆశ్రయించింది.



దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం కార్లు కొనాలనుకునే వారికి కొత్త షాక్ తప్పదని చెప్పుకోవాలి. వేరియంట్, మోడల్ ఆధారంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల ధరల్లో సగటు పెరుగుదల 0.6శాతంగా ఉంటుందని తెలిపింది. ఈ స్వల్ప పెరుగుదల తయారీలో పెరుగుతున్న ఖర్చులు, దాని వినియోగదారులకు అధిక నాణ్యత గత వాహనాలను అందించడానికి టాటాల నిబద్ధత మధ్య సమతుల్యతను కొనసాగించే ప్రయత్నమని కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత తరుణంలో వాహ నాల ధరలను పెంచాలని నిర్ణయించిన కార్ల తయారీ సంస్థ కేవలం టాటా మోటార్స్ ఒక్కటి మాత్రమే కాదు, ఇతర పోటీ దారులపైన మారుతీ సుజుకీ, హ్యుందాయ్, హోండా వంటి ఇతర ప్రధాన కార్ల తయారీదారులు కూడా దేశంలో తమ కార్ల ధరలను పెంచాలని నిర్ణయించాయి. కారు మోడల్‌ను బట్టి 2వేల రూపాయల నుంచి 15వేల రూపాయల వరకు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి.

# పెరిగిన దేశ వాణిజ్య లోటు..

## వాణిజ్యం

**ముంబై, ఏప్రిల్ 14:** గత మూడు నెలలతో పోలిస్తే, మార్చిలో వాణిజ్య లోటు విపరీతంగా పెరిగినట్లు గణాంకాలు వెలువడ్డాయి. దిగుమ తుల కంటే పెద్ద మొత్తంలో ఎగుమతులు పడిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు పరి శ్రమల శాఖ వెల్లడించింది. ఫిబ్రవరిలో 17.43 బిలియన్లుగా ఉన్న లోటు మార్చినాటికి 19.73 బిలియన్లకు పెరిగినట్లు తెలిపింది. యేడాది ప్రాతిపదికన మార్చిలో ఎగుమతులు 13.9 శాతం తగ్గి 38.38 బిలియన్ డాలర్లకు పరిమి తమయ్యాయి. అయితే ఇప్పటికీ ఎగుమతులు 9నెలల గరిష్టస్థాయికి పెరగడం విశేషం. ఇక దిగుమతుల విషయానికి వస్తే, సంవత్సరానికి 7.9శాతం క్షీణించి 58.11 బిలియన్‌లకు చేరుకున్నాయి. ఇవి కూడా 3 నెలల గరిష్టానికి పెరగడం విశేషం. ఒక్కమాటలో చెప్పాలంటే, మార్చిలో ఎగుమతులు 13.3 శాతం పెరగ్గా అంతేస్థాయిలో దిగుమతుల్లోనూ వృద్ధి కనిపిం చింది. 2023 పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను సరుకుల ఎగుమతులు 6.03 శాతం పెరిగి 447.5 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. కాగా ఇదే అత్యధిక రికార్డు. దిగుమతు ల విషయానికి వస్తే, 16.5 శాతం పెరిగి 714.24 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందాయి. సేవా రంగంలో రికార్డు స్థాయిలో 26.79 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం వాణిజ్య లోటును గమనిస్తే, అంతకుముందు



యేడాదిలో కనిపించిన 83.5 బిలియన్ డాలర్ల నుంచి 2023లో 122 బిలియన్లకు చేరింది. దేశీయ సరుకుల ఎగుమతులు 2023లో 6శాతం పెరిగినా, రెండో అర్థ సంవత్సరంలో మాత్రం అంతర్జాతీయ మందగమనం, వస్తువులధరల్లో బాహ్య డిమాండ్ తగ్గడం, చమురేతర ఎగుమతులు 0.5శాతం స్వల్పక్షీణత ఏర్పడినట్లు ఇక్రాకు చెందిన ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ వెల్లడించారు. 2024లో ఈ ఆందోళ నలు తీవ్రతరం కానున్నట్లు అభిప్రాయ పడ్డారు. రానున్న రోజుల్లో ఎగుమతులు తీవ్ర ఒత్తిడికిలోను కావచ్చని చెప్పారు. ఫలితంగా తయారీ రంగం పనితీరుపై ఈ ప్రభావం పడి జిడిపి వృద్ధిని కిందకు లాగుతుందన్నారు. ఇండియా విదేశాలపై అధికంగా ఆధారపడుతున్న పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 5.4 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే 44.6శాతం ఈ విభాగంలో వృద్ధి నమోదైంది. దిగుమతులు కూడా 23.8 శాతం వరకు గణనీయంగా తగ్గాయి.

## అమెజాన్‌లో 27వేల మందికి ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 14:** ఉద్యోగుల తొలగింపుపై ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ కీలక వ్యాఖ్యలు చేశారు. సంస్థలో 27వేల మందిని తొలగించడం అనేది చాలా కఠినమైన నిర్ణయం, కానీ తప్పలేదని తెలిపారు. ఖర్చులను నియంత్రించుకునే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ మేరకు సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో ఒక లేఖను పోస్ట్ చేశారు. కంపెనీ ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ వాటాదారులకు సిఇఒ వార్షిక లేఖ రాశారు. ఖర్చు తగ్గించే ప్రయత్నాలు కంపెనీ వృద్ధికి సహాయపడతాయనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఉద్యోగులను తొలగించే నిర్ణయం కష్టమైనదే కానీ దీర్ఘకాలంలోకంపెనీకి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కంపెనీ సంక్షేమంపై లోతుగా సమీక్షిస్తూ, ఒక్కో బిజినెస్‌ను స్టడీ చేసిన అనంతరం తీసుకున్న నిర్ణయం రానున్న రోజుల్లో కంపెనీకి మంచి జరుగుతుందని నమ్ముతున్నామని పేర్కొన్నారు.



అలాగే ఖర్చులను తగ్గించేందుకు అమెజాన్ కంపెనీకి చెందిన ఫిజికల్ స్టోర్స్‌ను మూసివేశామన్నారు. అమెజాన్ ఫ్యాబ్రిక్, అమెజాన్ కేర్ ఎఫర్ట్స్‌ను కూడా మూసివేస్తున్నట్లు చెప్పారు. తొలగించిన ఉద్యోగులకు తెగతెంపుల చెల్లింపు, తాత్కాలిక ఆరోగ్య బీమా ప్రయోజనాలతోపాటు బయట ఉపాధిని కనుగొనడంలో సహాయం అందిస్తుంది. మే నెల నుంచి సిబ్బంది వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసు నుంచి పని చేస్తారని కూడా ఆండీ జాస్సీ పేర్కొన్నారు.

## బ్రిటన్ ప్రధాని భార్యకు ఇన్ఫోసిస్ నుంచి రాబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** దేశీయ ఐటి దిగ్గజ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తన ఆదాయాల గురించిన రిపోర్టును ప్రకటించింది. త్రైమాసికంలో రూ.6,134 కోట్ల బలమైన లాభాలను నమోదు చేసింది. అయినప్పటికీ కంపెనీ మార్కెట్ అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. ఈ క్రమంలో కంపెనీ షేర్‌హోల్డర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్కో షేరుపై రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. అయితే కంపెనీ తీసుకున్న నిర్ణయం బ్రిటన్ ప్రధాని రిషి సునక్ భార్య అక్షత మూర్తికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తె అక్షత ఇన్ఫోసిస్ సంస్థలో 3.89 కోట్ల షేర్లను కలిగి ఉన్నారు. కంపెనీ డివిడెండ్ చెల్లింపుకు జూన్ 2, 2023ను రికార్డు తేదీగా నిర్ణయించింది. దీంతో కంపెనీ నుంచి అక్షత రూ.68.17 కోట్లను ఆదాయంగా పొందనున్నారు.



గతేడాది అక్టోబర్‌లో ప్రకటించిన ఒక్కో షేరుపై రూ.16.50 మధ్యంతర డివిడెండ్‌తో కలిపి మొత్తం రూ.132.4 కోట్లను ఆమె డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు 31 రూపాయలని డివిడెండ్ల రూపంలో చెల్లించింది. ఇది అక్షతకు భారీ ఆదాయన్ని తెచ్చిపెట్టింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14